మోహన్ పబ్లికేషన్స్ వారి జ్యోతిష ప్రచురణలు

అనేక ప్రాచీన జ్యోతిష గ్రంథముల నుండి గ్రహించి సంకలనం చేయబడిన

# ఆయుర్దాయ నిర్ణయం

" జ్యోతిష శిరోమణి "

- శ్రీ పుచ్చా శ్రీనివాసరావు



ఓం

శుభమస్తు.

అనేక ప్రాచీన జ్యోతిష గ్రంథములనుండి గ్రహించి
సంకలనం చేయబడిన

# ఆయుర్దాయనిర్ణయం


*గ్రంధకర్త :*

"కావ్యభూషణ, ఆంధ్రవిద్యావాచస్పతి, సిద్ధాంతి"

**విద్వాన్ శ్రీ తొగర్చేటి భాస్కరశాస్త్రి**

ఆదోని

*సంపాదకులు :*

"దైవజ్ఞరత్న"

**శ్రీ పుచ్చా శ్రీనివాసరావు**

విజయవాడ. సెల్ : 98485 27557





ప్రకాశకులు : ☎ : 2462565

**మోహన్ పబ్లికేషన్స్**

కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదురుగా,

రాజమండ్రి - 533 101.

2018 వెల : 81-00

# విజ్ఞప్తి

**పాఠక మహాశయులారా !**

ఆంధ్రభాషయందు జ్యోతిశ్శాస్త్రమనందలి జాతక ఫలభాగమునుగూర్చి అనేక గ్రంథములున్నవి. కాని ప్రత్యేకముగ నాయుర్దాయమునుగూర్చి విపులముగ వ్రాయ బడిన ప్రమాణ గ్రంథములు విశేషముగఁ గనుపించుటలేదు. అట్టిలోపమును దీర్ప నేనీగ్రంథమును వ్రాయఁబూనితి.

నేనీగ్రంథమును వ్రాయుటకనేక జాతక గ్రంథంబులఁబరిశోధింపవలసి వచ్చెను. వానిలో ముఖ్యముగ, యోగాయుర్దాయము, యోగసంగ్రహము, జాతకచంద్రిక, జాతకాలంకారము, సారావళి, సర్వార్థచింతామణి, ఆయుర్దాయదీపిక, జాతకరాజీయము, గౌతమసంహిత, జైమినిసూత్రములు మొదలగు గ్రంథములందలి యోగముల బరిగ్రహించితిని. మరికొన్ని యోగముల స్వానుభవమునుబట్టియు, వ్రాసితిని.

ఈగ్రంథమెంతమట్టుకు లోకమున కుపయోగించునో చదువరులే గ్రహించెదరుగాక. ఇయ్యది లోకోపకారమగునేని నాశ్రమ యించుట సార్థకమగును.

ఇట్లు విన్నవించు
సజ్జన విధేయుఁడు,
**విద్వాన్ తొగర్చేటిభాస్కరశాస్త్రి,**
గ్రంథకర్త.

# ఉపోద్ఘాతము

శ్లో॥ జ్యోతిర్జ్ఞానాత్ జ్ఞాయతే పూర్ణమాయుః । ఆయుర్జ్ఞానాజ్ఞాయతే ధర్మబుద్ధిః
ధర్మజ్ఞానాత్సాధతే బ్రహ్మవిద్యాం । బ్రహ్మజ్ఞానాత్ప్రాప్యతేమోక్షలక్ష్మీః ॥

అను వచనానుసారముగ, జాతక ఫలశాస్త్రమునుండి మానవుడు ముఖ్యముగ సంపాదింపదగినది ఆయుర్జ్ఞానము. అదియే ఆశాస్త్రమునకు పరమ ప్రయోజనము. ప్రతిమానవుఁడును కోరుచుండునది కోరదగినదియు నాయుర్భావమే. జ్యోతిషుకుడు మొట్టమొదటి ఆయుర్భావమును విమర్శించి కాని యితరభావముల జూడడు. 'తనకాయు వింతకాలమే' అని తెలిసినప్పుడే మానవునకు ధర్మబుద్ధిగలిగి సత్కర్మాచరణ పరాయణుఁడగుచున్నాఁడు. ఆధర్మబుద్ధియే బ్రహ్మవిద్యా నార్జింప జేయును. బ్రహ్మజ్ఞానమే మోక్షలక్ష్మి నొసగును. కావున మోక్షలక్ష్మీ సంపాదకమగు నాయుర్భావమును గూర్చియే ఈ గ్రంధము వ్రాయబడినది.

ఈ యాయుర్దాయము గణితాయుర్దాయము, యోగాయుర్దాయము, అని రెండు విధములు. ఈగ్రంధమునఁ జెప్పఁబడినదంతయు యోగాయుర్దాయమే. ఇక గణితాయుర్దాయము కేవల గణితశాస్త్రైకసాధ్యము. అయ్యది సిద్ధాంతభాగము సంపూర్ణముగ నలవడినగాని శక్యముగాదు. అష్టకవర్గ బిందుశోధనాదులును, అంశ, పిండ, నైసర్గిక, నక్షత్ర, గ్రహ, రాశి, లగ్నాయుర్దాయాదులును, గణిత ఆయుర్దాయాంతర్గములే. మఱియు ఆయుర్భావవిషయమై, చాణక్యుఁడు, దేవస్వామి, మయుడు, యవనుడు, మణిత్థుడు, పరాశరుడు, సత్యాచార్యుడు, జీవశర్మ, బాదరాయణుఁడు, వరాహమిహిరుఁడు, మొదలగువారు, భిన్నభిన్నాభిప్రాయులై యున్నారు. కావున నాయుర్భావమును నిర్ణయించుటయే మహాకష్టమయ్యె. ఆకారణముచేతనే కల్యాణవర్మ తన సారావళియందు.

శ్లో॥ అస్మిన్నా యుర్దాయేయుస్మాద్భ్రాంతస్సమస్తలోకోయం।
తస్మాత్పూర్వానుగతః కథయామినిరాకులీకృత్య॥ అని చెప్పియున్నాఁడు.

మొత్తమున కాయుర్దాయమును నిర్ణయించుట సులభముకాదు. గణితాయుర్దాయమును గూడ నీగ్రంధముయొక్క రెండవభాగమందు విపులముగ జర్చించి వ్రాయనుద్దేశించియున్నాను.

ఓ యాస్తిక శిరోమణులారా! మన వేదాశాస్త్రములయందు, ప్రామాణ్యబుద్ధినుండి, ఆయుః క్షయకరములగు దురాచారముల విడనాడి, మోక్షలక్ష్మీ సాధకంబగు నాయుర్వృద్ధినొంది, శ్రీమత్పరమేశ్వర కృపాకటాక్షమునకు బాత్రులరయ్యెదరుగాక.

ఇట్లు
**గ్రంధకర్త**

# విషయసూచిక

**అల్పాయుర్దాయప్రకరణము**


| | | |
|---|---|---|
| 1 | గ్రంథారంభము | |
| 2 | ఆయుర్దాయ ప్రశంస | 9 |
| 3 | బాలారిష్టదోషములు | 10 |
| 4 | బాలారిష్టనక్షత్రములు | 11 |
| 5 | బాలారిష్టయోగములు | 11 |
| 6 | బాలారిష్టభంగములు | 12 |
| 7 | అల్పాయుర్దాయయోగములు | 13 |
| 8 | అల్పాయుర్దాయనక్షత్రములు | 13 |
| 9 | అల్పాయుర్దాయ భంగములు | 13 |
| 10 | గ్రంథాంత రాల్పాయుర్దాయయోగములు | |
| | (1) దీర్ఘాయుర్యోగము | 16 |
| | (2) మధ్యమాయుర్యోగము | 16 |
| | (3) అల్పాయుర్యోగము | 16 |
| 11 | దీర్ఘమధ్యాల్పాయుర్దాయ చక్రము | 16 |
| 12 | ఒకదినము మొదలు ముప్పదిరెండు సంవత్సరముల పర్యంతము జీవించుయోగములు | 16 |


**2 మధ్యమాయుర్దాయ ప్రకరణము.**


| | | |
|---|---|---|
| 13 | మధ్యమాయుర్నక్షత్రములు. | 36 |
| 14 | మధ్యమాయుర్దాయయోగములు | 36 |
| 15 | గ్రంథాంతరమధ్యమాయుర్యోగములు | 37 |
| 16 | ముప్పదిమూడు సంవత్సరములు మొదలు డెబ్బది సంవత్సరముల పర్యంతము జీవించుయోగములు | 39 |

**3 పూర్ణాయుర్దాయ ప్రకరణము**


| | | |
|---|---|---|
| 17 | పూర్ణాయుర్దాయ నక్షత్రములు | 56 |
| 18 | పూర్ణాయుర్దాయ యోగములు | 56 |
| 19 | గ్రంధాంతరపూర్ణాయుర్యోగములు | 57 |
| 20 | దెబ్బదియొక సంవత్సరములు మొదలు కల్పాంతమువరకు జీవించుయోగములు | 60 |


**4 సంకీర్ణ ప్రకరణము**


| | | |
|---|---|---|
| 21 | ఆయుర్దాయనరచక్రవిధి | 68 |
| 22 | ఆయుర్దాయనరచక్రము | 69 |
| 23 | భృగుసంహితోక్తచంద్రఫలము | 70 |
| 24 | మేషాదిమీనపర్యంతగతచంద్రఫలము | 70 |
| 25 | నిధనహేతుమార్గ ప్రదర్శనము | 76 |
| 26 | గ్రంధసమాప్తి. | 78 |

శ్రీః

# ఆయుర్దాయనిర్ణయం

## అల్పాయుర్దాయ ప్రకరణము

శుభమస్తు

శ్రీ గణేశాయనమః

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ।
ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే ॥ 1

శ్లో॥ నమస్తేస్తు పరబ్రహ్మ వాసుదేవాఖిలేశ్వర ।
యోగీంద్రాణాం చయోగీంద్ర! గురూణాంగురవేనమః ॥ 2

శ్లో॥ నమస్సూర్యాయ సోమాయ మంగళాయ బుధాయచ ।
గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవేనమః ॥ 3

శ్లో॥ గురుర్బ్రహ్మ గురుర్విష్ణు ర్గురురేవమహేశ్వర ।
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురువేనమః ॥ 4

జ్యోతిషశాస్త్రములో నొకభాగమైన జాతకభాగమునకు ఆయుర్భావమే మూలాధారము. కావున ప్రతిమానవునకు నాయుర్భావ జ్ఞానమత్యావశ్యకము. ఆయుర్దాయములేని జాతకమున కెన్ని రాజయోగములున్న నేమిఫలము? ఎట్టి మహాదశలు వచ్చిన నేమిలాభము? కాబట్టి యేజాతకుఁ డెనన్ని సంవత్సరములు జీవించునో మొదట తెలుసుకొని, పిమ్మట ఫలములఁ జెప్పబూనుట బుద్ధిశాలియగు జ్యౌతిషుకునిపని.

శ్లో॥ ఆయుర్జ్ఞానాభావేసర్వం విఫలం ప్రకీర్తితం యస్మాత్ ।
తస్మాత్తద్ జ్ఞానార్థంరిష్టాధ్యాయం ప్రవక్ష్యామి ॥ - కల్యాణవర్మోక్తిః

ఆయుర్దాయము రెండువిధములు. గణితాయుర్దాయము, యోగాయుర్దాయము అని గణితాయుర్దాయము కేవల గణిత శాస్త్రైకసాధ్యము. యోగాయుర్దాయ మట్లుగాక, పామరులకు కూడ సులభసాధ్యమయి, యున్నది. అట్టి యోగాయుర్దాయ మునే ఇందు వివరించుచున్నాను.

ఈ యోగాయుర్దాయము మూడు విధములు. అల్పాయుర్దాయము, మధ్యమాయుర్దాయము, పూర్ణాయుర్దాయము అని క్రమముగ నెవడెడెన్నెన్ని

సంవత్సరములు జీవించునో, అట్లు జీవించుటకు నే గ్రహయోగములు కారణములో వానినన్నింటి నిందు నుదహరించుచున్నాను.

## ఆయుర్దాయ ప్రశంస

దేవతల కమృతమెట్లు జీవనమునకు ముఖ్యాధారమో, అట్లే యీ ప్రపంచమున జన్మమెత్తిన ప్రతిమానవునకును నాయుర్దాయము ముఖ్యావశ్యకము. అని పూర్వాచార్యులు చెప్పిరి.

శ్లో॥ ఆయుర్మూలం జన్మినాంజీవనంచ హ్యాజీవానాం నిర్జరాణాంసుధేవ
ఏవం ప్రాహుః పూర్వమాచార్యవర్యాః తస్మాదాయుదాయయోగం ప్రవక్ష్యే.
- జాతకాలంకారే.

గ్రహయోగములబట్టి కొందరును మారకదశా నిర్ణయమునుబట్టి కొందరును ఆయుర్భావమును విమర్శించుచున్నారు. పై రెంటిని విమర్శింపక ఆయుర్దాయమును గనుగొనుట పండితులకును కష్టసాధ్యమే.

శ్లో॥ కేచిద్యోగం ప్రశంసంతి దశాంకేచిద్వదంతిహి ।
తద్విమై వాయుషోజ్ఞానం నశక్యం తన్మనీషిభిః ॥ - చింతామణౌ

మూడు విధములగు ఆయుర్దాయములలో ముప్పదిరెండు సంవత్సరముల పర్యంతము అల్పాయుర్దాయమనియు, ఆ మీదట డెబ్బది సంవత్సరముల పర్యంతము మధ్యమాయుర్దాయమనియు, తర్వాత నూరు సంవత్సరముల పర్యంతము దీర్ఘాయుర్దాయమనియుంజెప్పి, నూరు సంత్సరముల మీదట నుత్తమాయుదాయమనియు, కొందరు చెప్పుచున్నారు.

శ్లో॥ త్రివిధశ్చాయుషో యోగాస్స్వల్పాయుర్మధ్యమోత్తమాః ।
ద్వాత్రింశత్పూర్వ మల్పాయుర్మధ్య మాయుస్తథోత్తరే ।
ఆసప్తతి స్తదూర్ధ్వంతు దీర్ఘాయురితి సమ్మతం ।
ఉత్తమాయుశ్శతాదూర్ధ్వం అన్యేశంసంతతి తద్విదః ॥

జన్మించిన మానవులకు పండ్రెండు సంవత్సరముల పర్యంతము బాలారిష్టము లుండును. కావున ఆ పిమ్మటనే ఆయుర్దాయమును నిర్ణయింపవలయును. అంతపర్యంతము జపహోమ చికిత్సాదులచేత బాలుర రక్షింపవలయును.

శ్లో॥ ఆద్వాదశాబ్దం జంతూనాం ఆయుజజ్ఞానం నశక్యతే ।
జపహోమచికిత్సాద్యైః బాలరక్షాంచ కారయేత్ ॥

మాతా పితృగోషములచేతను, బాలగ్రహదోషముల చేతను, అరిష్టగ్రహయోగములచేతను, బాలురకు మరణము సంభవించుచుండును.

నాల్గు సంవత్సరములలోపల మరణించిన యెడల మాతృ దోషమనియు, నెనిమిది

సంవత్సరములలోపల మరణించినయెడల పితృదోషమననియు, పండ్రెండు సంవత్సరముల లోపల మరణించిన యెడల బాలునిదోషమనియు చెప్పుదురు. కావుననే పండ్రెండు సంవత్సరములు వెళ్ళిన పిమ్మటగాని ఆయుర్దాయమును నిర్ణయించుటకు సాధ్యపడదు.

శ్లో॥ పిత్రోర్దోషైఃమృతాః కేచిత్ కేచిద్బాలగ్రహైరపి ।
అపరేరిష్టయోగైశ్చ త్రివిధాబాలమృత్యుదాః ॥

ఆయుర్భావమును నిర్ణయింపవలసి వచ్చినప్పుడు, దేశకాలముల గుర్తెరిగి యుండుటయేగాక యుక్తిశాలియు మేధాశాలియునై యుండి పండితుండు చర్చింపవలెను.

సుయోగములుండనీ దుర్యోగములనుండనీ పదునారు సంవత్సరముల మీదటనే ఆయుర్నిర్ణయ మొనర్ప వలయునని మరికొందరి మతము.

శ్లో॥ దేశకాలానుమానేన యుక్త్యావాచ్యంమనీషిభిః ।
ప్రబలానిష్టయోగేపి బాలారిష్టస్య సంభవే ।
షోడశాబ్దాత్పరం వాచ్యం ఆయుర్దాయాదికంబుధైః ॥ -భావదీపికాయాం.

మరికొందరు మతమున నిరువదినాల్గువర్షముల పర్యంతము బాలారిష్టము లుండుననియు, అంతవరకు నాయుదాయమును నిర్ణయింప కూడదనియును చెప్పు చున్నారు.

శ్లో॥ చతుర్వింశతివర్షాణి యావద్గచ్ఛంతి జన్మనః ।
జన్మారిష్టంతు తావత్స్యాత్ ఆయుదాయం నచింతయేత్ ॥
- బృహత్పరాశరహోరాయాం

కాబట్టి మొట్టమొదట బాలారిష్టాది దోషములఁదెలిసికొని, ఆయుర్నిర్ణయ మొనర్ప వలయును.

## బాలారిష్ట దోషములు

బాలారిష్టములు గల జాతకములకు నెన్ని ఆయుదాయ యోగములున్నను ప్రయోజనము లేదు. అందులకై అనేక గ్రంథముల విమర్శించి నాయనుభవ యోగములఁ గొన్నింటిని, గ్రంథాంతర యోగముల గొన్నింటిని, ఇచ్చట వ్రాయు చున్నాను.

*గమనిక :* ఈ యల్పాయుదాయ ప్రకరణమునఁ జెప్పబడిన గ్రహయోగములు గల జాతకముల కన్నింటికిని బాలారిష్టములు పట్టియుండవలెను. అట్లు బాలారిష్టములు పట్టియుండిననే యోగము లనుభవమునకు వచ్చును.

శిశువు ఏదశలో జన్మించునో ఆదశలోనే మృతినొందిన యెడల బాలారిష్టమన బడును. మరుదశలో మృతినొందినయెడల నల్పాయువనబడును. జన్మకాల

మహాదశాశేష మెంతకాలము వరకుండునో అంతవరకే బాలారిష్ట ప్రమాణకాలమని తెలియవలయును.

జాతకము నందు బాలారిష్టము లున్నయెడల నీక్రింది నక్షత్రములు శిశువులకు అరిష్ట ప్రదములు.

| బాలారిష్టనక్షత్రములు | |
|---|---|
| అశ్వని 2, 4 పాదములు | చిత్త 2వ పాదము |
| భరణి 2వ పాదము | విశాఖ 4వ పాదము |
| కృత్తిక 3వ పాదము | అనూరాధ 3వ పాదము |
| రోహిణి 1, 2, 4 పాదములు | జ్యేష్ఠ 3వ పాదము |
| మృగశిర 1వ పాదము | మూల 2, 3 పాదములు |
| పుష్యమి 1వ పాదము | ఉత్తరాషాఢ 1వ పాదము |
| మఖ 2వ పాదము | ధనిష్ట 2వ పాదము |
| ఉత్తర 2వ పాదము | శతతార 1వ పాదము |
| హస్త 3, 4 పాదములు | ఉత్తరాభాద్ర 4వ పాదము |

## బాలారిష్టయోగములు

1. లగ్నము, లగ్నాధిపతి, అష్టమము, అష్టమాధిపతి, చంద్రుడు వీనిలో నొకటి పాపద్వయమధ్యగతమై యుండుట.
2. జన్మలగ్న, చంద్రలగ్న, నవాంశాధిపతు లస్తంగతులగుట.
3. లగ్నమునకు ద్వితీయ ద్వాదశములలో శని రాహువులుండి, చంద్రునకు కుజ శనులలో నొకనిదృష్టి గలిగియుండుట.
4. లగ్నమునకు, ద్వితీయాష్టములలోను, ద్వితీయసప్తములలోను, షష్ఠద్వాదశ ములలోను, కుజశనులుగానని, శనిరాహువులుగాని ఉండి చంద్రునకు కుజ శనులలో నొకని దృష్టి గలిగియుండుట.
5. కుజశనులుగాని, కుజరాహువులుగాని, శనిరాహువులుగాని, లగ్న షష్ఠములలో గాని, లగ్నాష్టములలోగాని, లగ్న సప్తములలోగాని ఉండి చంద్రుడును, గురువును బలహీనులై యుండుట.
6. రవిచంద్రులొకరాశిలో నుండి పండ్రెండవయింటిలో రాహువుండి గురు సంబంధ దృష్టులు లేకుండుట.
7. లగ్న చంద్రాష్టమాధిపతులు బలహీనులై పాపగ్రహ సంబంధ దృష్టులు గలిగియుండి కేంద్రముల పాపగ్రహములును, త్రిషడాయముల శుభ గ్రహములు నుండుట.

8. గురుశుక్రులకు షష్ఠాష్టక యోగముపట్టి లగ్నమునకు గురుబలము లేకయుండుట.

9. హస్త నక్షత్రగతచంద్రుని, శని కుజులలో నొకడు చూచుట.

10. మృగశీర్ష నక్షత్ర ప్రథమ పాదమున రవిచంద్రులలో నెవరైన నొకరుండి గురుబలము లేకుండుట.

(ఈ యోగము లాయుర్దాయదీపిక నుండి గ్రహింపబడినవి.)

## బాలారిష్ట భంగములు

ఎన్ని బాలారిష్టములున్నను కొన్ని అయుర్దాయ సుయోగ సుగుణములవలన బాలారిష్టభంగము కలుగును.

బాలారిష్టములున్నను ఈ క్రింది నక్షత్రములలో జన్మించిన వారికి బాలారిష్ట దోషములుండవు.

| బాలారిష్టములేని నక్షత్రములు | |
|---|---|
| మృగశిర 2, 3, 4 పాదములు | చిత్త 3, 4 పాదములు |
| ఆర్ద్ర | స్వాతి |
| పునర్వసు | విశాఖ 1, 2, 3 పాదములు |
| ఆశ్లేష | పూర్వాభాద్ర |
| పూర్వఫల్గుని | రేవతి |

1. మీన, మిథున, కటక, తులా రాసులలో చంద్రుండుండు శిశు జాతకములకు బాలారిష్టములంటవు.

2. లగ్నము, లగ్నాధిపతి, అష్టమము, అష్టమాధిపతి, చంద్రుండు ఇవి బలిష్ఠములై యున్నయెడల బాలారిష్టము లేదు.

3. జాతకమునకు గురుశుక్రుల బలముగాని, శనిచంద్రుల బలముగాని ఉన్న యెడల బాలారిష్టము లేదు.

4. మీనలగ్నమున జన్మించినను, మీనములో శుక్రుండుండినను బాలారిష్ట భంగము కల్గును.

5. లగ్నమునకు 3, 11 స్థానములలో రాహువుండిగాని శుభ గ్రహములు కేంద్రములయందును, పాపగ్రహములు త్రిషడాయములయందును ఉండిగాని ఉన్న యెడల బాలారిష్టములేదు.

*గమనిక:* బాలారిష్టముల, తత్భంగముల బాగుగ విమర్శించి గుణదోషములం గనిపెట్టి ఆయుర్నిర్ణయ మొనర్పవలెను.

## అల్పాయుర్దాయ యోగములు

ముప్పదిరెండు సంవత్సరములకు లోపల మరణించెనేని అల్పాయువనబడును.

ఈ క్రింది నక్షత్రములలో జన్మించినవారికి మధ్యమ దీర్ఘాయుర్యోగములు లేనప్పుడు బాలారిష్టాదియోగము లున్నపుడు అల్పాయువు గలుగును.

| అల్పాయుర్దాయ నక్షత్రములు | | |
|---|---|---|
| భరణి<br>రోహిణి<br>ఆర్ద్ర<br>పుష్యమి | ఉత్తరఫల్గుని 2, 3, 4 పాదములు<br>చిత్త<br>స్వాతి<br>విశాఖ | జ్యేష్ఠ<br>పూర్వాషాఢ 1వ పాదము<br>ధనిష్ఠ 1, 2 పాదములు<br>ఉత్తరాభాద్ర<br>రేవతి |

1. గురుసంబంధ దృష్టులు లేక లగ్నము పాపగ్రహ మధ్యమగుట.
2. లగ్నలగ్నాధిపతులకు 12వ స్థానమున పాపగ్రహముగాని బృహస్పతి గాని యుండుట.
3. లగ్నాధిపతి, గురువు, చంద్రుడు, వీరు దుర్బలులై యుండుట.
4. లగ్నమునకు షష్ఠాష్టమవ్యయస్థానములలో నొకచోట గురు చంద్రులు గలసియుండుట.
5. లగ్నాధిపతి, సూర్యుఁడు శత్రుక్షేత్రగతులగుట.
6. తృతీయాధిపతి అష్టమమున నుండి పాపగ్రహసంబంధముగాని దృష్టిగాని పొందియుండుట.
7. అష్టమాధిపతి 4, 7, 10 స్థానములలో నుండి లగ్నాధిపతి, గురువు వీరు బలహీనులై యుండుట.
8. జన్మలగ్న; సప్తమ, స్థానములలో నొకచోట శుక్రుడు మాత్రముండి, లగ్నాధిపతి దుర్బలుఁడై యుండుట.

ఇవి అల్పాయుదాయ యోగములు.

## అల్పాయుర్దాయ భంగములు

1. మేషములోకాని, కన్యలోగాని రాహువు మాత్రముండుట.
2. సింహములో గురురాహువులు చేరియుండుట.
3. కన్యలో గురువుమాత్రముండుట.
4. ధనుస్సులో శనియుండుట.
5. మకరములో బుధుడుండుట.
6. కుంభములో కుజుడు మాత్రముండుట.
7. వృశ్చికములో కుజచంద్రులు చేరియుండుట.

8. మీనలగ్నమున జన్మించుట.

9. తులారాశిలో శనియుండుట.

10. మీనములో శుక్రుండుండుట. - ఆయుర్దాయ దీపికాయాం

ఈ పై యోగములు కేవలానుభవసిద్ధములు. ఇవి జాతకముల కెంతమాత్రము సంబంధించియుండినను అల్పాయువుండదని యెరుంగునది. కాని బాలారిష్టములు లేకయుండవలెను.

## మరికొన్ని అల్పాయుదాయ యోగములు

అష్టమాధిపతి పాపగ్రహ యుక్తుడగుచు ద్వాదశమందుండెనేని, అల్పాయుస్సు.

మరియు నష్టమాధిపతి షష్ఠస్థానమందుండి లగ్నాధిపతి తోగలసినను నల్పాయువే.

శ్లో॥ రంధ్రేశ్వరే పాయుతేంత్యరాశౌ । అల్పాయుర స్యేతివదంతిషష్ఠే ।
తత్రాపిలగ్నేశ్వర యోగజాతే । త్వల్పాయురస్యేతి వదంతిసంతః ॥

- చింతామణౌ

షష్ఠాష్టమ వ్యవస్థానములు పాపగ్రహాక్రాంతములై; లగ్నాధిపతి, దుర్బలుడై, శుభ గ్రహసంబంధ దృష్టులు లేక యుండెనేని అల్పాయుదాయము.

శ్లో॥ షష్ఠాష్టమే వ్యయేపాపేలగ్నే శే దుర్బలేసతి ।
అల్పాయు రనపత్యోవాశుభదృగ్యోగవర్జితే ॥ - సర్వార్థమణౌ

మరియు "అల్పాయుర్దినవాథస్య శత్రౌలగ్నాధిపేసతి" అనురీతిగ సూర్యునకు జన్మలగ్నాధిపతి శత్రువయ్యేనేని అల్పాయువే.

మరియు నష్టమాధిపతి అష్టమస్థానమందుండి, కేంద్రస్థానములు బలహీనములై, లగ్నాధిపతి దుర్బలుడై యుండెనేని అల్పాయువు.

ఇంకను నష్టమాధిపతి నీచస్థితినొంది, లగ్నము పాపగ్రహయుక్తమై, శనిదుర్బలుడై యున్నను, అల్పాయువే.

శ్లో॥ అష్టమాధిపతౌరంధ్రే కేంద్రవాబలవర్జితే ।
లగ్నే శేబలహీనేచ జాతోల్యాఉర్బ వేద్ధ్రువం ।
రంధ్రేశేనీచరాశిస్థేశనౌ చబలవర్జితే ।
లగ్నే పాపగ్రహోపేతే జాతోల్పాయుర్న సంశయః ॥ - భావచంద్రికాయాం

ఆయుస్థానాధిపతి పాపగ్రహ సంబంధముగల్గి పాపగ్రహ మందుండిగాని షష్ఠాష్ట మవ్యయస్థానము లందుండిగాని జాతకమున నున్న యెడల నల్పాయువు నిచ్చును.

శ్లో॥ ఆయుస్థానాధిపః పాపైఃయుక్తః పాపగృహేస్థితః ।
షష్ఠాష్టమవ్యయస్థశ్చేత్ అల్పాయుర్జాయతేనరః ॥ - భావదీపికాయాం

మరియు నష్టమాధిపతి పాపగ్రహములతోజేరి, షష్ఠాష్టమవ్యయస్థానములందుండి,

లగ్నాధిపతితో గలిసినయెడల జాతకుని నల్పాయుస్సుగలవానిగా జేయును.

"శ్లో॥ షష్ఠాష్టమవ్యయస్థేనరంధ్రేశేనసపాపినా ।
యుక్తోదేహాధిపః కుర్యాన్నరమల్ప తరాయుషం ॥" -భావదీపికాయాం

మరియునష్టమాధిపతి పాపగ్రహ యుక్తుడై షష్ఠాష్టమ వ్యస్థానముల నుండెనేనని అల్పాయుస్సు నిచ్చుటయెగాక జీవించినంతకాలము సదారోగిగ నుండును.

"శ్లో॥ ఆయుస్థానాధిపః పాపయుతష్షష్ఠాంత్య రంధ్రగః ।
యుద్యల్పాయుస్తథాజాతోప్యత్యంతంరోగపీడితః" -సర్వజ్ఞ భూషణే

జన్మకాలమునకు లగ్నాధిపతి దశగాని, అష్టమాధిపతి దశగాని, వచ్చియుండిన యెడల నాదశావిరామకాలమున నాజాతకునకు గండదోషమున్నట్లు తెలిసికొన వలయును.

"శ్లో॥ లగ్నేశస్యమృతీశస్య జన్మకాలేదశాయది ।
తస్యభుక్తి విరామేతు గండంతస్య వినిర్దిశేత్ ॥ -సర్వజ్ఞభూషణే

మరియు నష్టమాధి పతిగాని శనిగాని దుర్బలులై యున్న యెడల నల్పాయువే.

"రంధ్రేశమందౌదుస్స్థావలల్పాయుః ప్రదౌ" -కేరళసూత్రభాష్యే

ఈ యుర్థమునే జాతకాలంకారమున గూడా, జెప్పబడినది. ఎట్లన?

అష్టమాధిపతి క్రూరగ్రహయుక్తుడై, 6, 12, స్థానములోనున్నను, అష్టమాధిపతి లగ్నాధిపతితో గూడి, 6, 12, స్థానములలో నున్నను, అల్పాయువు గలవాడేయగును.

"శ్లో॥ కుర్యాదాయుర్నృహేశః ఖలఖగయుగరి ప్రాంత్యసంస్థోల్పమాయుః ।
చేల్లగ్నాధీశయుక్తో నిధనభవనవస్స్వల్పమాయుః ప్రదత్తే ॥"
-జాతకాలంకారే.

మరియు లగ్నముచరమై చంద్రుడు చరరాశి యందున్న యెడల పూర్ణాయుదాయము నిచ్చును.

లగ్నము స్థిరమై చంద్రుడు స్థిరరాశియందున్న యెడల మధ్యమాయుర్దాయము నిచ్చును.

లగ్నము ద్విస్వభావమై చంద్రుడు ద్విస్వభావరాశాయందున్న యెడల నల్పాయుర్దాయము నిచ్చును.

"శ్లో॥ చరేలగ్నేచరేచంద్రే పూర్ణమాయుర్వినిర్దిశేత్ ।
స్థిరేలగ్నే స్థిరేచంద్రే మధ్యమాయుర్వినిర్దిశేత్ ।
సమేలగ్నేసమేచంద్రే హ్యల్పమాయుర్వినిర్దిశేత్ ।
-బృహత్పరాశరహోరాయాం.

ఇట్లే లగ్నేశాష్టమాధిపతులబట్టియు పూర్ణమధ్యాలల్పాయువులు కనుగొననగుగును.

## దీర్ఘాయుర్యోగము

1. లగ్నాధి పాష్టమాధిపతులు చరలగ్నమందుండుట
2. స్థిరమున లగ్నాధిపతియు ద్విస్వభావమున నష్టమాధిపతియు నుండుట.
3. ద్విస్వభావమున లగ్నాధిపతియు, స్థిరమున నష్టమాధిపతి యుండుట.

## మధ్యమాయురోగ్యము

1. చరమున లగ్నాధిపతియు స్థిరమున నష్టమాధిపతియునుండుట
2. స్థిరమున లగ్నాధిపతియు చరమున బాష్టమాధిపతియునుండుట
3. ద్విస్వభావమున లగ్నాధి పాష్టమాధిపతు లుండుట

## అల్పాయుర్యోగము

1. చరమున లగ్నాధిపతియు ద్విస్వభావమున నష్టమాధిపతియు నుండుట
2. స్థిరమున లగ్నాష్టమాధిపతు లుండుట
3. ద్విస్వభావమున లగ్నాధిపతియు చరమున నష్టమాధిపతియు నుండుట

| దీర్ఘమధ్యాల్పాయుర్దాయచక్రము | | |
|---|---|---|
| దీర్ఘాయువు1 | మధ్యమాయువు2 | అల్పాయువు3 |
| చరము 1 లగ్నాధిపతి | చరము 1 లగ్నాధిపతి | చరము 1 లగ్నాధిపతి |
| చరము 1 అష్టమాధిపతి | స్థిరము 2 అష్టమాధిపతి | ద్విస్వభావము3అష్టమాధిపతి |
| స్థిరము 1 లగ్నాధిపతి | స్థిరము 2 లగ్నాధిపతి | స్థిరము 2 లగ్నాధిపతి |
| ద్విస్వభావము3 అష్టమాధిపతి | చరము 1 అష్టమాధిపతి | స్థిరము 2 అష్టమాధిపతి |
| ద్విస్వభావము 3 లగ్నాధిపతి | ద్విస్వభావము3లగ్నాధిపతి | ద్విస్వభావము3లగ్నాధిపతి |

## అల్పాయుర్దాయప్రకరణము

ఇంతవరకు సంగ్రహముగా బాలారిష్టఅల్పాయుర్దాయాది యోగములు చెప్పబడినవి. ఇమీద క్రమముగ నెవదెవదెన్ని మాసములు ఎన్ని సంవత్సరములు జీవించునో తెలియుటకై యోగములు వ్రాయబడుచున్నవి.

*గమనిక :* ఈ ప్రకరణమున ముప్పదిరెండు సంవత్సరముల పర్యంతముగల యోగములు మాత్రమే వ్రాయఁబడును. ఈయోగములకన్నింటికి జాతకములయందు బాలారిష్టాల్పాయుర్దాయాది యోగములు పట్టి యుండవలెను.

## ఎట్టిశిశువొకదినము జీవించును?

ఏశిశువుయొక్క జన్మనక్షత్రమునకు పూర్వాపరములయందైన మూడవనక్షత్ర

మందు సూర్యుడుండి, చంద్రుడు దశమ కేంద్రమందుండునో అట్టి శిశువొక దినము మాత్రము జీవించును.

శ్లో॥ అతస్తృతీయే నక్షత్రే సమస్తేవ్యస్తగేపివా ।
రవౌరాత్రింపరాంజీవేత్ చంద్రేదశమమాశ్రితే ॥ -సరావళ్యాం

## ఎట్టిశిశువు మూడుదినములు జీవించును?

ఏశిశుజాతకమున మీనము జన్మలగ్నమై రవిచంద్రులు తృతీయస్థానమగు వృషభమున నుండియుందురో అట్టి శిశువు వ్యాధిచే మూడుదినములలో మరణించును.

శ్లో॥ చంద్రాదిత్యౌతృతీయస్థౌమీనక్షేత్రంచయస్యతు ।
వ్యాధింతత్రవిజానీయాత్ త్రిరాత్రంతస్యజీవనం ॥ -సారావళ్యాం

మరియు జన్మలగ్నమునకు 1, 5, 9, స్థానములలో చంద్రుండుండి 4, 8, స్థానములలో సూర్యుడున్నయెడల నాశిశువు దుష్టవ్యాధిచేత పీడింపబడుచు మూడు దినములకన్న నెక్కువ కాలము జీవింపడు.

శ్లో॥ త్రికోస్థేయదాచంద్రః చతురశ్రేథభాస్కరః ।
తదాదుర్వ్యాధినాపుత్రస్త్రీరాత్రంతస్యజీవనం ॥ -కళ్యాణవర్మీయే

## ఎట్టిశిశువు ఏడుదినములు జీవించును?

ఎవని జాతకమున చంద్రలగ్నమునకు సప్తమ కేంద్రమున రవి కుజులు కలసియుందురో ఆశిశువు ఏడుదినములు మాత్రమే జీవించుయుండును.

శ్లో॥ సహితౌచంద్రజామిత్రేయస్యాంగారక భాస్కరౌ ।
జాతస్యతస్యహిసదాభవేత్సప్తాహ జీవితం ॥

మరియు నెవనిజన్మకాలమున జన్మలగ్నమునకు అష్టమస్థానమున ననేక గ్రహములు చేరియుండునో అట్టిశిశువు ఏడుదినములుగాని ఒక మాసముగాని జీవించును.

శ్లో॥ గ్రహాస్సమేయుర్బహవో నిధనేయస్యజన్మని ।
మాసంవా సప్తరారతంవా తస్యాయుస్సముదాహృతః ॥ -సారావళ్యాం

## ఎట్టిశిశువు పదిదినములు జీవించును

ఆరుధజన్మలగ్నములకు చతుర్థాష్టమములయందు పాపగ్రహములుండగా, నే వ్యాధిగలిగినను, శిశువు పదిదినములలో మృతినొందును.

శ్లో॥ చతురశ్రస్థితాః పాపాఃవామదక్షిణ గాయదా ।
తద్వాయోవ్యాధిమాప్నోతి దశరాత్రం సజీవతి ॥

## ఎట్టి శిశువు పండ్రెండు దినములు జీవించును?

ఎవని జాతకచక్రమున దక్షిణభాగమందైన త్రికోణరాశియందు సూర్యుడును, వామభాగమందైన త్రికోణరాశియందు చంద్రుడును, ఉందురో అట్టి శిశువునకు రోగముగలిగినయెడల పండ్రెండు దినములు మాత్రమే జీవించును.

శ్లో॥ త్రికోణేదక్షిణే సూర్యః చంద్రోవామే యదాభవేత్ ।
యస్తదాలభ తేవ్యాధిం ద్వాదశాహంసజీవతిః ॥

## ఎట్టి శిశువు పదునెనిమిది దినములు జీవించును

ఆరూఢజన్మలగ్నములకు చతుర్ధమున చంద్రుడును; షష్టస్థానమున సూర్యుడును ఉందురో ఆశిశువు వ్యాధిగలిగి, పదునెనిమిది దినములు మాత్రము జీవించును.

శ్లో॥ యదాహోరా చతుర్థస్థః చంద్రష్షష్ఠస్థితోరవిః ।
అష్టాదశాహంచ నరస్తదావ్యాది సమన్వితః ॥

## ఎట్టిశిశువు ఇరువది దినములు జీవించును

ఎవనిజాతకమున చంద్రలగ్నమునకు, 1, 5, 9, స్థానములలో రవియుండునో అట్టి శిశువు వ్యాధిపీడచేత నిరువది దినములలో మృతినొందును.

శ్లో॥ రవిర్యదాచంద్రమసః త్రికోణస్థానమాశ్రితః ।
వింశతింవసార్ జీవేత్ తదావ్యాధిభయార్దితః ॥

## ఎట్టిశిశు వొకమాసము జీవించును

జన్మలగ్నమున కష్టమస్థానము కుజక్షేత్రమై, అందు రవికుజశనులుండిరేని అట్టి శిశు వొకమాసము జీవించును.

శ్లో॥ భౌమదివాకరసౌరాః ఛిద్రేజాతస్య భౌమగృహే ।
మ్రియతే ఉ వశ్యంసనరోయమ కృతర క్షోపిమాసేన ॥

మరియు శుభగ్రహములన్నియు షష్టాష్టమ స్థానములలో నొకచోటనుండి, వక్రగతులైన పాపులచే జూడబడి శుభగ్రహములచే జూడబడక యుండెనేని శిశువొకమాసము జీవించును.

శ్లో॥ సౌమ్యాష్షష్టాష్టమగాః పాపైర్వక్రోపసంగతైర్దృష్టాః ।
మాసేనమృత్యుదాస్తేయదినశుభైస్తత్రసందృష్టాః ॥

మరియు బృహస్పతి నీచస్థానమందున్నను, లేక కుజక్షేత్రమందున్నను; అప్పుడు సంధిత్రయమందు బుట్టినవాడు ఒకమాసమునకు మృత్యువు నొందును.

శ్లో॥ నీచస్థేదేవపూజ్యేతు భౌమక్షేత్రగత ఉ ధవా ।
సంధిత్రయేపిజాతస్తుమాసాన్మృత్యుం ప్రయచ్ఛతి ॥ -చింతామణౌ

## ఎట్టిశిశువు రెండుమాసములు జీవించును

ధూమకేతువు మొదలగునవి ఏనక్షత్రమందు పుట్టునో అట్టినక్షత్రమందు పుట్టినశిశువు రెండు మాసములు మాత్రము జీవించును.

శ్లో॥ కేతుర్మస్మన్నకే ఽభ్యుదిత స్తస్మిన్ప్రసూయతేయోహి ।
దూసద్వయేనమరణం వినిర్దిశేత్ తస్యజాతస్య ॥

## ఎట్టిశిశువు నాల్గు మాసములు జీవించును

లగ్నాధిపతి అష్టమమునసుండి, బలవంతులైన సర్వపాపగ్రమములచేతను, జూడబడి యుండెనేని, అట్టిశిశువు నాల్గుమాసములు జీవించును. ఇయ్యది మహర్షి వాక్యంబు.

శ్లో॥ హోరేశ్వరస్తుమృత్యౌ । పాపైస్సకలైశ్చ దృశ్యతేబలిభిః ।
మాసిచతుర్థేమరణం । జాతస్యకరోతి మునివాక్యం ॥

మరియు లగ్నాధిపతియగు నంగారకుడు జన్మలగ్నమందుండి సకల పాపగ్రహములచే జూడబడుచుండెనేని అట్టి శిశువు జన్మాదిగ నాల్గవ మాసమున మృతినొందును.

శ్లో॥ లగ్నేశ్వరరో విలగ్నస్థః పాపైస్సర్వైః ప్రదృశ్యతే ।
చతుర్థేమాసిమరణం ధాత్రీపుత్రోన సంశయః ॥ -చింతామణౌ

## ఎట్టిశిశువు ఆరు మాసములు జీవించును

జన్మలగ్నమునకు 2, 6, 8, 12, స్థానములలో క్రూర గ్రహములుండి, శుభగ్రహసంబంధముగాని దృష్టిగాని లేక యున్నయెడల నాశిశువు ఆరవ మాసమునగాని, ఎనినిమిదవమాసమునగాని మరణించును.

శ్లో॥ లగ్నాద్వాదశధనగైః క్రూరైర్మ్రియతేచరంధ్రరిపుయుక్తైః
శుభసంపర్కమయాతైః మానేషష్ఠె ఽష్టమేపివా ॥

## ఎట్టిశిశువు సంవత్సరము జీవించును

జన్మలగ్నమునకుగాని, ఆరూఢలగ్నమునకుగాని అష్టమ స్థానమున చంద్రుడుండి, 1, 4, 7, 10, స్థానములయందు పాపగ్రహములుండి, చతుర్థమున రాహువుండిన నాజాతకుడొక సంవత్సరమునకన్న నెక్కువకాలము జీవింపడు.

శ్లో॥ అష్టమస్థే నిశానాథేకేంద్రే పాపేనసంయుతే ।
చతుర్థేస్యాద్యదారాహుర్వర్ష మేకం సజీవవతి ॥ -జాతకచంద్రికాయాం

ఏ పాపగ్రహమైన నొకటి అష్టమమునసుండి, ఆయష్టమ స్థానమాగ్రహమునకు శత్రుక్షేత్రమై క్రూరగ్రహదృష్టిగలిగి, యున్ననట్టి శిశు వొక సంవత్సరము జీవించును.

చంద్రుడు షష్ఠాష్టములయందుండి క్రూరగ్రహములచేఁ జూడబడినను శిశువొక సంవత్సరము జీవించును.

శ్లో॥ ఏకోపిపాపో ఒ ష్టమగో ఒ హీతర్షే ।
క్రూరేక్షితో మారయతీహవర్షాత్ ।
వర్షేణషష్ఠాష్టమగశ్శశాంకః ।
నిహంతివర్షాదశుభైశ్చదృష్టః ॥ -యోగజాతకే

మరియు ప్రసవకాలమునకు శనైశ్చరుడు రవిచంద్రసహితుఁడై యున్నను ఆశిశువొక సంవత్సరము మాత్రమే జీవించును.

చంద్రుడు సప్తమముననుండి శనిరాహుకుజులతోగలసి యుండినచో నేడవ దినమునగాని ఏడవమాసమునగాని, అథవాసంవత్సరాంతమునగాని మరణించును.

శ్లో॥ భాస్కరహిమకరసహితః శనైశ్చరోమృత్యుదః ప్రసవకాలే ।
వర్షంజీవతిజాతశ్చేత్యాహ బ్రహ్మసౌరాఖ్యః ॥
శనిరాహుకుజైర్యుక్తః సప్తమేభవనేశశీ ।
సప్తమేదివసేహంతి మాసేవా సప్తమేశిశుం ॥ -చంద్రికాయాం

శని జన్మలగ్నమునుండి పాపగ్రహదృష్టిగలిగిన పదునారు దినములలోను, ఆశనియే పాప గ్రహసంబంధముగల్గిననొక మాసములోను, శిశువును జంపును.

శుక్రుడు జన్మలగ్నముననుండి పాపగ్రహసంబంధదృష్టిగలిగియున్నయెడల నొక సంవత్సరము శిశువు జీవించును.

శ్లో॥ లగ్నేశనిః పాపదృష్టోహంతి షోడశవాసరైః ।
పాపయుక్తశ్చమాసేన శుక్రోవర్షేణబాలకం ॥ -సారావళ్యాం

## ఎట్టివాడు రెండు సంవత్సరములు జీవించును?

వక్రియగుశని, కుజక్షేత్రమునుబొంది, 4, 6, 8, స్థానములందుండి, స్థానాదిషడ్బలయుక్తుఁడైన కుజునిదృష్టిగలిగి యున్నచో రెండు సంవత్సరములు మాత్రము జీవించును.

శ్లో॥ వక్రీశనిర్భౌమగృహం ప్రపన్నః ।
ఛిద్రేఒథషష్ఠేచ చతుష్టయేవా ।
కుజేనసంప్రాప్తబలేనదృష్టః ।
వర్షద్వయంతిష్ఠతి చాత్రజాతః ॥ -జగన్మోహనే

మరియు కేంద్రమందు సూర్యుడుండినను, చంద్రుడు కుజశనుల దృష్టిగాని, సంబంధముగాని, పొందియుండిన రెండు సంవత్సరములలో జంపును.

శని శత్రుక్షేత్రముననగాని, 1, 4, 6, 7, 8, 10, స్థానములయలందుగాని ఉండి

కుజదృష్టినిబొందిన రెండు సంవత్సరములలోను, రాహుదృష్టిగలిగిన మూడు సంవత్సరములలోను, కేతుదృష్టిగలిగిన నాల్గు సంవత్సరములలోను, శిశువుమరణించును. బలిష్టులగు గురుశుక్రుల సంపూర్ణదృష్టి గలిగియున్న దీర్ఘకాలము జీవించును.

శ్లో॥ వక్రీశనిర్భౌమగృహేకేంద్రే షష్టేఽష్టమేపివా ।
కుజేనబలినాదృష్టః హంతివర్షద్వయేశిశుం ।
రాహుదృష్టస్త్రీభిర్వర్షైః చతుర్భిః కేతువీక్షితః ।
దృష్టస్తుగురుశుక్రాభ్యాం దీర్ఘకాలం సజీవతి ॥ -చంద్రికాయాం

## ఎట్టివాడు మూడుసంవత్సరములు జీవించును?

లగ్నాధిపతియగు చంద్రుడుక్షీణుండై, షష్టాష్టములయందుండి, శుభగ్రహదృష్టి లేక, పాపగ్రహదృష్టినొంది, యుండిన జాతకుండు మూడు సంవత్సరములో మృతినొందును.

శ్లో॥ లగ్నాధిపతిశ్చంద్రః మరణారిస్థోనుకృష్ణతాంయాతః ।
క్రూరైర్దృష్టోనశుభైర్దృష్టో వర్షైస్త్రీభిర్మృత్యుః । -యోగాయుర్దాయే

మరియు గురువు వ్యయమందుండి **1, 4, 7, 10,** స్థానములు పాపగ్రహాక్రాంతములై, జన్మలగ్నాధిపతి, **3, 6, 9,** స్థానములలో నుండినట్లైన జాతకుడు మూడు సంవత్సరములు జీవించును.

శ్లో॥ గురుర్వ్యయేఽధవాం కేంద్రే సపాపేలగ్నపాలకే ।
షష్ఠతృతీయనవమే త్రివర్షం జీవతేనరః ॥ -శుద్ధమతే

కర్కాటకము లగ్నమై అందు చంద్రాంగారకులుండి లగ్నచతుర్థ సప్తమదశమాష్టమ స్థానములు గ్రహవర్జితములైయుండిన మూడు వర్షములు బ్రతుకును.

శ్లో॥ కర్కలగ్నే చంద్రభౌమౌకేంద్రాష్టగ్రహవర్జితే ।
త్రీణివర్షాణి చాయుస్స్యాత్ అస్యజాతస్య సంగ్రహాత్ ॥ -యోగాసంగ్రహే

అష్టమమున నంగారకుడుండి, గురువునకు రవిచంద్ర శనికుజుల దృష్టిగలిగి, శుక్రదృష్టి లేకయుండినయెడల మూడే సంవత్సరము లాయుస్సు.

శ్లో॥ దృష్టిస్సూర్యేందు మందారైర్నదృష్టో భృగుణాగురుః ।
వర్షై స్త్రీ భిశ్శిశుంహంతి భౌమశ్చేదష్టమేస్థితః ॥

## ఎట్టివాడు నాల్గువర్షములు జీవించును?

బుధుండు షష్టాష్టమములందుగాని, తనుస్థానమునందుగాని, శత్రుక్షేత్రమున గాని, ఉండి, పాపగ్రహాక్రాంతుడైనచో నాల్గు వర్షములలో బాలుండు మరణించును.

శ్లో॥ షష్టాష్టమేతథా మూర్తౌశత్రుక్షేత్రేయదాబుధః ।
పాపాక్రాంత శ్చతుర్వర్షైర్మారయత్యేన బాలకం ॥ -జాతకాభరణే

**మరియు లగ్నాధిపతి అష్టమముననుండి, క్షీణచంద్రుడు, పాపగ్రహదృష్టిగలిగి శుభగ్రహదృష్టి లేకయున్నను, అక్షీణ చంద్రుడు కుజశనుల దృష్టిగలిగినయెడలను, కేంద్రమందున్నను, నాల్గు సంవత్సరములలో శిశువును జంపును.**

శ్లో॥ లగ్నేశ్వరస్త్వష్టమగః కృశేందుః । దృష్టస్త్రీవర్షాదశు భైర్నసౌమ్యైః ।
భౌమార్కి దృష్ట్యాసహితోపికేంద్రే । నష్టశ్శశీహంతి చతుర్భిరబ్దైః ॥
-యోగసంగ్రహే.

**బుధుడు కర్కాటకమునగాని, అష్టమమునగాని, శత్రుక్షేత్రమునగాని, నీచయందుఁ గాని ఉండి, చంద్రదృష్టి గలిగిన యెడల నాల్గవ వర్షమున మృతిఁగల్గును.**

శ్లో॥ సౌమ్యేకులీరేఽ ష్టమ శత్రుసంస్థే ।
వర్షైశ్చతుర్భిః మృతిరిందుదృష్టే ॥ -సత్యః

## ఎట్టివాడయిదు వర్షములు జీవించును?

**శుభగ్రహములన్నియు దృశ్యభాగములందును, పాపగ్రహములదృశ్యభాగములందును, ఉండి, ప్రసవకాలమున రాహువు లగ్నమందుండిన యెడల నాశిశువయిదు సంవత్సరములు జీవించును.**

శ్లో॥ దర్శనభాగేసౌమ్యాః క్రూరాశ్చాదృశ్యగాః ప్రసవకాలే ।
రాహుర్లగ్న ముపేతోయమక్షయంనయతి పంచభిర్వర్షైః ॥ -సారావళ్యాం

**మరియు చంద్ర కుజ రవి గురువులుగాని, చంద్ర కుజ శనులుగాని, ప్రసవకాలమున నొకేనక్షత్రముననుండిన యెడల నాశిశువయిదు వర్షములు మాత్రమే జీవించును. అట్లే చంద్ర శని రాహు కుజులుగాని, యొకే నక్షత్రమున నున్నయెడల నయిదు వర్షములాయుర్దాయము.**

శ్లో॥ ఏకర్ష గైశ్చంద్ర కుజార్కిజీవై ః
తదైవపాపైః క్షితిజేందుమందైః ।
తద్వచ్చశాంకార్కి భుజంగ భౌమైః ।
మృత్యుర్భవేత్పంచభిరాశవర్షైః ॥ -యోగసంగ్రహే

శ్లో॥ రవిచంద్రభౌమ గురుభిః కుజభృగుసూర్యేందుభిస్తథైకస్థైః
రవిశనిభౌమ శశాంకైర్మరణం ఖలుపంచభిర్వర్షైః ॥ -సారావళ్యాం

**జన్మలగ్నాధిపతి అష్టమునకు, అష్టమాధిపతి లగ్నమునను, నుండిన నయిదవ సంవత్సరమున మరణముసంభవించును.**

శ్లో॥ అష్టమేశేలగ్నగతే లగ్నే శేహ్యష్టమంగతే ।
మృత్యుస్స్యాత్పంచమే వర్షేతత్ర జాతస్య నిశ్చితం ॥ -జాతకాభరణే

## ఎట్టివాడారు సంవత్సరములు జీవించును?

లగ్నచతుర్థ సప్తమదశమస్థానములందు క్రూరగ్రహములున్నయెడల నారు వర్షములుమాత్రము జీవించును.

శ్లో॥ లగ్నేక్రూరస్సగృహేక్రూరః పాతాళగోయది ।
దశమేభవనేక్రూరః షడ్భిర్వర్షైర్న జీవతి ॥ -యోగాయుర్దారే

మరియు మారకగ్రహము క్రూరాన్వితమై జన్మలగ్నమున నుండిగాని, క్రూరాన్వితముగాక రవి చంద్రక్షేత్రములందుండిగాని, లేక షష్టాష్టమద్వాదశ స్థానములబొందిగాని యుండి సకల శుభగ్రహములచే జూడబడినయెడల నాశిశు వారు సంవత్సరములు జీవించును.

శ్లో॥ క్రూరాన్వితో మృత్యుకరః ప్రసూతౌ । రవిశశిభవనే శుద్ధోద్వాదశ రిపురంధ్రగః
శుభైస్సర్వైర్ద్రుష్టః కరోతిషడ్భిః । వర్షైర్మరణం కిమత్రచిత్రంహి॥
-సత్యః

## ఎట్టివాడేడు వర్షములు జీవించును

పాపగ్రహయుతమైన మారకాధిపతి జన్మలగ్నముననున్నను, శుక్రుడు బలహీనుడై, ఏకాదశ ద్వాదశ స్థానములబొంది చంద్రుడు సప్తమస్థానమును బొందినను, ఏడుసంవత్సరములలో మృతినొందును.

శ్లో॥ క్రూరాన్వితో మృత్యుకరః ప్రసూతౌ । సంవత్సరైస్సప్తభిరేవశుక్రః ।
వ్యయాయలగ్నే విబలేస్మరస్థే । చంద్రేమృతిస్సప్తసుగుర్వదృష్టే ॥

మరియు, నిగడాహివిహంగపాశ ఘటసంజ్ఞలుగల లగ్నద్రేక్కాణములు క్రూరగ్రహయుతములైనచో నేడు వర్షములలో బాలునిజంపును.

జన్మలగ్నమున రవి కుజ శనులును, శత్రుక్షేత్రమగు సప్తమమున క్షీణచంద్రుడును, ఉండి బృహస్పతి దృష్టి లేకయుండిన నేడు వర్షములేజీవించును.

శ్లో॥ లగ్నేయేద్రేక్కాణా నిగడాహివిహంగపాశఘటసంజ్ఞాః ।
మరణాయసప్తవర్షే క్రూరయుతానస్వపతిదృష్టాః ॥

శ్లో॥ లగ్నేరవిసౌరి కుజాశ్శత్రుగృహేసప్తమేశశీక్షిణః ।
దృష్టోనదేవ గురుణాసప్తభిరబ్దైర్వినాశయతి ॥ -సారావళ్యాం

సింహవృశ్చిక కుంభములయందు రాహువుండి పాపులచేజూడబడిన యెడల నేడు వర్షములలో వాయువు హరించును.

శ్లో॥ ఘటసింహ వృశ్చికేయః కృతస్థితిర్జీవితం హరతిరాహుః ।
పాపైర్నిరీక్ష్యమాణస్సప్తమితైర్నిశ్చితంవర్షైః ॥ -చంద్రికాయాం

జన్మలగ్నము క్రూరగ్రహక్షేత్రమై, లగ్నాధిపతి, ఏడవస్థానముననున్న యెడల నాశిశువు కదల మెదల లేక యేడు వర్షములు మాత్రము జీవించియుండును.

శ్లో॥ క్రూరక్షేత్రేయదాజాతః లగ్నేశోఽ స్తంగతోభవేత్ ।
అకర్మాచతదాజాతః సప్తవర్షాణిజీవతి ॥ -యోగచంద్రికాయాం

ఏడవరాశియందు రాహుగ్రహముండి, ఆ గ్రహమున కారాశి శత్రుక్షేత్రమై యున్నచో నేడవ వర్షమునఁగాని, పదునారవ వర్షమునఁగాని మరణించును.

శ్లో॥ సప్తమేభవనేరాహుః శత్రుక్షేత్రేయదాభవేత్ ।
సప్తమేషోడశేవర్షే తస్యమృత్యుర్నసంశయః ॥ -యోగాయుర్దాయే

## ఎట్టివాడెనిమిది వర్షములు జీవించును

వృషభరాశినివిడిచి, మిగిలిన స్థిరరాసులకు క్రూరగ్రహ దృష్టిగలిగి, అందులో నొకటి జన్మలగ్నమైన, పాపగ్రహములు చతుర్థాష్టమములబొంది క్షీణచంద్రుడు జన్మలగ్నముననున్నచో నెనిమిది వర్షములే బాలుడు బ్రతుకును.

శ్లో॥ వృషం విహాయస్థిరలగ్నసంస్థే । రాశౌపరార్థే మృతిరుగ్రదృష్టే
ఉగ్రైస్సుఖస్థైరథవా మృతిస్థైః । క్షీణేందులగ్నే మృతిరష్టవర్షైః ॥
-యోగసంగ్రహే

మరియు లగ్నమున నంగారకుడును, రవిచంద్రులు సప్తమముననను అంశలగ్నాధిపతియు, రాహువును, చంద్రుఁడును పాపగ్రహదృష్టిబొందియునున్న యెడల నెనిమిది వర్షములలో బాలుఁడు మరణించును.

శ్లో॥ భౌమేవిలగ్నేయది వాశశాంకే । సూర్యేస్మరస్థే మృతిరష్టవర్షాతే ।
ద్యూనేరవా వంశపతిస్తురాహు । శ్చంద్రేఽ ష్టవర్షాదశు భేక్షతశ్చ ॥

మరియు, 1, 2, 8, 12, స్థానములు, క్రూరగ్రహయుక్తములై యున్నచో మలబద్ధరోగముచే నెనిమిదవ వర్షముననో పంద్రెండవ వర్షముననో యమలోకము జెందును.

జన్మలగ్నాధిపతి షష్ఠాష్టమ వ్యయములలో నొకచోనుండి మారకుడేడవ స్థానముననుండిన తద్రాశితుల్య సంవత్సరములలో మృతినొందును.

శ్లో॥ లగ్నేధనేవ్యయేక్రూరః యదామృత్యౌచజాయతే ।
విష్ఠాయాం మార్గబంధస్స్యాత్ ద్వాదశాష్టమవత్సరే ।

జన్మలగ్నపతిష్షష్ఠేవ్యయేమృతౌచతిష్ఠతి ।
ఆ స్తంగతోమృత్యుకరః రాశితుల్యైశ్చవత్సరై ॥ -చంద్రికాయాం

## ఎట్టివాడు తొమ్మిది సంవత్సరములు జీవించును?

శుక్రుడు రవి శనియుక్తుండైనను; రవిచంద్రయుక్తుడైనను; అయి, గురుదృష్టి లేక యున్నచో తొమ్మిది సంవత్సరములాయుర్దాయము. అని శౌండమహర్షి చెప్పుచున్నాఁడు.

శ్లో॥ నిహంతిశుక్రో రవిసౌరియుక్తః । జాతం నవాబ్దాద్గురుణానదృష్టః ।
సూర్యేందుయుక్తో మరణం పరంభవేత్ । తథానవాబ్దాదితి వక్తిశౌండః ॥
-యోగసంగ్రహే

మరియు చంద్రుడు శుభగ్రహదృష్టి లేక; అయిదవ రాశియందుండి, కుజశనులదృష్టిగాని సంబంధముగాని పొందియున్నను, లగ్నాధిపతిపాపియై, చంద్రాంశయందుండి క్రూర గృహదశ వచ్చినను, ఆ బాలుడు తొమ్మిది సంవత్సరములే జీవించును.

శ్లో॥ కుజార్కిదృష్టస్తుసుతర్ష సంస్థః । సౌమ్యైరదృష్టశ్చశశీనవాబ్దాత్ ।
చంద్రాంశకేలగ్న పతిస్తుపాపః । చంద్రాహ్వయేక్రూరదశానవాబ్దాత్ ॥

## ఎట్టివాడు పది సంవత్సరములు జీవించును

లగ్నమునకు నాల్గవస్థానమున పాపగ్రహదృష్టి గలిగిన రాహు వున్న యెడల పదియవ వర్షమున మృతినొందును. పదునారవ వర్షమున మృతినొందునని కొందరాచార్యులు చెప్పుచున్నారు.

శ్లో॥ రాహుశ్చతుష్టయస్థః మరణాయనిరీక్షితః పాపైః ।
వర్షైర్వదంతిదశభిష్షోడశభిః కేచిదాచార్యాః ॥ -యోగసంగ్రహే

ఎవనిజాతకమున చంద్రుడు ద్వాదశముననను; రాహువు చతుర్ధ దశములలోను; అంగారకుడు పంచమమునకు; ఉండునోవాడు వంశనాశకుడగుటయేగాక పదియవ వర్షమునగాని, పదునారవ వర్షమునగాని; త్రిదోషజ్వరముతో సదారోగియయి, ఏమియుండినను, మాతాపితృలకుగూడ దుఃఖము గల్గించువాఁడగును.

శ్లో॥ ద్వాదశేచంద్రమాయస్యచతుర్థేదశమేతమః ।
భూమిజః పంచమేయస్యసజాతోవంశహానరః ।
దశమేషోడశేవర్షేత్రిదోషేణప్రపీడ్యతే ।
మాతాపితృహరోరోగీ ప్రపంచీసర్వసంయుతః ॥ -యోగాయుర్దాయే

## ఎట్టివాడు పదునొకండు సంవత్సరములు జీవించును

రాహువు సప్తముననుండి రవిచంద్ర దృష్టిగలిగి, సౌమ్యగ్రహదృష్టి లేకయుండి, రవిదశవచ్చినయెడల బదునొకండవ సంవత్సరములో మరణించును.

మరియు బుధుడు రవిచంద్రయుక్తుడై శుభగ్రహదృష్టిలేకయుండిన బదునొకండవ సంవత్సరములో బాలుఁడు మరణించును.

శ్లో॥ రాహుస్స్మరస్థః రవిచంద్రదృష్టః । శుభైరదృష్టోఽత్యకృదర్కయోగాత్ ।
సౌమ్యైర్నదృష్టోరవిచంద్రయుక్తః । బుధో హినస్త్యేవహిరుద్రవర్షే
-యోగసంగ్రహే

## ఎట్టివాడు పంద్రెండు సంవత్సరములు జీవించును

జన్మలగ్నమునకు అష్టమమున శనియుండి, లగ్నమున చంద్రుడుండి యితరాయురోగ్యము లెవ్వియు లేనప్పుడు శంకరుడు రక్షించినను పంద్రెండు సంవత్సరములకన్న నెక్కుడు కాలము జీవించుఁడు.

శ్లో॥ అష్టమేస్యాద్యదాసౌర్జిర్జన్మస్థానేచచంద్రమాః ।
ద్వాదశాబ్దేనజీవంతిరక్షి తాయదిశంకరః । -చంద్రికాయాం

శనిక్షేత్రమున సూర్యుడును సూర్యక్షేత్రమున శనియును బరివర్తనయోగము గల్గియుండి ద్రండెండు సంవత్సరములు జీవించును.

శ్లో॥ శనిక్షేత్రేయదాభానుః భానుక్షేత్రేయదాశనిః ।
ద్వాదశేవత్స రేమృత్యుః తత్రజాతస్యజాయతే ॥ -సత్యః

సప్తమస్థానమున రాహువుండి రవిచంద్రులదృష్టిగల్గి శుభగ్రహదృష్టి లేకయుండిన పంద్రెండు సంవత్సరములు జీవించును.

శ్లో॥ రాహుస్సప్త మభనేశశిసూర్య నిరీక్షితోనశుభదృష్టః ॥
దశభిర్ద్వాభ్యాంసహితైరబ్దైర్జాతంవినాశయతి ॥ -చంద్రికాయాం

## ఎట్టివాడు పదమూడు సంవత్సరములు జీవించును

శని వక్రించి రాహువుతోగలసి పంద్రెండవస్థానమున నున్నయెడల నాజాతకుడు దుష్టులమూలమున పదుమూడవ సంవత్సరమున మరణించును.

శ్లో॥ వ్యయేరాహుశ్చనిర్వక్రీతత్రజాతోనరోయదా ।
వర్షేత్రయోదశేప్రాణాంస్త్యజతే దుష్టదోషతః ॥ -అనుభవయోగే

## ఎట్టివాడు పదునాల్గు వర్షములు జీవించును

వక్రియగుశని వ్యయస్థానమునందును రాహువు సప్తమ స్థానమునందును, బుధుడు తృతీయమందును, ఉన్నయెడల పదునాల్గవ వర్షములో రోగము గల్గి మరణించును.

శ్లో॥ వక్రశ్శనిర్వ్యయగశ్చరాహుః । జాతోవినశ్యేచ్చచతుర్దశాబ్దే ।
జామిత్రగేభౌమరిపుస్తృతీయే । రోగోద్గమశ్చేంద్రసమానవర్షే ॥
-యోగసంగ్రహే

## ఎట్టివాడు పదునైదువత్సరములు జీవించును

జన్మలగ్నమునకు చతుర్థమున చంద్రుడును, షష్ఠమమమున సూర్యుడును, ఉండి, **1, 4, 7, 10** స్థానములు గ్రహశూన్యములైయుండిన పదునైదవ వర్షములో మృతినొందును.

శ్లో॥ చంద్రచతుర్థేతపనేచషష్ఠే సవ్యాధితస్స్యాత్ శరదిక్శరద్భిః ।
అత్రైవకేంద్రంప్రవిహాయఖేటః । యోగోదితోవైప్రవిచారణేన ॥
-అయుర్దాయసంగ్రహే

## ఎట్టివాడు పదునారు వర్షములు జీవించును

తృతీయైకాదశస్థానములలో శనియుండి, పంచమనవములలో సూర్యుడుండి, గురుశుక్రులు, **1, 4, 7, 10** స్థానములందు దేశయుండిన పదునారవ వర్షమున మరణించును.

శ్లో॥ తృతీయకాదశేసౌరః నవమేపంచమేరవిః ।
గురుశుక్రౌన కేంద్రస్థానజీవేద్వర్షషోడశం ॥ -జగన్మోహనే

## ఎట్టివాడు పదునేడువర్షములు జీవించును

కుంభవృశ్చికరాసులలో సూర్యుడును, మేషమునందు శనియును, మకరమున గురువును నున్నయెడల బదునేడవ సంవత్సరములో విషూచీజాడ్యముచే మరణించును.

శ్లో॥ కీటేకుంభేగతేసూర్యేశనౌమేషేమృగేగురౌ ।
ప్రాప్తేసప్తదశేవర్షే విషూచ్యామరణంలభేత్ ॥ -యోగాయుర్దాయే

## ఎట్టివాడు పదునెనిమిది వర్షములు జీవించును

కేంద్రములందుగాని వ్యయస్థానమునందుగాని, సప్తమాధిపతి యుండి అచట నష్టమాధిపతి కలిసియుండిన బదునెనిమిదవ సంవత్సరమున మృతినొందును.

సింహవృశ్చికకుంభములలో నొకటి లగ్నమై అందు రాహువుండినయెడల బదునెనిమిదవ సంవత్సరమున ప్రాణముల హరించునని బాదరాయణ సమ్మతమైన యోగము.

పాపగ్రహములుగాని, దుర్బలములగు శుభగ్రహములుగాని **1, 7, 8,** స్థానములందుండిన పదునెనిమిదవ సంవత్సరములో నాబాలుఁడు యమమందిరము నొందును.

శ్లో॥ సింహ వృశ్చిక కుంభాఖ్యేలగ్నే ప్రాణహరస్తమః ।
అష్టాదశేస్వ్యయంయోగః బాదరాయణసమ్మతః ॥
పాపైర్లగ్నాస్తరంధ్రస్థైః సౌమ్యైర్వావీర్యవర్జితైః ।
నీయతే–ష్టాదశేవర్షేనరః కీనాశమందిరం ॥ **-జాతకరాజీయే**

## ఎట్టివాడు పంధొమ్మిది వర్షములు జీవించును

కుజుడు కర్కాటకమునను, సూర్యుడు మకరమునను శనిశుక్రులు సూర్యక్షేత్రమున గాని సూర్యునితో గలిసికాని ఉండి, బుధుఁడు సప్తమస్థానమున నున్న యెడల కాకయోగమని పేరు. ఈయోగమున జన్మించిన జాతకుఁడు పంధొమ్మిదవ సంవత్సరమున మరణమునొందును.

శ్లో॥ కుజేకర్కే మృగే సూర్యే భృగుసౌరీససూర్యగౌ ।
బుధోవ్యస్తంగతో యత్రకాకయోగో సవింశతిః ॥ **-ఆయుర్దాయే**

## ఎట్టివాడు ఇరువదివర్షములు జీవించును

ఎవని జన్మలగ్నమునకు నష్టమున రవి చంద్రులుండిన చతుర్ధదశమముల రాహువుండి, సప్తమమున సంగారకుండి, ద్వితీయమున గురువున్న యెడల నాజాతకుడు సర్వధర్మవివర్జితుఁడై వంధ్యాభోగప్రీతిగలవాడును, నిత్యము కలహప్రియుడును, మద్యపాన వేశ్యాసంగీతాదుల నభిలాషగలవాడును, చైర్యవృత్తిగలవాడును, మ్లేచ్ఛబుద్ధిగల్గి సర్వజనద్వేషియునగును.

మరియు హోరాధిపతి అష్టమమునను జన్మాలగ్నాధిపతి అష్టమమున నుండి, సౌమ్యగ్రహదృష్టి గలిగి, పాపగ్రహములు **1, 4, 7, 10,** స్థానములనుండిన యెడల నిరువదవవర్షమున మరణించును.

లగ్నమున సంగారకుండును, రవిశనులు కేంద్రములందును ఉండి, జన్మలగ్నాధిపతి బలహీనుడైయుండిన యెడల నిరువదివత్సరములు మాత్రమే ఆయుర్దాయము.

శ్లో॥ భౌమేలగ్నం యదాయాతే కేంద్రగౌరవిమందగౌ ।
లగ్నేశో దుర్బలో యత్ర తదాయుర్వింశతిః పరం ॥

శని చంద్రులు షష్టమమునుండి శుభగ్రహములన్నియు 3, 6, 9, 12 స్థానమూల యందుండిన యెడల నిరువది సంవత్సరము లాయుస్సు.

శ్లో॥ షష్టాష్టమేశనీందూచేదాపోక్లిమగతాశ్శుభాః ।
తత్రాపి వింశతిర్వర్షం ఆయుర్జ్ఞేయంబుధైస్తధ్రా ॥ -యోగసంగ్రహే

మరియు రాహు చంద్రులు గలిసి ద్వితీయాష్టమ ద్వాదశములయందుండి, అందు పాపగ్రహములుచేరిన యెడల నిరువది వర్షములు జీవించును.

జన్మలగ్నమునగాని, జన్మరాశినిగాని, సూర్యుడుండి, యితర పాపగ్రహములచే జూడబడినయెడల నిరువది సంవత్సరము లాయుస్సు.

శ్లో॥ అర్కయుక్తో యదా లగ్నే జన్మరాశి స్థధైవచ ।
అన్యైస్తుయుతదృష్టశ్చేత్ పరాయుస్తస్య వింశతిః ॥ -యోగసంగ్రహే

పాపగ్రహములు, 1, 4, 7, 8, 10. స్థానములందుండి, శుభగ్రహములు, 3, 6, 9, 12, స్థానములందుండి, చంద్రుడు షష్ఠాష్టమముల బొందియుండినయెడల నట్టి జాతకుండు యిరువది వర్షములకన్న నెక్కుడుకాలము జీవింపండు.

శ్లో॥ కేంద్రష్టమగతైః పాపైః సౌమ్యైరాపోక్లిమస్థితైః ।
నిధనారిగతే చంద్రే తస్యాయుర్వింశతే పరం ॥ -యోగచంద్రికాయాం

లగ్నాధిపతి బుధునితో గలసి, లగ్నమును రవిగాని యితర పాపగ్రహములుగాని చూచి, అష్టమాధిపతి అష్టమమున నుండినయెడల నిరువదివర్షములే ఆయుస్సు. కొందరు ముప్పది సంవత్సరము లాయుస్సనియు చెప్పెదరు.

శ్లో॥ లగ్నేశే బుధసంయిక్తే లగ్నేచాన్యైరవీక్షి తే ।
అష్టమేశోఽ ష్టమే యస్య తస్యాయుర్వింశతేః పరం ॥ -యోగచంద్రికాయాం

## ఎట్టివాడిరువదియొకసంవత్సరములు జీవించును

జన్మలగ్నమున కష్టమమున క్రూరగ్రహములుండి, కన్యా కుంభవృషభములలో నొకచోట సూర్యుడుండి, మేషమున శనియుండి, వృషభమున బుధుడున్న యెడల నిరువదియొక సంవత్సరములు మాత్రము జీవించును.

శ్లో॥ విలగ్నాదష్టమేక్రూరః కన్యాఘటవృషే రవిః ।
మందే మేషే వృషే సౌమ్య ఏకవింశతిమృత్యుభాక్ ॥ -యోగాయుయే

## ఎట్టివాడిరువదిరెండువర్షములు జీవించును

జన్మలగ్నమున కష్టమమున క్రూరగ్రహములుండి క్షీణచంద్రుడు క్రూర నీచరాశి నీచాంశలయందుండి, ఇతరగ్రహములు దుష్టద్రేక్కాణములందుండి, యుండినయెడల నిరువది రెండవసంవత్సరమున మరణించును. మరియు నీయోగమున జన్మించిన

వాడు ఆటపాటలయందభిలాగలిగి, మత్స్యమాంసాదిభోజనప్రియుడై యుండును.

మరియు పాపగ్రహముక్తుడైన గురువు లగ్నమందుండి, చంద్రునిచేఁ జూడబడి అష్టమమునొక గ్రహమున్నయెడల నిరువది రెండవవర్షమున మృతినొందును.

శ్లో॥ క్రూరయుక్తో గురుర్లగ్నే చంద్రదృష్టో భవేద్యది ।
అష్టమస్థోగ్రహఃకశ్చిత్ జీవేద్వావింశతేఃపరం ॥ -యోగజాతకే

పాపగ్రహక్షేత్రమున గురువుండి అదియే జన్మలగ్నమై, రాహుసంబంధము, శనిదృష్టియుగలిగి యొకానొక గ్రహము అష్టమమున నున్నయెడల నిరువది రెండవవర్షమున మృతినొందును.

శ్లో॥ పాపోదయేసురగురౌ శనిదృష్టే చరాహుణాయుక్తే
కస్మింశ్చిద్గ్రహేనిధనేవా మరణంజనయేద్ద్విరుద్రసంఖ్యాబ్దైః ॥
-చంద్రికాయాం

## ఎట్టివాడు ఇరువదిమూడు వర్షములు జీవించును

లగ్నమునకు చతుర్థమున చంద్రడును, అష్టమమున రాహువును షష్టమమున గురువును సప్తమమున శనియును, ఉండి పాపగ్రహయుక్తమైనచో నిరువదిమూడు వర్షములకన్న నెక్కువ కాలము జీవింపడు.

శ్లో॥ చంద్రే చతుర్థే నిధనే చరాహుః । జీవచషష్ఠే రవిజేచ సప్తమే ।
పాపేసమృత్యోర్భయమాప్నువంతి । పర్షేత్రయో వింశతికేనరాశ్చ ॥
-ఆయుర్యోగే

ఈయోగమున జన్మించినవాడు మమకారరహితుడును, మాంసవిక్రయము జేయువాడును, కోపముగలవాడును, ఋణగ్రస్తుడును, క్రూరకర్మ నాచరించువాడునునగును.

శ్లో॥ అస్మియోగేతు యోజాతః నిర్మమోమాంసవిక్రయా ।
క్రోధీఋణసమాయుక్తః క్రూరకర్మపరాయణః ॥ -ఆయుర్యోగే

## ఎట్టివాడు ఇరువదినాలుగువర్షములు జీవించును?

పృష్ఠోదయరాశి జన్మలగ్నమై అష్టమస్థానమున చంద్రుడుండి, యితర గ్రహములన్నియు కేంద్రములయందున్న యెడల నిరువదినాల్గవ సంవత్సరమున నాజాతకుడు మృత్యువాతబడును.

శ్లో॥ లగ్నేపృష్ఠోదయేవాపిఖేచరేకేంద్రవర్మని ।
నిధనస్థేసుధాధామి చతుర్వింశతిమృత్యుభాక్ ॥ -జాతకాలంకారే

అష్టమద్వాదశ స్థానగతుడైన రాహువును చంద్రున సంపూర్ణముగ జూచుచుండి,

క్రూరగ్రహములు శత్రుగ్రహుడు వాంశలయందుండినయెడల నిరువదినాల్గువర్షము లాయుస్సు.

శ్లో॥ ఛిద్రరిఃఫగతం రాహుంచంద్రమాయాదిపశ్యతి ।
శత్రోర్నవాంశకేక్రూరః చతుర్వింశతిమృత్యుదః ॥ -చంద్రికాయాం

ఈచతుర్వింశతి యోగమున జన్మించిన మానవులు కామక్రోధాది అరిషడ్వర్గములకులోబడి, సంపత్తురాజపూజ్యతగలవారై యుందురు.

జన్మలగ్నాధిపతి భాగ్యస్థానమునకు తృతీయస్థానమందుండి, లగ్నాధిపతి క్రూరదృష్టిగలిగి యష్టమమున నున్నయెడల నామానవునకు నిరువదినాల్గవ సంవత్సరములలో నపమృత్యువు వాటిల్లును.

శ్లో॥ రంధ్రేశ్వరేభాగ్య లగ్నాత్రిహోత్థే
లగ్నాధిపే క్రూరదృష్టేஉ ష్టమస్థే ।
జాతశ్చతుర్వింశతివర్ష మాయుః ।
శుభేక్షి తైస్తైరపమృత్యురేవ॥ -కేశవజాతకే

## ఎట్టివాడిరువదియైదు వర్షములు జీవించును?

ఎవనిజాతకమున కేతువు లగ్నమందుండి అంశలో శని క్షేత్రముననుండునో అట్టివాడిరువదియైదవ సంవత్సరమున నెముకలు విరుగుటచే చచ్చును.

మరియు చంద్రుడు నీచాంశయందుండి అష్టమ స్థానముననున్నయెడల క్షయజాడ్యముతో నిరువదియైదవ సంవత్సరమున మరణించును.

శ్లో॥ సౌరాంశేకేతకేతవోయస్య కేతుర్లగ్నేచసంస్థితః ।
అస్థిఘాతాద్భవేన్మృత్యుః పంచవింశతివత్సరే ।
నీచాంశస్థశ్చంద్రోప్యష్టమసంస్థః క్షయూచమరణకరణః ।
కుజమందాభ్యాందృష్టః తస్యాయుః పంచవింశతిః పరమం ॥
-యోగాయుర్దాయే

## ఎట్టివాడిరువదారు సంవత్సరములు జీవించును?

ఆరూఢ జన్మలగ్నములగాని, 6, 7, 8, 12, స్థానములందుగాని చంద్రుడుండి, పాపగ్రహముల దృష్టిగాని సంబంధముగానిపొంది, యున్నయెడల నిరువదారు సంవత్సరమున యమలోకము జెందును. అంతియగాక యీయోగమున జన్మించినవాడు తీక్ష్ణబుద్ధికలవాడును, ధనమాన శౌర్యములు గలవాడును, రాజప్రియుండును ధర్మాత్ముడును నగును.

శ్లో॥ లగ్నేచసప్తమేరంధ్రేచాంత్యేషష్ఠేஉ ష్టమేపివా ।
పాయుక్తేక్షితేచంద్రేషడ్వింశే మృత్యుమాప్నుయాత్ ॥

తీక్ష్ణ బుద్ధిర్ధనీశూరోగోత్రాధీశోనృపప్రియః ।
ధర్మాత్మాసర్వసంపన్నః షడ్వింశేయోగజోనరః ॥ -ఆయుర్భూషణే

దశమస్థానమున నంగారకుండుండి, రాహువు లగ్నమున నుండి, **10, 8, 9,** స్థానములందు గురువుండి, శుక్రుడు, **11, 12** స్థానములందున్న యెడల వజ్రనిపాతయోగమని బుధులు చెప్పుదురు. ఈయోగమున జన్మించినవాడు స్త్రీలోలుడును, ప్రతాపశాలియు, లజ్జలేనివాడును, నగును. అయితే కేతువు బలిష్ఠుడై యుండవలయును.

శ్లో॥ క్షోణీసుతః కర్మగతోవిలగ్నే । చేత్సైంహికేయోనవమేఽష్టమేవా ।
ఖస్థోగురుశ్శుక్రభవ్యయస్థః । జ్యేయోబుధైర్వజ్రనిపాతయోగః ।
వజ్రాఖ్యయోగేతునరః ప్రసూతః ।స్త్రీసక్తచిత్తః పురుషః ప్రతాపీ ।
గణత్రపస్స్యాత్సబలశ్చ కేతుః । షడ్వింశయోగేమునిభిః ప్రదిష్టః ॥
-యోగాయుర్దాయే

## ఎట్టివాడిరువదేడు సంవత్సరములు జీవించును?

ఆరూఢ జన్మలగ్నములకు, **1, 7, 8, 9, 12,** స్థానములయందు చంద్రుడు క్రూరగ్రహయుక్తుడయియున్న యెడల నిరువదేడవ సంవత్సరమున మృతినొందును.

శ్లో॥ లగ్నేచసప్తమేరంధ్రేద్వాదశేనపమేతథా ।
పాపయుక్తోయదాచంద్రః సప్తవింశతిమృత్యుదః ॥

బృహస్పతి తనద్రేక్కాణముననున్నయెడల నిరువ దేడవ సంవత్సరమున మృతి నొందును. లగ్నాష్టమాధిపతులు ఉభయులు అష్ఠమముననున్న యెడలను నిరువదేడు వర్షములే ఆయుస్సు.

శ్లో॥ స్వద్రేక్కాణగతేజీవేతదాయుస్సప్త వింశతిః ।
లగ్నేశశ్చాష్టమేశశ్చద్వావేవాష్టమగౌయదా ।
సప్తవింశతివర్షాణి తదాయుర్భ్రువతేబుధాః ॥ - యోగదీపికాయాం

## ఎట్టివాడిరువదెనిమిది సంవత్సరములు జీవించును

రవిచంద్రరాహువులు లగ్నమును బొందియున్నయెడల నిరువదెనిమిదవ సంవత్సరమున మరణము తప్పదు. అందులో ద్వితీయమున గురువున్న యెడల నిస్సంశయమున మరణము సంభవించును.

శ్లో॥ అష్టావింశతివర్షేమరణం చంద్రార్కరాహులగ్నస్థాః ।
కుర్వంతితదాజాతంజీవేప్యర్థగతేతథానితరాం ॥

మరియు ద్వాదశమున రవికుజులును, లగ్నమున చంద్రశనులునుండి బుధుడులగ్నమును చూచినట్లైన నిరువదెనిమిదవ సంవత్సరమున మారకము గల్గును.

శ్లో॥ ద్వాదశస్థౌరవికుజౌ తనుస్థౌశనిసూర్యజౌ ।
సౌమ్యైనదృశ్యతేలగ్నం హ్యష్టావింశతిమృత్యుదః ॥

## ఎట్టివాడిరువది తొమ్మిది సంవత్సరములు జీవించును

సూర్యుడు దశమముననుండి క్రూరగ్రహముల నన్నింటికి చే జూడఁబడిన యెడల నిరువది తొమ్మిదవ సంవత్సరమున పిడుగుబడి మృతినొందుటయేగాక ఆజాతకుడు ద్రవ్యవంతుడై రాజయోగ ప్రాముఖ్యముఁగల్గి; మానయుక్తుడై ప్రమాదము గలవాడై యుండును.

శ్లో॥ గగనస్థోయదాసూర్యః క్రూరైస్సర్వైర్విలోకితః ।
ఏకోనత్రింశకేవర్షేవజ్రఘా తేనమృత్యుభాక్ ॥
అస్మ యోగేతు యోజాతః ప్రధానోద్రవ్యావా నృపః
మానయుక్తః ప్రమాదీస్యాత్ ఏకోనత్రింశసంజ కే॥

## ఎట్టివాడు ముప్పదిసంవత్సరములు జీవించును

అంగారకుడు జన్మలగ్నముననుండి, శని షష్ఠాష్టమ స్థానములందుండి, శుభ గ్రహదృష్టి యాస్థానములకు లేకయున్న యెడల నాజాతకుడు ముప్పదియవ సంవత్సరమున జ్వరబాధచే మరణించును.

శ్లో॥ భౌమేవిలగ్నేశుభదైరదృష్టే । షష్ఠాష్టమే చార్కసుతేనయుక్తే
సత్రింశకేబ్దే మరణంజ్వరేణ । జాతోజనస్తత్రకిమత్రచిత్రం ॥

మరియు చతుర్థకేంద్రమున గురుశుక్రులుండి రవిచంద్రులు సప్తమ కేంద్రమందుండినయెడల ముప్పది సంవత్సరములు జీవించుటయేగాక ఆజాతకుడు స్వతంత్ర శక్తిగలవాడును రాజప్రియుడును, తీక్ష్ణబుద్ధి గలవాడును, విశేషముగ వ్యయము జేయువాడును, సౌఖ్యయోగము గలవాడును నయియుండి ముప్పదియవ సంవత్సరమున జ్వరబాధ నొందును.

శ్లో॥ గురుశ్చతుర్థేభృగుపుత్రయుక్తే । మిత్రేవిధౌకామగతేయదిస్యాత్
అస్మి యోగేతుయోజాతః స్వతంత్రోనరనాయకః ।
వ్యయశీలోనరోజాతః తీక్ష్ణబుద్ధిః నృపప్రియ ।
సర్వసౌఖ్యయుతోమర్త్యః త్రింశద్వర్షే జ్వరాత్ భయం ॥

బృహస్పతి, ద్వితీయద్వాదశములయందుగాని, సప్తమాష్టములందుగాని ఉండి ఆస్థానము శత్రుక్షేత్రమైయున్న యెడల, నాతనికి ముప్పది సంవత్సరమే ఆయువు.

శ్లో॥ అర్థవ్యయర్ష సంస్థః జీవోప్యరిగేహసంయుక్తః ।
సప్తాష్టమస్థశ్చతదాజాతస్య పరమాయురాత్రింశత్ ॥ - శుక్రమతే

ద్వితీయస్థానమున గురు శుక్రులుండి పంచమమున శని కుజులుండి, చంద్రుడు దుర్బలుడై యున్నయెడల నామానవుడు అల్పాయువు కలవాడగును.

చంద్రలగ్నాష్టమాధిపతులు కేంద్రస్థానమును బొంది అష్టమమున నొకగ్రహమున్న యెడల ముప్పది సంవత్సరములు ఆయువు. ఈయోగమునకు కేంద్రములందు ఇతర శుభగ్రహములు లేకయుండవలెను.

"గురుణాయుక్తశ్శుక్రః । ధనగః పంచమేకుజార్కసుతౌ ।
బలరహితశ్చేచ్చంద్రః । యోగేజాతోల్పజీవితః పురుషః ।
చంద్రలగ్నాష్టమపాః । కేంద్రగతాశ్చాష్టమేగ్రహఃకశ్చిత్
ఆత్రింశాన్మరణంస్యాత్ । నాన్యచ్ఛుభసంయుతేకేంద్రే ॥

మరియు నష్టమాధిపతి, 1, 4, 7, 10 స్థానములందుండి, లగ్నాధిపతి బలహీనుడై, యున్నయెడల ముప్పది సంవత్సరములే ఆయువు. ఆధవా ముప్పది రెండు సంవత్సరము లాయువు. ఇదదియే పరమావధి.

లగ్నము మొదలు 1, 4, 7, 10 స్థానములలో చంద్రుడు మొదలగు గ్రహము లుండి, శుభసమన్వితులై యుండి, అష్టమమున నొక గ్రహమున్న యెడల ముప్పది సంవత్సరములు ఆయువు.

శ్లో॥ అష్టమాధిపతౌ కేంద్రేలగ్నే శేబలవర్జితే ।
త్రింశద్వర్షాణ్యసౌజీవేత్ ద్వాత్రింశత్పరమావధిః ।
లగ్నాచ్చంద్రాదయః కేంద్రే శుభదేన సమన్వితే ।
అష్టమేచేత్ గ్రహఃకశ్చిత్ త్రింశద్వర్షాణిజీవతి ॥

## ఎట్టివాడు ముప్పదొక సంవత్సరములు జీవించును

క్షీణచంద్రుడు, 1, 8, 12 స్థానములలో నొకచోట నుండి, క్రూరగ్రహయుక్తుడై, శుభగ్రహదష్టినొందక యున్న యెడల ముప్పదొక సంవత్సరమున మరణించును. అంతియగాక ఈయోగమున జన్మించిన మానవుఁడు, మిక్కిలి బలశాలియు, ఈర్ష్యాన్వితుడును, మహిమతోగూడిన వాడును నయి యుండును.

శ్లో॥ క్షీణశ్శశీవ్యయగతశ్శుభదై రదృష్టో ।
మూర్త్యష్టమేయదిభవేత్ ఖలఖస్త్రటయుక్తః
ఈర్ష్యాన్వితోతిబలవా మహిమాదియుక్తః ।
సంపద్య తేమునివరేణస ఏకత్రింశత్ ॥

ఎవనిజాతకమున లగ్నము క్రూరగ్రహమధ్యమై, అందు సూర్యుడున్న యెడల నాజాతకుడు యోగియై యుండని లేక సామాన్యమానవుఁడై యుండని ముప్పదొక సంవత్సరమున మరణము తప్పదు.

శ్లో॥ జాతకే(క్రూరయోర్మధ్యేలగ్నగోఽ ర్కోయధాతదా
ఏక(త్రింశన్మితాయుస్స్యాత్ ఏతస్మి యోగినాంన్నృణాం ॥

## ఎట్టివాడు ముప్పది రెండుసంవత్సరములు జీవించును

ఎవనిజాతకమున రాహువు జన్మలగ్నమునుబొంది, చంద్రుడు కేంద్రస్థాన గతుడై యుండునో ఆజాతకుడు ముప్పది రెండవ సంవత్సరమున యమాలయముఁ జెందును.

అష్టమాధిపతి కేంద్రమందుండి ఆరూఢజన్మలగ్నాధిపతులు బలవర్జితులై, క్రూర గ్రహదృష్టిగాని సంబంధముగాని పొందియున్న యెడల ముప్పది రెండు సంవత్సరములే ఆయుస్సు.

శ్లో॥ లగ్న సంస్థోయదారాహుః కేంద్రస్థోయదిచంద్రమాః ।
ద్వాత్రింశతి గతేవర్షేమరణం తత్ర నిర్దిశేత్ ।
అష్టమాధిపతిః కేంద్రేలగ్నేశోబలవర్జితః ।
పాపదృష్టోథయుక్తో వా ద్వాత్రింశన్మృత్యుమాప్నుయాత్ ॥

మరియు చంద్రుడు లగ్నమందుండి సూర్యుడేకాదశస్థానమున నుండి, శనైశ్చరుడు ద్వాదశముననుండి, క్రూరగ్రహసంబంధముఁగల్గి, శుభగ్రహదృష్టి, లేకయున్నయెడల నాజాతకుడు ముప్పదిరెండవ సంవత్సరమున మృతినొందుటయేగాక ఈయోగమున జన్మించినవాడు, మహాప్రసిద్ధుఁడును, గుణవంతుడును సౌఖ్యము గల్గువాడును, కులదీపకుడును నయియుండును.

శ్లో॥ విధావిలగ్నేమిహి రేత్వయస్తే । శనైశ్చరేద్వాదశరాశిసంస్థే ।
పాపై ర్యుతస్సౌమ్యఖగైరదృష్టో । ద్వాత్రింశయోగో మునిభిః ప్రదిష్టః ।
అస్మి యోగే నరోజాతః విఖ్యాతో గుణవా సుఖీ ।
కులముఖ్యః ప్రపంచీస్యాత్ ద్వాత్రింశద్యగజోహిసః ॥

చంద్రుడాపోక్లిమస్థానమునుఁబొంది, లగ్నాధిపతి బలరహితుడై చంద్రునిజేరక పాపగ్రహదృష్టి గలిగియున్న యెడల నా మనుష్యుఁడు ముప్పదిరెండు సంవత్సరములు జీవించును.

శ్లో॥ ఆపోక్లిమగతే చంద్రే లగ్నే శేవాపినిర్గతే ।
నిర్బలేపాప సంధృష్టేద్వాత్రింశద్వర్ష జీవితః ॥

ఇంతటితో నల్పాయుర్దాయ ప్రకరణము ముగిసెను. ఈ యల్పాయుర్దాయ ప్రకరణమున జెప్పబడిన యోగములకన్నిటికిని జాతకములయందు బాలారిష్టములు పట్టియుండవలెను. మరియు మధ్యమదీర్ఘాయుర్యోగములు లేకయుండవలెను. ఒకప్పుడు దీర్ఘాయుర్యోగములున్నచో నల్పాయుర్దాయ యోగములు పనిచేయజాలవు. గ్రంథమునందయు క్రోడీకరించి ఫలములజెప్పఁబూన వలయును.

శ్రీః

# ఆయుర్దాయ నిర్ణయం

## మధ్యమాయుర్దాయ ప్రకరణము

అల్పాయుర్దాయమును విమర్శించిన పిమ్మట మధ్యమాయుర్దాయమును విమర్శింపవలయును. ఈమధ్యమాయుర్దాయము ముప్పది రెండు సంవత్సరములకు పైన డెబ్బది సంవత్సరములకు లోపలగనుండును. కొందఱు అరువది సంవత్సరముల పర్యంతమే యనియు జెప్పుదురు.

బాలారిష్ట అల్పాయుర్దాయాది యోగములు లేక దీర్ఘాయుర్యోగములును లేక ఉండు జాతకములకే మధ్యమాయుర్దాయము పట్టును. మరియు నల్పాయుర్దాయ యోగములును, దీర్ఘాయుర్యోగములునుగలిసియుండు జాతకములకు కూడ మధ్య మాయుర్యోగము పట్టును. అల్ప మధ్యమ దీర్ఘాయుర్యోగములు మూడును గలసి మిశ్రమముగా నుండు జాతకములకు నాయువు నిర్ణయింపవలసి వచ్చినప్పుడు, పై మూడింటిలోనే యోగము ప్రబలముగ నుండునో అట్టియోగము ననుసరించి ఆయువుకలుగునని చెప్పవలెను.

ఎన్ని అల్పాయుర్దాయ యోగములున్నను, ప్రబలమగు మధ్యమాయుర్దాయ యోగమొక్కటియున్న యెడల, నాజాతకమునకు మధ్యమాయువు పట్టునేకాని అల్పాయు వెంతమాత్రము కలుగదు. కావున బలాబలముల నిర్ణయించి చెప్పిన యెడల ననుభవమునకు సరిగవచ్చుటలో నేమాత్రము సంశయముండదు.

### మధ్యమాయుర్నక్షత్రములు

1. పునర్వసు 1, 2, 3
2. హస్త
3. ధనిష్ట 3, 4
4. పూర్వాభాద్ర0

ఈ నక్షత్రములలో జన్మించిన వారికి, దీర్ఘాయు ర్యోగములు లేనప్పుడు మధ్యమాయువే పట్టును.

### మధ్యమాయార్దాయయోగములు

1. మేషము జన్మలగ్నమగుట
2. మేషమునగాని తులయందుగాని రవియుండుట
3. లగ్నాధిపతి లగ్నమున నుండుట

4. లగ్నాధిపతి లగ్నమును సప్తమదృష్టితో జూచుట
5. గురుశుక్రులు సమసప్తకములో నుండుట
6. గురుబుధులు సమసప్తకములలో నుండుట
7. తులారాశియందు, రవి, కుజ, బుధ, రాహువులలో నొకడుండుట
8. అష్టమాధిపతి అష్టమమును జూచుట
9. అష్టమాధిపతి అష్టమమందుండుట

ఈపై యోగములకు బాలారిష్టాల్పాయుర్యోగములు పట్టకయుండి, దీర్ఘాయుర్యోగములుగూడ లేకయుండవలయును.

(వీనిలోగొన్ని ఆయుర్దాయదీపికనుండి గ్రహింపబడినవి)

## గ్రంథాంతరమధ్యమాయుర్యోగములు

ఎవని జాతకచక్రమున బాలారిష్టాది దుర్యోగములుండి, చంద్రుఁడును, లగ్నాధిపతియును బలిష్ఠుడై యుందురో, అట్టి జాతకుడు మధ్యమాయువుగలవాడఁగును.

శ్లో॥ బాలారిష్టేచ దుర్యోగేలగ్నేశో యదిచంద్రమాః ।
బలాధికోభవతిచేత్ జాతోమధ్యాయురుచ్యతే ॥ - **భావచంద్రికాయాం**

మరియు, లగ్నచంద్రశనులుండు రాసుల కష్టమాధిపతులు బలిష్ఠులై, లగ్నచంద్రశనులుండు రాశ్యధిపతులు, చరరాశ్యంశలను బొందిన దీర్ఘాయువనియు; ద్విస్వభావరాశ్యంశల బొందిన మధ్యమాయువనియు, స్థిరరాశ్యంశ్యల బొందిన నల్పాయువనియు జెప్పబడినది.

శ్లో॥ లగ్నాచంద్రాచ్చమందాచ్చరంధ్రేశాబలసంయుతాః ।
మందేందులగ్న పాశ్చైవ యదిస్యుశ్చరభాంశగాః ।
దీర్ఘాయుర్జాతకోభూయాదుభయస్మి స్తుమధ్యమః ।
స్థిరభాంశేతథాల్పాయురాయుస్థానాధిపోయది ॥

మరియు, తృతీయాష్టమాధిపతులు, కేంద్రముల యందుండిన యెడల మధ్యమాయువు నిత్తురు. తృతీయాధిపతి ఉచ్చం గతుడైన యెడల నరువది సంవత్సరము లాయువు నిచ్చును.

శ్లో॥ కేంద్రస్థే సహజాధిపేష్టమపతౌ మధ్యాయుషో నిశ్చయః ।
తుంగస్థే సహజేశ్వరే నిగదితష్టష్ట్యబ్దజీవీనరః ॥ - **గోపాలరత్నాకరే**

బుధ గురు శుక్రులు బలిష్ఠులై, 2, 3, 11, స్థానములయందుండిన మధ్యమాయువు నిత్తురని గర్గవచనము చెప్పుచున్నది.

శ్లో॥ శుక్రేజ్యేందుసుతా స్తృతీయభవనేలాభే చ విత్తాలయే ।
వీర్యాఢ్యాయది మధ్యమాయురుదితం జాతస్య గర్గాదిభిః ॥ - గర్గః

శని నవమ మిత్ర క్షేత్రమందుండి, గురువీక్షితుండైనను, తృతీయాష్టమాధిపతులు లగ్నమందుండి నవమాధిప వీక్షితులైనను, లగ్నాధిపతి భాగ్యమందును, పంచమాధిపతి లగ్నమందును, ఉండినను, చంద్రుడు బలవంతుడై యుండి, రాజ్య పంచమాధిపతులు క్రమముగా పంచమ భాగ్యములందుండినను, మధ్యమాయుర్యోగ మనియే చెప్పఁబడుచున్నది.

శ్లో॥ మందే భాగ్యగతే చ మిత్రభవనే జీవేక్షితె మధ్యమం ।
లగ్నస్థే సహజాధిపేష్టమపతౌ భాగ్యేశదృష్టేపివా ।
ధర్మే లగ్నపతౌతనౌసుతపతౌ చాయుస్తథామధ్యమం ।
రాజ్యే శేసుతగే నిశాకరబలే భాగ్యే సుతేశేభవేత్ ॥ - గోపాలీయే

మరియు, సూర్యునకు, లగ్నాధిపతి శత్రువయ్యేనేని అల్పాయువనియు, సముడయ్యేనేని మధ్యామాయువనియు, మిత్రుఁడయ్యేనేని పూర్ణాయువనియు జెప్పఁబడినది.

శ్లో॥ అల్పాయుర్దిననాథస్య శత్రౌ లగ్నాధిపే సతి ।
సమేతుమధ్యమాయుస్స్యాత్ మిత్రౌ దీర్ఘాయురాదిశేత్ ॥ - చింతామణౌ

జన్మలగ్నాధిపతి బలహీను డగుచుండగా, బృహస్పతి కేంద్రత్రికోణ గతుఁడైనపుడు, షష్ఠాష్టమ ద్వాదశమములందు పాపగ్రహముండెనేని మధ్యమాయువు కలుగును.

శ్లో॥ బలహీనే విలగ్నే శే జీవే కేంద్రత్రికోణగే ।
షష్ఠాష్టమవ్యయే పాపే మధ్యమాయురుదాహృతం ॥ - జాతకానుభవసారే

మరియు, శుభగ్రహములు కేంద్రకోణములను బొందియుండగా, శనైశ్చరుడు బలిష్ఠుడై యుండెనేని షష్ఠాష్టముల యందు పాపగ్రహమున్న యెడల మధ్యమాయువు నిచ్చును.

శ్లో॥ శుభాః కేంద్రత్రికోణస్థాః శనౌ బలసమన్వితే ।
షష్ఠేవాప్యష్టమే పాపే మధ్యమాయురుదాహృతం ॥
- సర్వార్థచింతామణౌ

మరియు, నవమాధిపతిలగ్నాధిపతిచే జూడఁబడినను, కూడినను, పంచమాదిపతిని గురుడు చూచినను, దశమాధిపతి ఉచ్చయందుగాని, కేంద్రమందుగాని ఉన్నను, దశమస్థానము శుభులతో గలసినను, దశమాధిపతి పంచమాధిపతితతో గలసినను, చూడఁబడినను, శని, లాభమగు మిత్రక్షేత్ర మందున్నను, అష్టమాధిపతి కేంద్రమునందున్నను, మధ్యమాయుర్దాయము గలుగును.

శ్లో॥ భాగ్యేశే తనునామ కేక్షితయుతేజీవేక్షి తేపుత్రపే ।
కర్మేశేయది తుంగకేంద్రభవనే మానేశుభె వాన్వితే ।

మానేశేసుతనాథవీక్షితయుతే లాభే శనౌ మిత్రగే ।
రంధ్రేశేపిచ కేంద్రగేజనిమతాం మధ్యాయురుక్తంబుధైః ॥

- జాతకానుభవసారే

లగ్నము చర్నమై చంద్రుడు చరరాశియందున్న యెడల పూర్ణాయుర్దాయము కల్గుననియు, లగ్నము స్థిరమై, చంద్రుడు స్థిరరాశియందున్న యెడల మధ్యమాయుర్దాయము కలుగుననియు, లగ్నము ద్విస్వభావమై చంద్రుడు ద్విస్వభావరాశి యందున్నయెడల నల్పాయుర్దాయము గల్గుననియుజెప్పుదురు.

శ్లో॥ చరే లగ్నే చరే చంద్రే పూర్ణమాయుర్వినిర్దిశేత్ ।
స్థిరే లగ్నే స్థిరే చంద్రే మధ్యమాయుర్వినిర్దిశేత్
సమే లగ్నే సమే చంద్రే హ్యల్పమాయుర్వినిర్దిశేత్
ఏవం చంద్రబలం జ్ఞేయం రంధ్రేనాపి యుతం భవేత్ ॥

-అనుభవసారే

ఇంక క్రమముగ మధ్యమాయుర్దాయసంవత్సరముల ఆయుర్దాయమును దెల్పు యోగములు వ్రాయంబడును. ఈ ప్రకరణమున ముప్పదిమూడు సంవత్సరములు మొదలు డెబ్బది సంవత్సరముల పర్యంతము, యోగములు వ్రాయంబడును.

## ఎట్టివాడు ముప్పదిమూడు వర్షములు జీవించును

జన్మకాలమున రాహువు చతుర్థమునను, అంగారకుడు సప్తమమునను, చంద్రుడు లగ్నమునను ఉండి, చంద్రలగ్నము పాపమధ్యగతమై యున్నయెడల జాతకుడు ముప్పదిమూడు వర్షములు జీవించును.

శ్లో॥ తమశ్చతుర్థేమదనేచభౌమే । విధుర్విలగ్నేయదిజన్మకాలే ।
పాపస్యమధ్యోపగతశ్శశాంకః । జ్ఞేయంత్రయస్త్రింశదితీహయోగః ॥

## ఎట్టివాడు ముప్పదినాల్గు వర్షములు జీవించును

జన్మలగ్నమునకు చతుర్థమున చంద్రుడును, పంచమమున పాపగ్రహమును, నున్నయెడల రోగాదులచే ముప్పదినాల్గవ వర్షమున మరణించునని మునుల యాశయము.

శ్లో॥ చంద్రేచతుర్థేకుశలేచపాపే స్థితేచతస్మాన్మరణం నరాణాం ।
యుగత్రిసంఖ్యే మరణం భవేచ్చేత్ । రోగాదితోదో మునినా ప్రదిష్టం ॥

మరియు ప్రసవకాలమున నంగారకుడు వృషభముననుండి జన్మలగ్నమునకు తృతీయమున గురువును, షష్ఠస్థానమున బుధుడును, సప్తమమున శుక్రుడును, నున్నయెడల కాలదండయోగమని చెప్పంబడును. ఈయోగమున జన్మించినవాం

డు జ్ఞాతులచే నవమానింపబడి, మూగవాడై యుండి ముప్పదినాల్గు సంవత్సరములు మాత్రము జీవించియుండును.

శ్లో॥ భౌమేవృషే దేవగురు స్తృతీయే। బుధోహిషష్ఠేచ భృగు స్స్మరస్థః।
స్యాత్కాలదండోహ్యాయమేవయోగః। ప్రసూతికాలేమునిభిః ప్రతదిష్టః।
కాలదండేనరోజాతోజ్ఞాతిభిస్తుతిరస్కృతః।
మూకోవామూకతాయాంచ చతుస్త్రింశచ్ఛజీవతి॥

## ఎట్టివాడుముప్పదియైదువర్షములు జీవించును?

అంగారకుడు, **8, 12,** స్థానములలో నొకచోట తనకునీచమైనరాశి యందుండి, రాహువు జన్మలగ్నమునకు పంచమస్థానమందుండి యున్నయెడల ముప్పదియైదు వర్షములే ఆయువు.

మరియు సూర్యుడు తనకు శత్రుక్షేత్రమగు ద్వితీయస్థానమందుండి, అంగారకుడు, **8, 12,** స్థానములలో నొకచోటనున్న యెడలను, ముప్పదియైదే సంవత్సరములు జీవించును.

శ్లో॥ నీచరాశౌధరాసూనుః నిధనేద్వాదశేపివా।
తమః పంచమగేలగ్నాత్ పంచత్రింశన్నజీవతి।
శత్రురాశిగతేమిత్రేద్రవ్యస్థానేవ్యవస్థితే।
రంధ్రద్వాదశగేభౌమే పంచత్రింశన్మితే మృతిః॥

## ఎట్టివాడు ముప్పదియారు వర్షములు జీవించును?

ఒక నక్షత్రమందుగాని యొకరాశియందుగాని అయిదుగ్రహములుండి, సూర్యునితో గలసి యున్నయెడల నాజాతకుడు ముప్పదియారువర్షములు జీవించును.

మరియు **1, 10, 12,** స్థానములలో నొకటైన పాపగ్రహము లేకున్నయెడల యమయోగమనబడును. ఈయోగమునజన్మించినవాడు ముప్పదియారవ సంవత్సరమున మారకముననుభవించును.

శ్లో॥ ఏకరాశౌచనక్షత్రే గ్రహాః పంచయుతాస్తథా।
ఆదిత్యపథగాయత్రష త్రింశచ్చసజీవతి।
లగ్నేవ్యయేధకర్మస్థః యదిపాపగ్రహోనచేత్।
యమసంజ్ఞోభవే ద్యోగః షట్త్రింశేమారకస్స్మృతః॥

గురు శుక్రులు, **4, 7, 10** స్థానములలో నొకచోట నుండి పాపగ్రహయుతుడైన లగ్నాధిపతి, **3, 6, 9, 12** స్థానములలోనుండి, సంధ్యాకాలమున జన్మించిన యెడల నాజాతకుడుముప్పదారు సంవత్సరములు జీవించును.

మరియు పాపగ్రహమధ్య గతమైనదియు, శత్రుక్షేత్రమైనదియునగు జన్మలగ్నమున సూర్యుడున్నయెడల రోగాద్యుపద్రవముచే ముప్పదారవ సంవత్సరమున మరణించును.

శ్లో॥ గురుశుక్రౌచకేంద్ర స్థౌ లగ్నేశే పాపసంయుతే ।
అపోక్లిమస్థే సంధ్యాయాంజాతస్యాయూరవిత్రయం ।
పాపమధ్యగతే సూర్యేలగ్నస్థే శత్రువేశ్మని ।
జాతస్య రోగపీడాతః పరమయూరవిత్రయం ॥ -శుక్రమతే

## ఎట్టివాడు ముప్పదియేడువర్షములు జీవించును

చంద్రుడు పాపగ్రహమధ్యగతుడై, అంగారకుడు సప్తమస్థానమందుండి, యున్నయెడల కాలదండమనెడు యోగమని చెప్పఁబడును. ఈయోగమున జన్మించినవాడు శాంతుడును దాంతుడును, రాజతుల్యుడును, ధనపుత్రభాగ్య సంపన్నుడును, దానశీలుడును, సత్యవాక్కు గలవాడును నగుటయెగాక ముప్పది యేడవసంవత్సరమున మృత్యుదేవతనోటబడును.

శ్లో॥ పాపాంతరగతే చంద్రే సప్తమే ధరణీసుతే ।
కాలదండో భవేద్యోగః సప్తత్రింశతి మృత్యుదః ।
దాంతశ్శాంతస్స విజ్ఞేయః ప్రయాణే నృపతేస్సమః ।
పుత్రవాన్ ధనసంపన్నః దాతాసత్యపరస్సదా ॥

## ఎట్టివాడు ముప్పదెనిమిది వర్షములు జీవించును

జన్మలగ్నమునకు, 6, 8, 10 స్థానములు క్రూరగ్రహయుక్తములై, సప్తమున సూర్యదున్న యెడలనాజాతకడు ముప్పదెనిమిదవ సంవత్సరమున అగ్ని బాధచే మృత్యువు వాతఁబడును.

శ్లో॥ నిధనేషడ్దశక్రూరే సప్తమేయది భాస్కరః ।
అష్టత్రింశన్మితే వర్షేవహ్నిఘాతేన మృత్యుదః ॥

మరియు నంగారకుఁడు కర్మస్థానము (10-వ స్థానము) నుబొంది, రాహువు 1, 8, 9, స్థానములలో నొకచోటనుండి గురువు షష్టస్థానమందుండి, వ్యయస్థానమున శుక్రుడున్న యెడల వజ్రనిపాతయోగమనబడును. ఈయోగమునబుట్టిన నరుడు స్త్రీ లోలుడును, ప్రతాపశాలియు, లజ్జలేనివాడును, కులమునకు హానిగలుగఁజేయువాడును, నగుటయెగాక ముప్పదెనిమిదవ సంవత్సరమున శస్త్రబాధచే మృతినొందును.

శ్లో॥ క్షోణీసుతః కర్మగతోవిలగ్నే । చేత్సైంహి కేయో నవమేష్ట మేవా ।
షష్ఠే గురుశ్చాథ భృగువ్యయస్థః । జ్ఞేయోబుధైర్వజ్రనిపాతయోగః ॥

వజ్రాఖ్య యోగేతునరః ప్రసూతః । స్త్రీసక్తచిత్తః పురుషః ప్రతాపీ ।
గతత్రపస్స్యాత్సకులస్య కేతుః । అష్టత్రిసంఖ్యేమరణం శస్త్రాత్ ॥

## ఎట్టివాడు ముప్పది తొమ్మిది వర్షములు జీవించును

సూర్యుడు రాహుసమేతుడై యుండి, సర్వపాపగ్రహములచేఁజూడబడినయెడల, విషశస్త్ర అగ్నిభయములలో నొక దానిచేత ముప్పది తొమ్మిదవ సంవత్సరమున నాజాతకుండు మరణించుటయెగాక, నిర్భయుండును, మాంస విక్రయము జేయువాడును, దానశీలుడును, సుఖవంతుడును నుత్తముడును నయియుండును.

శ్లో॥ రవిణాసంయుతో రాహుఃసర్వపాపైః ప్రదృశ్యతే ।
విషశస్త్రాగ్నిభిర్నాశః నవరామసమేబ్దకే ।
అస్మిన్యోగేతు సంజాతః నిర్భయోమాంస విక్రయీ ।
దాతాసౌఖ్యయతో ధీమాన్భాజాయతే మానవోత్తమః ॥

## ఎట్టివాడు నలువది వర్షములు జీవించును?

చంద్రుడు కేంద్రస్థానమును బొంది, అష్టమస్తానము గ్రహవర్జితమై, యున్నయెడల ముప్పది సంవత్సరములాయువు: ఆచంద్రలగ్నాష్టమస్థానములకు శుభగ్రహదృష్టి గల్గియున్నయెడల నలువది సంవత్సరములు జీవించును.

మరియు, **3, 11,** స్థానములందు, గురువును, **5, 9,** స్థానములలో శుక్రుడును, నున్నయెడల నెనుబదిసంవత్సరము లాయుస్సు. ఆగురుశుక్రులకు పాపగ్రహ వీక్షణముగల్గియున్ననందులో సగమాయువు హరించును. అనగా నలువది సంవత్సరములాయుస్సు.

శ్లో॥ సోమఃకేంద్రముపేతో గ్రహహీనేనిధనరాశౌచ ।
త్రింశద్వర్షాన్యాయుశ్చత్వారిం శచ్ఛుభేక్షితఃకుర్యాత్ ।
తృతీయైకాదశేజీవః నవమే పంచమేభృగుః ।
తదావర్షాణ్యశీతిశ్చతదర్ధం పాపవీక్షి తే ॥

మరియు నారూఢ జన్మలగ్నములకు నంగారకుడు ద్వితీయమందును; శుక్రుడు సప్తమముననను; నున్నయెడల కాలాగ్ని యోగమనిపేరు. ఈయోగము అరిష్ట ప్రదము ఇందు జన్మించిన మానవుడు ధనవ్యయముులచే శోకాకుల చిత్తుడై, భార్యాపుత్రవివర్జితుడై; నేత్రహీనుడయి నలువదవ సంవత్సరము స్త్రీ మూలకముగా మరణము నొందును.

శ్లో॥ కుజేద్వితీయేస్తగతేచకావ్యే । కాలాగ్ని యోగః సచనాశహేతుః ।
యదీహయోగే మనుజః ప్రసూతః । వ్యయేన శోకాకుల సాంసులస్స్యాత్ ।
నిర్ధనోహీననయః భార్యాపుత్ర వివర్జితః ॥
ఛత్వారింశత్తమే వర్షే మరణం స్త్రీకృతంభవేత్ ॥

మరియు, జన్మలగ్నము స్థిరరాశియై అందు అష్టమాధిపతి యున్నయెడల నాతడు నలువదవ సంవత్సరమున మరణించును.

బుధుడు స్థానాధిషడ్బల యుక్తుడయి 1, 4, 7, 10, స్థానములలో నొకచోటనుండి శుభగ్రహదృష్టినొంది; అష్టమ స్థానము గ్రహశూన్యమై యున్నయెడల నతడు నలువదవసంవత్సరమున మృతినొందును.

శ్లో॥ అష్టమాధిపతిర్లగ్నే స్థిరరాశౌచజాయతే ।
నుస్తుతస్యతుచత్యారింశాబ్దేతు మరణంధృవం ।
బుధేతిబలసంయుక్తే కేంద్రస్థేచశుభేక్షితే ।
ఖేటహీనంయదారంధ్ర: చత్వారింశత్స జీవతి ॥ -శుక్రమతే

## ఎట్టివాడు నలువదొక సంవత్సరములు జీవించును

లగ్నమునందును ద్వాదశమునందును, పాపగ్రహములుండి, పాపగ్రహమధ్యగతమగు జన్మలగ్నమై యున్నయెడల నయ్యది సృగాలశ్వాస యోగమని ఋషులు చెప్పుచున్నారు. ఈ యోగమునజన్మించివాడు నలువదొకటవ సంవత్సరమున యమలోకముఁ జెందును.

శ్లో॥ లగ్నేచద్వాదశేపాపే పాపమధ్యేవిలగ్నతః ।
సృగాలశ్వాస యోగోయం ఇందువేదేమృతి ప్రదః ॥

## ఎట్టివాడు నలువదిరెండు వర్షములు జీవించును

జన్మలగ్నమున క్షీణచంద్రుఁడును, 1, 4, 7, 8, 10, స్థానములలో పాపగ్రహము లును, నున్నయెడల నలువదిరెండవ సంవత్సరమున మృతినొందును.

శ్లో॥ క్షీణేశశినివిలగ్నే పాపైః కేంద్రేషుమృత్యుసంస్థైర్వా ।
భవతివిపత్తిరవశ్యం ద్విచత్వారింశత్తమేవర్షే ॥

మరియు రాహువు సింహాంశమును బొంది, చంద్రునకు పాపగ్రహ వీక్షణముగల్గి, కేంద్రస్థానములు శుభగ్రహ రహితములై యున్నయెడల నలువది రెండవ వర్షముననే మరణము.

శ్లో॥ సింహాంశకగతోరాహుః చంద్రఃపాపేన వీక్షితః ।
శుభహీనం యథాకేంద్రం ద్విచత్వారింశజీవితః ॥

మరియు పై యోగమున జన్మించినవాడు సుఖవంతుఁడును, సౌందర్యము గలవాడును; గౌరవర్ణముగలవాడును, సాత్వికుడును, వేదములజదివినవాడును, దానశీలుడును, వైరాగ్యము కలిగినవాడును నగును, ఇందుకు ప్రమాణము,

శ్లో॥ ససుఖీసుందరోగౌరః సాత్వికోవేద విక్రమీ ॥
దానీచసువిరక్తోవైద్విచత్వారింశయోగజః ॥

## ఎట్టివాడు నలువదిమూడు వర్షములు జీవించును?

జన్మలగ్నమున సూర్యడును అష్టమమునగురువును, తులావృశ్చికరాసులలో శుక్రుదును నున్నయెడల నలువదిమూడవ సంవత్సరమున మృతినొందును. శుక్రుడు సమీపించి యుండవలెను.

శ్లో॥ రవౌలగ్నేష్టమేజీవేతులావృశ్చికయోర్భృగుః ।
త్రిచత్వారింశకే మృత్యుః భృగుస్తస్యనదూరతః ॥

## ఎట్టివాడు నలువది నాలుగు వర్షములు జీవించును

8, 12 స్థానములలో నొకచోట గురువును, 12వ స్థానమున సూర్యుడును, తనుస్థానమున చంద్రుడును నున్నయెడల నలువదినాల్గవ సంవత్సరమున మృతినొందును.

మరియు నీయోగమున జన్మించినమనుష్యుడు క్రూరుడును, దీర్ఘదంతములు గలవాడును, విశాలమైన ముఖము గలవాడును, కావ్యకర్తయు, సత్యశీలుడును, ప్రతాపశాలియు, పుత్రమిత్రకళత్ర సౌఖ్యయుతుడును, సుఖసంచారశీలుడును, నగును.

శ్లో॥ ద్వాద శేరంధ్రగేజీవేద్వాదశస్థేదివాకరే ।
తనుస్థానగతే చంద్రే చత్వారింశచ్చతుర్యుతః ।
తీక్ష్ణస్థూలరదోవిశాల వదనో మజ్జాధికః కావ్యకృత్ ।
యుక్తస్సత్యయుతః ప్రతాపసహితః సద్బుద్ధిమర్త్యోభవేత్ ।
భార్యాపుత్రయుతోతిసౌఖ్యనిరతః భూపః పరిజ్ఞాయతే ।
యత్రక్వాపి విహారభేదచతురః యోగోవదేదేవసః ॥

మరియు నష్టమాధిపతి కేంద్రమందును, అంగారకుడు లగ్నమందును, ఉండి, రవిస్థితరాశినుండి, 3, 6, స్థానములలో నొకస్థానము లగ్నమయి, ఉన్నయెడల నలువదినాల్గు సంవత్సరములు జీవించును.

శ్లో॥ అష్టమాధిపతౌ కేంద్రేభౌమేలగ్నం సమాశ్రితే ।
ఆర్కాత్కుజస్త్రిషష్ఠస్థః జీవేద్రుద్రచతుర్గుణం ॥ -శుక్రమతే

## ఎట్టివాడు నలువదైదు వర్షములు జీవించును?

రవిక్షేత్రమునగాని, రవిస్థితరాశినిగాని జన్మలగ్నమునకు, 8, 12, స్థానములలో నొకచోటగాని కుజశనులున్నయెడల నలువదైదవ వర్షమున మరణించునని మునులు చెప్పిరి.

మరియు నీయోగమున జన్మించినవాఁడు దారిద్ర్యమునను భవించువాఁడును, సదారోగియు, నిత్యము స్త్రీలకు దీనుడై మహాకాముకుడై యుండును.

శ్లో॥ సూర్యోదయేఽ ష్టమేవాపిద్వాదశేకుజసూర్యజౌ ।
పంచవేదాత్మ కేవర్షే మరణం మునిభిస్స్మృతం ।
అస్మిన్ యోగేనరోజాతః దరిద్రో రోగవాన్భవేత్ ।
స్త్రీదీనకాముకోనిత్యం పంచవేదాబ్ద యోగజః ॥

## ఎట్టివాడు నలువదారు వర్షములు జీవించును?

ఆరూఢజన్మలగ్నములలో నొకచోట శనియును, నష్టమ స్థానమున నంగారకుడును, వ్యయస్థానమున చంద్రుడునుఉండి కేతువు క్రూరగ్రహములతో చేరిన యెడల నలువదారవ సంవత్సరమున మృతినొందును.

శ్లో॥ మందేలగ్నేష్టమేభౌమే ద్వాదశేయదిచంద్రమాః ।
కేతుస్థానగతేక్రూరే షట్చత్వారింశజీవనం ॥

మరియు జన్మలగ్నమునకు కేంద్రస్థానమున అనగా 1, 4, 7, 10 స్థానములలో నొకచోట గురువుండి, ఆ గురువు 1, 3, 4, 7, 10, 11 స్థానములలో నొకచోటనుండు శుక్రుని చూచుచుండి, సకలపాపగ్రహములు, 7, 8 స్థానములలో నున్న యెడల క్రవ్యాదయోగమనబడును. ఈ యోగమున జన్మించిన జాతకుడు స్త్రీల ద్వేషించువాడును, దీనుడును, పాపిష్ఠుఁడును, దుష్కార్యములు జేయువాడును, దరిద్రుడును, భార్యాహీనుడును అగును. అట్లుండి, నలువదారవ సంవత్సరమున లోకాంతరగతుడగును.

శ్లో॥ లగ్నాద్గురుః కేంద్రగత స్తుపశ్యేత్ । త్రిలాభకేంద్రోపగతంసితంతు ।
సప్తాష్టగైశ్చ వఖగైశ్చ పాపైః । క్రవ్యాదయోగేజనితో మనుష్యః ॥
స్త్రీ ద్వేషీదీనవదనః పాపభాక్కిల్బిషీనరః ।
మృతభార్యోనరోనాఢ్యః షట్చత్వారింశయోగజః ॥

## ఎట్టివాడు నలువదేడు వర్షములు జీవించును

ఆరూఢజన్మలగ్నములకు 1, 4, 7, 10 స్థానములలో సకల పాపగ్రహములుండి చంద్రుడు పాపగ్రహమధ్యస్థుడై కాని, పాపగ్రహయుక్తుడై కాని, యున్న యెడల నలువదేడవ సంవత్సరమున మహిషమువలన మరణము సంభవించును.

మరియు నీయోగమున జన్మించిన జాతకుడు వాగ్ధోరణి గలవాడును, ధన సుఖములు గలవాడును, హాస్యప్రియుఁడును పుత్రవంతుడును, అయియుండును.

శ్లో॥ సర్వైః కేంద్రగతైః పాపైః పాపయుగ్యది చంద్రమాః ।
చత్వారింశత్సప్త మేబ్దేమరణం మహిషాద్భవేత్ ।

ప్రవక్తాధనవా శ్రేష్ఠః సదాహాస్యరతస్సుఖి ।
పుత్రవాన్ భూతిసంపన్నః తత్రజాతో నరోభవేత్ ॥

## ఎట్టివాడు నలువదెనిమిది వర్షములు జీవించును?

నాల్గు గ్రహములకు పైన నొకరాశియందు గ్రహములుండి, అష్టమమునను, గొన్ని గ్రహములుండి, శని దృష్టింగల్గిన యెడలను, రవికుజబుధశుక్రులు, ఏకరాశియందున్నను, ప్రవ్రజ్యానామ యోగమనబడును.

ఈయోగమున జన్మించిన జాతకుండు, స్వకార్య శూరుడును, స్వతంత్రశక్తి కలవాడును, కృపణుడును, బుద్ధిబలము గలవాడును, అగును. మరియు, క్షణకాల కోపము, క్షణకాల రోషము గలిగి, అల్పసంతానముగల్గి అన్నవస్త్రములకు లోపము లేకయుండును. రవికుజబుధ శుక్రు లేకరాశిగతులైన భార్యా వియోగ దుఃఖము ననుభవించువాడును, రాజ్యాంగనీతి దెలిసిన వాడును, నయియుండును. అంతియగాక నలువదెనిమిదవ సంవత్సరములో మరణము సంభవించును.

శ్లో॥ చతురాదిభిరేకస్థై ర్నిధనేచగ్రహోయది ।
ప్రవ్రజ్యానామసాజ్ఞేయాయదిసౌరిసమీక్షితా ।
స్వతంత్రశ్చ ప్రపంచీచ స్వకార్యనిరతస్సదా ।
కృపణోబహుబుద్ధిశ్చ ప్రవ్రజ్యాయోగజోనరః ॥
క్షణంరుష్టః క్షణంతుష్టః స్వల్పపుత్రో మహాధనః ।
ఈర్ష్యావాంశ్చసదాదుఃఖీ చత్వారిం శాష్టసంయుతః ।
దుఃఖీ బహుప్రపంచీ । జాయావిరహేణతపతిశరీరః ।
రాజ్యాంగరీతిని పుణః బుధారశుక్ర రవిభిరేకస్థైః ॥

మరియు వర్గోత్తమాంశమును బొందినచంద్రుండు పాపగ్రహ సంబంధ దృష్టులు లేక, లగ్నమందుండి శుభగ్రహములన్నియు, బలహీనములై యున్నయెడల నలువదెనిమిదవ సంవత్సరమున మృతినొందును.

శ్లో॥ వర్గోత్తమాంశకేచంద్రేలగ్నస్థే పాపవర్జితే ।
సౌమ్యైర్బల విహీన స్థైః ద్వాదశాబ్ద చతుర్గుణం ॥ – శుక్రమతే

## ఎట్టివాడు నలువది తొమ్మిది వర్షములు జీవించును

ఆరూఢజన్మలగ్నములకు చతుర్థకేంద్రమున గురువును, వృషభమునకు శుక్రుడును, అంగారకుండు శని సమేతుండై 3, 5, స్థానములలోను, చంద్రుండు శుభుడై 4, 11 స్థానములలోను, ఉన్నయెడల రాజహంసయోగమనంబడును. ఈ యోగమున జన్మించిన నరుడు వాణిజ్యముచేత సుఖజీవనము జేయువాడును, గౌరవర్ణముగల దేహము గలవాడును, రాజతుల్యుడును, నగుటయేగాక నలువది తొమ్మిదవ సంవత్సరమున మరణమును బొందును.

శ్లో॥ జీవెచతుర్థేభృగుపుత్రయుక్తే । వృషేకుజేసౌరియుతే(త్రిపంచమే ।
సుఖేధలాభేయదిచంద్రమాశ్చ । సరాజహంసోమునిభిః ప్రకాశితః ।
రాజహంసేముత్పన్నో వాణిజ్యే ససుఖీభవేత్ ।
గౌరదేహోన్నృప శ్చీనపంచాశాబ్దం సజీవతిః ॥ -శౌండమతే

## ఎట్టివాడేబదివర్షములు జీవించును?

జన్మలగ్నమునకుగాని ఆరూఢలగ్నమునకుగాని, చతుర్థకేంద్రమున బృహస్పతియు, దశమకేంద్రమున సూర్యుడును, నవమకోణమున శుక్రుడును, లాభమున చంద్రుడును, ఉన్నయెడల, యోగములలో పైకి నుత్తమయోగమగు నృపాస నాఖ్యయోగమనిపేరు. ఈయోగములబుట్టిన నరుడు ఎప్పుడును పీఠమందుంచిన పాదములు గలవాఁడును, ధనసుఖకీర్తులుఁ గల వాఁడును, విద్యాప్రతిష్ఠలు గల్గువాఁడును, ధనసుఖకీర్తులుఁ గలవాఁడును, విద్యాప్రతిష్ఠలు గల్గువాడును నగును. అంతియగాక యేబదివర్షములు మాత్రమే జీవించును.

శ్లో॥ జీవశ్చతుర్థే దశమే వివస్వాన్ । ధర్మే భృగుర్లాభ గతశ్శశాంకః ।
యోగాధియోగస్స నృపాసనాఖ్యః । సదా సమాధిష్ఠిత పాదపీఠః ।
నృపాసనేతుయోజాతః విఖ్యాతోధనవాన్ సుఖీ ।
విద్యాయుక్త స్తథాభోగీ పంచాశద్వర్షజీవనః ॥

మరియు జన్మలగ్నమునకు తృతీయైకాదశములలో గురువును, నవమ పంచములలో శుక్రుడును; ఉన్నయెడల నేబది వర్షములుజీవించును. ఆగురు శుక్రు లాస్థానములలోనీచగతులైయున్న యెడల (దానిలో సగము అనగా) నిరువదియైదు వర్షములే ఆయువు, అవి మునులు చెప్పుచున్నారు.

శ్లో॥ తృతీయైకాదశే జీవే నవమే పంచమే భృగౌ ।
పంచాశద్వర్ష జీవీన్యాత్తదర్ధం నీచగేభవేత్ ॥ -వృద్ధమతే

మరియు బలయుక్తమైన యొక శుభగ్రహము కేంద్రస్థానములలో నొకచోట నుండి; బుధుఁడు బలసమేతుడయి, కేంద్ర స్థానములందుఁగాని, తన కుచ్చరాశి యందుగాని మిత్రక్షేత్రమునగాని; కడకు ననొక సౌమ్యగ్రహరాశియందుగాని ఉండి; సంపూర్ణ గురుదృష్టిగల పూర్ణచంద్రుడు సప్తమకేంద్రమందుండి; ఉన్నయెడల నా జాతకుడు బుద్ధిమేధా సంపత్తిగలవాడును, కులదీపకుడును; కీర్తిశాలియు; మాయావియు; నయి, యేబదవ సంవత్సరమున మృతిజెందును.

శ్లో॥ ఏకోపి యదికేంద్రస్థః బలీసౌమ్యగ్రహో భవేత్ ।
బుధఃకేంద్ర గతస్స్వోచ్చే శుభేవామిత్ర పద్మని ।
కామక్షేత్రేగతశ్చంద్రః గరుణాయది వీక్షితః ।
ధీమాన్సుమిత్ర సంయుక్తః కీర్తిమాన్ స్వకులాధికః ।
మాయావ్యక్ష ప్రపంచీస్యాత్ పంచాశద్యోగజోనరః ॥ -వృద్ధః

మరియులగ్నాధిపతి అష్టమాంశమందును; అష్టమాధిపతి లగ్నాంశమందును, ఉండిపాపగ్రహయుక్తులయినయెడల నాపురుషుడు ఏబది సంవత్సరములు మాత్రము జీవించును.

మరియు బుధుడు, 1, 4, 8, 9, 12, స్థానములలో నుండి; గురుశుక్రు లేకరాశిలోనుండి; యున్నయెడలను నేబది వర్షములు జీవించును.

శ్లో॥ నిధనాంశేతు లగ్నేశేలగ్నాంశేనిధనేశ్వరే ।
పాపయుక్తేయదాజాతః పంచాశద్వర్షజీవినః ।
బుధేఖగేచతుర్థేవాలగ్నాష్టవ్యయగోధవా ।
ఏకరాశౌగురుశ్శుక్రః పంచాశద్వర్ష జీవనం ॥ -శుక్రమతే

## ఎట్టివాడేబది యొక వర్షములు జీవించును?

1, 2, 4, స్థానములలో బలిష్ఠులగు శుభగ్రహములున్న యెడల నర్ధచంద్రయోగమని చెప్పబడును. ఈయోగమున జన్మించినవారు కీర్తి ప్రతిష్ఠలు గల్గి; ధనభాగ్యములు పెంపొంది; విశేష స్త్రీసౌఖ్యము ననుభవించు వారగుదురు.

శ్లో॥ లగ్నేధనేచతుర్థేచ యదిసౌమ్యగ్రహోభవేత్ ।
అర్ధచంద్రోభవేద్యోగః నరాణాం కీర్తివర్ధనః ।
కీర్తిమాన్ధనసంపన్నః శతస్త్రీవేష్టితో నరః ।
అత్రయోగేసముత్పన్నః ఏకపించాశజీవనం ॥ -నారదమతే

## ఎట్టివాడు ఏబదిరెండు వర్షములు జీవించును?

జన్మారూఢములలో నొకచోట సూర్యుడు రాహుసమన్వితుడై యుండి, అంగారకుడు శత్రుక్షేత్రమగు దశమస్థానమందుండి; శని ద్వాదశమందుండి, యున్నయెడల నృపయోగమనబడును. ఈయోగమున జన్మించిన జాతకుడు సుప్రసిద్ధుడైగుణ శాలియై ధనవంతుడై వక్తయై ప్రతాపవంతుడై యుండి యేబదిరెండు సంవత్సరములు జీవించును.

మరియు నుభయోదయ రాశియగు మీనమునగాని; అష్టమమునగాని, వ్యయమందుగాని, ఆయుఃకారకుడగు శనియున్నయెడల నేబదిరెండు సంవత్సరములు మాత్రముజీవించును.

శ్లో॥ దినమణౌసతిమిరేతనుస్థితే । కర్మగేరిపుగృహేతధాకుజే ।
రిఃఫగేసవితృదేహసంభవే । యోగేషకధితో నృపాభిధః ॥
అస్మిన్‌యోగేసముత్పన్నః విఖ్యాతోగుణవాన్ నరః ।
ప్రవక్తాధనవాన్ శూరః ద్విపంచాశచ్ఛజీవతి ।
ద్విశరీరోదయగతే మందేచాష్టమగేవ్యయే ।
జాతస్తత్ర నరోజాతః ద్విపంచాశచ్ఛజీవతి ॥

## ఎట్టివాడేబది మూడు సంవత్సరములు జీవించును?

మేషమున సూర్యుడును, వృషభమున చంద్రుడును, లగ్నమున బృహస్పతియు నున్నయెడల గజేంద్రయోగమనబడును. ఈయోగమున జన్మించిన మహామహుడు ధర్మకార్యమూలముగా ధనవ్యముఁ జేయువాడును; సద్గుణవంతుఁడును సంతాన భాగ్యముగలవాడును, జ్ఞానియు, ధనసంపన్నుడును; సకల విద్యాశాస్త్రవిశారదుడును నయియుండి, యేబదిమూడవ సంవత్సరమున పరమపదము జెందును.

శ్లో॥ మేషేర్కేవృషభేచంద్రే జీవేలగ్నసమాశ్రితే ।
గజేంద్రశ్యోభవేద్యోగః పంచాశత్త్రియుతాయుషః
జ్ఞానయుక్తోధనాఢ్యశ్చవిద్యాశాస్త్రవిశారదః ।
సుగుణోబహుపుత్రశ్చ ధర్మకార్యేధనవ్యయః ॥

## ఎట్టివాడేబదినాల్గువర్షములు జీవించును?

జాతకమునందు కర్కాటమున బృహస్పతియు మీనమున శుక్రుదడును; చంద్రుడు స్వక్షేత్రముననను, ఉన్నయెడల స్వర్ణచ్ఛత్రమనెడు రాజయోగమనిచెప్పుదురు. ఈయోగమునజన్మించినమానవుఁడు రాజధర్మముల నెఱింగినవాడును, ధనపుత్రజ్ఞాన సంపన్నుఁడును అయియుండుటయెగాక యేబదినాల్గవ సంవత్సరమున మరణము బొందను.

శ్లో॥ కర్కేజీవేభృగౌమీనేస్వస్థేచంద్రేచసంస్థితే ।
స్వర్ణచ్ఛత్రోభవేద్యోగః సజాతో నృపధార్మకః ।
ధనపుత్రయుతోజ్ఞానీచతుః పంచాశజీవనః ॥

## ఎట్టివాడేబదియైదు వర్షములు జీవించును?

జన్మలగ్నము మీనమై అందు శుక్రుడు, పంచమమగు కర్కాటకమున గురువును, ఉన్నయెడల ధ్వజయోగమనబడును. ఈయోగమున నుద్భవించిన వాడు కీర్తి ప్రతిష్ఠల నాశించువాడును. ధర్మాత్ముడును నగును.

శ్లో॥ మీనేశుక్రోభవవేల్లగ్నేకర్కేజీవోయదాస్థితః ।
ధ్వజసంజ్ఞోభవేద్యోగః నరాణాంకీర్తివర్ధనః ॥

మరియు ద్విస్వభావరాసులలో నొకటి జన్మలగ్నమై అందు శనియుండి, వ్యయస్థానాధి పతిబలహీనుఁడై అష్టమముననున్నయెడల నేబదియైదవ వర్షమున మరణముజెందును.

మరియు, లగ్నము పాపగ్రహయుతమై అందు సూర్యుడుండి; చంద్రుడు దశకేంద్రమందుండి, బృహస్పతి, 1, 4, 7, 10, స్థానములలో నొకచోటినుండి యున్నయెడలనేబది యైదవసంవత్సరమున యమలోకనివాసియై పోవును.

శ్లో॥ ద్విస్వభావగతేలగ్నేశ నౌత్రత్రవ్యవస్థితే ।
వ్యయేశేబలహీనేతురంధ్రగేపంచ పంచకే ।
లగ్నేసూర్యోయుతః పాపైశ్చంద్రేదశమేస్థితే ।
గురౌకేంద్రగతేజంతోః పంచపంచాకకేమృతిః ॥ జాతకయోగే

## ఎట్టివాడేబదియారు సంవత్సరములు జీవించును

జన్మలగ్నమున స్థానాది షడ్బలయుక్తుడయిన శుక్రుడుండి; అచ్చటనే బుధుడను ఉండి శుభగ్రహదృష్టిని బొందియున్నయెడల నా జాతకుఁడు రాజధర్మముల దెలిసినవాదును బుద్ధిశాలియు, విశేష స్త్రీసౌఖ్యము గలవాడును నయి వ్రణ రోగము చేత నేబదియారవ సంవత్సరమున మృతినొందును.

శ్లో॥ బలవాన్ భృగుజో లగ్నే తస్మిన్ సంస్థేభవేద్బుధః ।
శుభగ్రహేణ సందృష్టః షట్పంచాశత్సమామృతిః ।
అస్మిన్ యోగేనముత్పన్నః రాజధర్మపరో భవేత్ ।
శతస్త్రీవేష్టితోధీమాన్ వ్రణరోగేణ పీడితః ॥

## ఎట్టివాడేబదియేడు సంవత్సరములు జీవించును

లగ్నాధిపతి బలసమేతుడై లగ్నమందుగాని, 4, 7, 10 స్థానములందుగాని, ఉండి, శుభగ్రహదృష్టిని బొందియున్న యెడల నా జాతకుఁడు యేబదియేడవ సంవత్సరమున మృతినొందుటయేగాక ధర్మశాస్త్రవేత్తయు, కులదీపకుఁడును; అన్న వస్త్రములకు లోపములేని ధనసంపత్తియు, పుత్రభాగ్యముగలవాడగును.

శ్లో॥ లగ్నాధిపోభవేల్లగ్నే కేంద్రస్థానే గతోపివా ।
సౌమ్యగ్రహైర్యదాదృష్టః సప్తపంచాశజీవనః ।
పుత్రవాన్ ధనదాతాస్యాత్ స్వవంశప్రభురీశ్వరః ।
ధర్మశాస్త్రప్రవక్తాచ సదా భవతి మానవః ॥

## ఎట్టివా డేబదియెనిమిదివర్షములు జీవించును?

ఎవని జాతకమున బుధుఁడు శత్రుక్షేత్రము బొంది, చంద్రుడు పాపగ్రహ యుక్తుడైయుండునో, వాడు యేబదియెనిమిదవ సంవత్సరమున మృతినొందును. ఈయోగమునకు మహీశయోగమని పేరు.

శ్లో॥ శత్రుక్షేత్రేగతస్సౌమ్యః పాపయుక్తస్సచంద్రమాః ।
మహీశనామ యోగోయం అష్టపంచాశమృత్యుదః ॥

మరియు నెవని జాతకమున బుధశుక్రులు శత్రుక్షేత్రమునుబొంది క్షీణచంద్ర దృష్టి గలిగియుండనో వాడు యోగ్యుడును, వమన రోగముగలవాఁడును నగును.

## ఎట్టివా డేబదితొమ్మిదివర్షములు జీవించును?

జన్మలగ్నమున కష్టమున రవిరాహువులుండి పాపగ్రహసంబంధము గలిగియున్న యెడల కష్టములగు రోగముల దెచ్చిపెట్టుదురు. అంతియగాక యేబదితొమ్మిదవ సంవత్సరమున కడకు మరణముగల్గును.

మరియు బుధుడు పంచమమునగాని దశమమునగాని ఉండి, బృహస్పతి అష్టమస్థానమందుండి వ్యయస్థానమున చంద్ర గురుశుక్రులును నున్నయెడల మధ్యమాయువు నిత్తురు. అనగా నేబదితొమ్మిదిసంవత్సరముననే మృతిగల్గునని చెప్పనగును.

శ్లో॥ ఛిద్రస్థౌ రాహుమార్తాండౌ కష్టరోగప్రదాయకౌ ।
ఏకోనషష్టికే మృత్యుప్రదౌ పాపసమాశ్రయాత్ ।
సుతేచ దశమేసౌమ్యేనిధనేస్యాత్సురార్చితే ।
వ్యయే చంద్రే గురౌ శుక్రే తత్రస్యాన్మధ్యమాయుషం । -జగన్మోహనే

జన్మలగ్నాధిపతియున్న రాశికి 6, 8, 12 స్థానములలో సర్వపాపగ్రహములును, నష్టమస్థానమున గురువును నున్నయెడల నాజాతకు దరువదిసంవత్సరములు మాత్రము జీవించును.

శ్లో॥ లగ్నాధీశాన్మృత్యుషష్టవ్యయస్థాః ।
పాపాస్సర్వే నైధనే జీవయుక్తే ।
తస్మిన్ యోగే జాయతే యో మనుష్యః ।
తన్యాయుష్యం షష్ఠవర్షం వదంతి ॥

మరియు నారూఢ జన్మలగ్నముల బృహస్పతిలేక, కేంద్రస్థానములు పాపయుక్తములై, లగ్నాధిపతియు క్రూరగ్రహసమేతుడై యున్నయెడల నరువది సంవత్సరములకన్న నెంతమాత్రమెక్కువకాలము జీవింపఁడు.

శ్లో॥ యస్య కేంద్రే పాపయుక్తే లగ్నేశే పాపసంయుతే ।
షష్ఠివర్షాత్పరం నాస్తి లగ్నేనోచేద్బృహస్పతిః ।

మరియు తృతీయైకాదశస్థానములలో శుక్రుడును, నవమపంచస్థానములలో చంద్రుడును ఉన్నయెడల నరువది సంవత్సరములు మాత్రము బ్రతుకుటయే గాక కుష్టరోగముగూడ సంభవించును.

శ్లో॥ తృతీయైకాదశే శుక్రః నవమే పంచమే విధుః ।
షష్టివర్షాణి జీవంతి కుష్ఠరోగోపి జాతతే ॥

ఎవని జాతకమున కేంద్రస్థానములు పాపగ్రహాక్రాంతములై లగ్నాధిపతికి క్రూరగ్రహసంబంధదృష్టులు లేక, పంచమమున పాపగ్రహములుండునో ఆజాతకుడు అరువదిసంవత్సరములు మాత్రము జీవించును.

శ్లో॥ యస్యకేంద్రేపాపయుక్తే లగ్నేశే క్రూరవర్జితే ।
షష్టవర్షాత్పరం నాస్తి పాపైఃపంచమసంస్థితైః ॥ -జగన్మోహనే

మరియు, 1, 2, 3, 4, స్థానములలో నాలుగు గ్రహములు మొదలు పైగానున్నయెడల నామనుష్యుఁడు జ్ఞానమంతుడును, నదృష్టశాలియు, నయి చిరాయుష్మంతుడై యుండును.

5, 6, 7, 8, స్థానములలో నాలుగుగ్రహములు మొదలుగనున్న యెడల నరువది సంవత్సరములు జీవించును.

9, 10, 11, 12, స్థానములలో నాల్గు మొదలగు గ్రహములు ఉన్నయెడల నాజాతకుడల్పాయుష్యము గలవాడగును.

మరియు శుభగ్రహములన్నియు రాశిచక్రమున కేంద్రముల యందుండి, అంశ చక్రమున క్రూరగ్రహరాశ్యంశలలో నుండియున్నయెడల నెనుబదివర్షము లాయువు గలుగును. కొన్ని శుభగ్రహములు మాత్రమట్లులేక వ్యత్యస్తములయినచో నరువది సంవత్సరము లాయువు.

శ్లో॥ చతురాద్యైః గ్రహైర్యుక్తేలగ్నే ద్విత్రిసుఖేషువా ।
చిరాయుత్త త్రజాతస్స్యాత్ జ్ఞానవాన్ సుభగోభవేత్ ।
పంచమాదిషుతైర్యుక్తే షష్ఠివర్షంచ జీవతి ।
నవమాదిషుతైస్సర్వైరల్పాయుస్సచజాతకః ।
క్రూర భాంశస్థితై స్సౌమ్యైః కేంద్రాశ్రితైరశీత్యబ్ద ।
జీవితితత్రోద్భూతో మిశ్రై ర్వా షష్ఠీవర్షంచ ॥

మరియు నెవని జాతకమున బుధగురుశుక్రులు స్వక్షేత్రగతులై చంద్రుడుచ్చ స్థానస్థితుడై, లగ్నాధిపతి లగ్నమున బలవంతుడై యుండునో వాడరువది సంవత్సరములు బతుకును.

మరియు కర్కాటకము లగ్నమై అందు చంద్రుడుండి సప్తమ కేంద్రముననొక శుభగ్రహమున్న యెడల నరువది సంవత్సరము లాయువు గలిగియుండును.

శ్లో॥ స్వక్షేత్ర ఖధో గురుశ్శుక్రః స్వోచ్ఛశ్చంద్రమాభవేత్ ।
లగ్నేశోబలవా లగ్నే షష్టివర్షాయుషం వదేత్ ॥
స్వర్గగశ్చంద్రమాలగ్నే సప్తమేస్యాచ్ఛుభగ్రహః ।
షష్టివర్షం భవేదాయుః తత్రజాతస్యజన్మనః ॥ - జగన్మోహనే

మరియు సౌమ్యగ్రహములన్నియు; స్వక్షేత్రగతములై చంద్రుడు వృషభమున నుండి, ఉన్నయెడల నరువది సంవత్సరము లాయువు ఇది ఋషి సమ్మతము.

జన్మరాశ్యధిపతి సూర్యునితోగూడి లగ్నాధిపతి అష్టమమున నుండి కేంద్రముల యందు గురువున్నయెడల నరువదవ సంవత్సరములో మరణము తటస్థమగును.

అష్టమభాగమున దప్ప నితర భావములలో శుభగ్రహములుండి లగ్నాధిపతి పాపగ్రహయుక్తుడై 1, 5, 9 స్థానములలో నున్న యెడల నరువదవ సంవత్సరముననే మరణము సంభవించును.

శ్లో॥ స్వరాశిస్థాఃగ్రహాస్సౌమ్యాః వృషేస్యాచ్చంద్రమాయది ।
షష్ఠివర్షంతదాయుస్స్యాత్ భాషితంమునిసత్తమైః ॥
సూర్యేణసహితో యత్రజన్మ రాశ్యధిపోభవేత్ ।
లగ్నే శౌరంధ్రగః కేంద్రీగురుష్టష్ఠిసమామృతిః ॥
రంధ్రాతిరిక్త కేభావేశు భాయదిగ్రహాస్థితాః ।
లగ్నేశః పాప సంయుక్తః త్రికస్థః షష్ఠి వర్షకం ॥ - జాతకభూషణే

## ఎట్టివాడరువదియొక సంవత్సరములు జీవించును?

ఎవని జాతకమున, 1, 2, 3, 4 స్థానములలో నాల్గు మొదలు గ్రహములు, స్థానాదిబలయుతములై యుండునో అట్టి మనుష్యుడు అరువదియొకటవ సంవత్సరమున మరణము జెందును.

శ్లో॥ చతురాద్యైః గ్రహైర్యుకే లగ్నేద్విత్రిసుఖక్రమాత్ ।
ఏకషష్ఠితమేవర్షేమృతిభాగ్జాయతేనరః ॥

## ఎట్టివాడరువది రెండు సంవత్సరములు జీవించును?

కర్కాటకము, ధనుస్సు, మీనము, వీనిలోనొకటి జన్మలగ్నమై అందు బృహస్పతి యున్న యెడల నాజాతకుడరువది రెండు సంవత్సరములు జీవించుటయేగాక రాజకులోత్పన్నుడైనచో రాజాధిరాజయి, లేనియెడల రాజతుల్య వైభవముకలవాడై, సద్గుణ, ధన, సుఖ, జ్ఞాన, శాంతి, సత్య, ధర్మ, పుత్ర, మిత్ర, భాగ్యాదులుగల్గి మహైశ్వర్యముతో నొప్పియుండును.

శ్లో॥ ధనుర్మీనకుళీరేచయస్యలగ్నే బృహస్పతిః ।
ద్విషష్ఠివర్షజీవీచసపుమా నరనాయకః ।
శాంతస్సత్యరతోధీమా ధర్మపుత్రసుమిత్రవా ।
గుణవా జ్ఞానసంపన్నో నిపుణోతతి సుఖీనరః ॥

## ఎట్టివాడరువదిమూడు సంవత్సరములు జీవించును?

ఆరూఢ జన్మలగ్నములకు ద్వితీయస్థానమున శుక్రుడును; మీనరాశిని గురువును; కేంద్రస్థానములలో బుధుడును, నీచక్షేత్రమగు వృశ్చికమున రవియుక్తుండయిన చంద్రుండును, ఉన్నయెడల నరువదిమూడవ వర్షమున మృతి నొందును.

శ్లో॥ ధనేశుక్రశ్చమీనేచ జీవస్స్యాత్ కేంద్రగోబుధః ।
నీచేచంద్రస్సూర్యయుక్త స్త్రిషష్ఠిమరణప్రదః ॥

## ఎట్టివాడరువదినాల్గు సంవత్సరములు జీవించును?

హోరాధిపతియు జన్మలగ్నాధిపతియునగు సూర్యుడు జన్మనక్షత్రమందుండి చతుర్థసప్తమములో నొకచోట బలవంతుడగు గురువును నున్నయెడల నాసరుడరువది నాల్గు సంవత్సరములు జీవించును.

శ్లో॥ హోరాజన్మాధిపతిరర్కో జన్మర్క్ష సంయుతః ।
చతుర్థ కేంద్రద్యనేచ దేవగురుష్టష్ఠితుర్యయుక్ ॥

## ఎట్టివాడరువది యైదు సంవత్సరములు జీవించును ?

ఎవని జాతకమున చంద్రుడు సింహరాశిలో నుండి, అచటనేమరియొక శుభ గ్రహముగాని గురువుగాని ఉన్నయెడల వాడు రక్తవికార రోగము కలవాడై అరువది యైదు సంవత్సరమున మృతి నొందును.

శ్లో॥ సింహర్క్ష గేశశాం కేచతత్రాన్యోయదితిష్ఠతి ।
పంచషష్ఠాఖ్యవర్షేచ నశ్యేద్రక్త వికారవాన్ ॥

## ఎట్టివాడరువదియారు సంవత్సరములు జీవించును?

సమస్త గ్రహములు చంద్రుని భాగమం దున్నయెడల, జలోదరముచేతగాని, వాత రోగముచేతగాని అరువదియారవ సంవత్సరమున మరణము నొందును.

శ్లో॥ మృగాంకభాగేయదిసర్వఖేటాః అంగాధికాషషి రుదాహృతాశ్చ ।
జలేన వాతాతిని పీడితస్స్యాత్ । షట్ షష్ఠి రాయుర్మునిభిః ప్రదిష్టం ॥

## ఎట్టివాడరువదెనిమిది వర్షములు జీవించును?

ఆరఢజన్మలగ్నములలో నొకచోట, గురువు, బుధశుక్ర సహితుడై సకల శుభగ్రహదృష్టి గలిగి యున్నయెడల నాజాతకుఁడరువదెననిమిదవ సంవత్సరమున మృతినొందును.

మరియు 6, 8, 12 స్థానములలో సకలశుభాశుభ గ్రహములు అన్నియు నిమిడియున్న యెడల నృపతియోగమనిపేరు. ఈ యోగజాతకు దరువది యెనిమిది సంవత్సరములు జీవించును.

శ్లో॥ ఏకోజీవోభవేల్లగ్నేసర్వగ్రహనిరీక్షితః ।
బుధశుక్రసమాయుక్తః హ్యాష్టషష్ఠిమృతి ప్రదః ।
షష్ఠాష్టమవ్యయగతైస్సమస్తైమఃనృపతియోగాఖ్యః ।
అస్మి9యోగేజాతస్యాయుస్స్యాదష్టషష్టిశ్చ ॥

## ఎట్టివాడు డెబ్బదిసంవత్సరములు జీవించును?

జన్మలగ్నారూఢలగ్నములకు, 1, 4, 5, 7, 8, 9, 10, స్థానములు

గ్రహవర్జితములై, పాపగ్రహసంబంధముగాని, పాపగ్రహదృష్టిగాని, పొందియున్న యెడల నాజాతకుడు డెబ్బది సంవత్సరములుజీవించును.

చంద్రుడు, బుధుడు, బృహస్పతి, ఈమూడు గ్రహములలో నేదైననొకగ్రహము, బలహీనమై, రవికుజశనులతో గూడియున్నయెడల నాతఁడు సాధారణముగా డెబ్బది సంవత్సరములు జీవించునని చెప్పవచ్చును.

శ్లో॥ మూర్తౌకోణేచకేంద్రేచనిధనే గ్రహవర్జితే ।
యుక్తస్తథైవదృష్టశ్చేత్ పాపైర్జీసప్తతి ।
అర్కకుజమందయుక్తః బలవర్జితే దేవరాజపూజ్యే ।
చంద్రేతదాత్మజేవాసప్తమి వర్షాణిజీవతిప్రాయః ॥

మరియు శుక్రుడు కేంద్రములయందుగాని, మిత్రక్షేత్రమునఁగాని, ఉచ్చయందుగాని ఉన్నయెడల నాజాతకుడు పుణ్యక్షేత్రమునఁగాని, మహానదీతీర పుణ్యభూమియందుగాని, డెబ్బదియవ సంవత్సరమున ప్రాణపరిత్యాగమొనరించును అనాయాససుఖ మరణముఁగల్గును.

శ్లో॥ మిత్రేస్వక్షేత్రతుంగస్థేయది కేంద్రేభృస్సుతః ।
సప్తతివర్షంజీవేచ్చసు తీర్థేమృత్యుకారకః ॥

మరియు, శనైశ్చరుడు సర్వశుభగ్రహములచే జూడఁబడినవాడై, మిత్రక్షేత్రస్వక్షేత్ర ఉచ్చస్థానములలో నొకచోట బలవంతుడైయున్న యెడల నాతఁడు డెబ్బదిసంవత్సరములు జీవించుటయెగాక చక్రవర్తి తుల్యవైభవము గల్గియుండును.

మరియు, సూర్యుడు శత్రుగ్రహములచేతను నంగారకునిచేతను, గూడి, బలహీనుడైన గురువులగ్న మందుండి, చంద్రుడు 5, 12, స్థానములలో నున్నయెడల నట్టివాడు డెబ్బదిసంవత్సరములు జీవించును.

శ్లో॥ స్వోచ్చస్వక్షేత్రమిత్రస్థః సౌరిస్సర్వగ్రహేక్షితః ।
చక్రవర్తీన్న రోజ్ఞేయః వర్షసప్తతిజీవితః ।
శత్రుభౌమయుతస్సూర్యః గురుర్లగ్నేచ దుర్బలః ।
వ్యయపంచగతే చంద్రే జీవనం వర్షసప్తతిం ॥ -జాతకభూషణే

ఇంతటితో మధ్యమాయుర్దాయప్రకరణము ముగిసెను. ఈ ప్రకరణమునందు జెప్పబడిన యోగముల కన్నింటికిని, బాలారిష్టాల్పాయురోగ్యము లేవియు లేకయుండవలయును. ప్రబలమగు దీర్ఘాయుర్యోగములుగూడ నేవియు లేకయుండవలెను. అల్ప మధ్య పూర్ణాయుర్యోగముల నన్నింటిని క్రమముగ మొదట విమర్శించి, పిమ్మట ఫలముల సమన్వయింపవలయును.

విద్యాన్, తొగర్చేటి భాస్కరశాస్త్రి, విరచిత, ఆయుర్దాయనిర్ణయమునందు
మధ్యమా యుర్దాయ ప్రకరణముసమాప్తము.

శ్రీః

# ఆయుర్దాయ నిర్ణయం

## పూర్ణాయుర్దాయ ప్రకరణ ప్రారంభము

పూర్ణాయుర్దాయ మనగా, **70** సంవత్సరముల నుండి **100** సంవత్సరముల పర్యంతము జీవించియుండుట. ఆపైనగూడ జీవించియుండుటకు, అమితాయుర్దాయమందురు. పూర్ణాయుర్దాయా మితాయుర్దాయములు రెండును నీ ప్రకరణమునజూపఁబడును.

ఒక జాతకమునకు పూర్ణాయుర్దాయయోగమున్నదా? లేదా? అను విషయము వచ్చి విమర్శించునప్పుడు, మొట్టమొదట బాలారిష్టాద్యల్పాయుర్యోగముల గమనింపవలయును. బాలారిష్టాదియోగము లుండిన యెడల దీర్ఘాయుర్యోగము లున్నను ప్రయోజనకరములు కావు. బాలారిష్టములు లేనప్పుడే దీర్ఘాయుర్యోగములు ఫలమునిచ్చును. ఈవిషయమును చక్కగ యోచించి చెప్పవలెను.

## పూర్ణాయుర్దాయ నక్షత్రములు

**1.** అశ్వని, **2.** కృత్తిక, **3.** ఆశ్లేష, **4.** మఖ, **5.** పూర్వఫల్గుని,
**6.** ఉత్తరఫల్గుని, **7.** అనూరాధ, **8.** మూల. **9.** శతభిషము.

జాతకములయందు బాలారిష్టాదులు లేనప్పుడు ఈనక్షత్రములయందు జన్మించినవారికి, పూర్ణాయుర్దాయము నిస్సంశయముగఁ గలుగును. ఈనక్షత్రములలో జన్మించిన వారికి **100**, కి **90** మందికి. దీర్ఘాయుర్యోగము తప్పలేదు. ఇది నాయనుభవము. అయితే ఈనక్షత్రముల యాద్యంతములయందు **4** గడియలు మాత్రము దుర్బలములయినవి. అట్టి సమయమునగాక యితరకాలములో జన్మించినయెడల పూర్ణాయుర్దాయము తప్పదు. ఇట్టినక్షత్రములలో జన్మించుటగూడ నొక పూర్ణాయుర్దాయయోగముగనే లెక్కపెట్టవలయును.

## పూర్ణాయుర్దాయయోగములు

**1.** కన్యామేషములలో నొకచోట రాహువు మాత్రముండుట.

**2.** మకరరాశిలో బుధుడుండుట.

**3.** ధనూరాశిలో శనియుండుట.

**4.** కుంభరాశిలో కుజుడుండుట.

**5.** సింహరాశిలో చంద్రుడుగాని, గురురాహువులుగాని చేరియుండుట.

**6.** కన్యారాశిలో గురుకేతువు లుండుట.

**7.** వృశ్చికములో చంద్రకుజులు చేరియుండుట.

**8.** మీనలగ్నములో జన్మించుట.

**9.** లగ్నము. లగ్నాధిపతి, గురువు, బలిష్ఠులై యుండుట.

**10.** లగ్నమునకు, 3, 6, 11, స్థానములలో పాపగ్రహములుండి, లగ్నమునకు శుభగ్రహసంబంధ దృష్టులు గల్గియుండుట.

**11.** అష్టమస్థానము, అష్టమాధిపతి, శని, బలిష్ఠులైయుండుట.

**12.** అష్టమాధిపతి, 1, 3, 12, స్థానములలోనుండి, శుభగ్రహసంబంధము గల్గియుండుట.

**13.** షష్టాష్టమాధిపతులకు పరివర్తనయోగము గల్గుట.

**14.** అష్టమలాభాధిపతులకుఁగాని, అష్టమవ్యయాధిపతులకుగాని పరివర్తన యోగముగల్గుట.

**15.** లగ్నాధిపతి, శుక్రుఁడు, గురువు, వీరుబలిష్ఠులై, కేంద్రములయందుండుట.

(ఈ యోగములలో గొన్నింటి నాయుర్దాయదీపికనుండి గ్రహించితి.)

## గ్రంథాంతర పూర్ణాయుర్దాయయోగములు

అష్టమాధిపతి, 1, 4, 7, 10, 9, 5, స్థానములయందుగాని, స్వక్షేత్రము నందుగాని, శుభగ్రహరాసులందుగాని, ఉండి, శుభగ్రహసంబంధ దృష్టులు గలిగియున్న యెడల పూర్ణాయువునిచ్చును.

మరియు నష్టమాధిపతి పాపయుక్తుడై, 6, 8, 12, స్థానములయందుండి, శని బలవంతుఁడై యున్న యెడలను, దీర్ఘాయువునిచ్చును.

శ్లో॥ కేంద్రత్రికోణే స్వగృహేఽష్టమేశే । శుభైర్యుతేవా శుభవీక్షితేవా ।
శుభగ్రహాణాం భవనేయదిస్యాత్ । దీర్ఘాయురాప్నోతి సదామనుష్యః ॥

శ్లో॥ షష్ఠామవ్యయస్థశ్చ పాపయుఙ్నిధనాధిపః ।
వీర్యవాన్ యదిమందశ్చ దీర్ఘాయుర్భవితానరః ॥ -భావదీపికాయాం

లగ్నాష్టమదశమాధిపతులు లాభకేంద్రకోణములందుండి, శనిసహితులై, స్థానాదిషడ్బలయుక్తులై యున్నయెడల దీర్ఘాయువు నిత్తురు.

మరియు లగ్నాష్టమాధిపతులు షష్టవ్యయస్థానములలో నుండి, ఆస్థానాధిపతులు గూడ నచట నున్న యెడల పూర్ణాయువునిత్తురు.

శ్లో॥ కర్మదేహాష్టమాధీశా లాభకేంద్ర త్రికోణగాః ।
దీర్ఘమాయుస్సమందానాం సవీర్యాణాం యధాబలం ॥

దేహాష్టమపతీ షష్ఠే వ్యయే వాతత్రతత్పతీ
స్యాతాంయదా తదాజాతోదీర్ఘమాయురవాప్నుయాత్ ॥
-భావదీపికాయాం

ఆయుస్థానాధిపతియు, శనియు, బలిష్ఠులైయుండి, పాపగ్రహసంబంధము నొంది యున్నయెడల, చిరాయువు నిత్తురుకాని జీవితకాలమంతయు దుఃఖజీవనము గలుగు నట్లు చేయుదురు.

శ్లో॥ ఆయుస్థానాధి నాథేతుమందే వీర్యసమన్వితే ।
ఉభయోః పాపసంపర్కే చిరాయుర్దుఃఖజీవనం ॥
-భావచంద్రికాయాం

మరియు, బుధ గురు శుక్రులు, **1, 4, 5, 7, 9, 10,** స్థానములయందుగాని, స్వక్షేత్రములయందుగాని, ఉండినయెడల, పూర్ణాయువు నిత్తురు.

శ్లో॥ కేంద్రకోణ గృహేస్థితాః ।
కవిగురుజ్ఞాః పూర్ణమాయుర్బలం ॥ -లఘుజాతకాభరణే

లగ్నాష్టమాధిపతులు షష్ఠాష్టమవ్యయస్థానములందుండి, ఆస్థానాధి పతులు లగ్నకేంద్రమందున్నయెడల దీర్ఘాయువు నిత్తురు.

శ్లో॥ అష్టమాధిపలగ్నేశౌ షష్ఠాష్టవ్యయగౌయది ।
తదీశౌదేహకేంద్రస్థౌ తదా దీర్ఘాయురాదిశేత్ ॥ -సర్వజ్ఞభూషణే

మరియు నవమదశమాధిపతులు, లగ్నమందుండినను పూర్ణాయువు నిత్తురు.

"ధర్మాధీశ్వర కర్మపౌతనుగతౌ పూర్ణాయురిత్యుచ్యతే " -గోపాలరత్నాకరే

మరియు నష్టమమున నంగారకుడును, లగ్నమున సూర్యుడును, నున్నయెడల దీర్ఘాయువు గల్గుటయేకాక రాజతుల్యసౌఖ్యము గల్గియుండును.

శ్లో॥ ఆయుస్థానగతే భౌమే లగ్నస్థే యదిభాస్కరే ।
నృపతుల్యసుఖోజాతోదీర్ఘాయుష్మాన్ భవిష్యతి ॥ -గోపాలరత్నే.

మరియు శనికి లగ్నాధిపత్యముగాని, అష్టమాధిపత్యముగాని, కలిగి, శుభగ్రహసంబంధము గలిగినయెడల పూర్ణాయుర్యోగము కల్గును.

శ్లో॥ లగ్నాధిపోఽష్టమేశోవా శనిశ్చేచ్ఛుభసంయుతః ।
పూర్ణాయుః కథితంన్నృణాం జ్యోతిశ్శాస్త్ర విశారదైః ॥

మరియు లగ్నాధిపతికి సూర్యుడు నైసర్గికశత్రువైన నలల్పాయుర్యోగము. లగ్నేశసూర్యులకు తాత్కాలిక నైసర్గికములలో నొకరీతిని శత్రుత్వము, మరియొక రీతిని మిత్రత్వముగలిగినను, లేక నైసర్గికసమత్వమైనను, మధ్యమాయుర్యోగము. లగ్నేశునకు సూర్యుందు భయవిధంబుల నధిమిత్రుండై యుండిన పూర్ణాయుర్యోగము.

శ్లో॥ లగ్నేశస్య రవిర్నిసర్గరిపుతామేత్యల్పమాయుస్సమే ।
శత్రుత్వే ౭పిసుహృత్వకేనిగదితం చాయుస్తథా మధ్యమం ।
తత్కాలేపినిసర్గతశ్చ సుహృదిస్యాత్పూర్ణమాయూరవ ।
లగ్నేశార్కసుహృత్వవీర్యవశతో జాతస్యచాయుర్వదేత్ ॥

-గోపాలకత్నాకరే

మరియు లగ్నమునబృహస్పతిబలాధికుడై నిర్దుష్టుడుఁగా నుండినను, రాహువు, మేష వృషభ కటక సింహ వృశ్చిక మకరములయందు శుభుడైయుండినను, ఇతరగ్రహములవల్ల గలుగుసర్వారిష్టములను పోగొట్టి జాతకునకు దీర్ఘాయువు నిత్తురు.

శ్లో॥ లగ్నే దేవగురౌ బలిన్యపి యదా జాతస్య సర్వాపదో ।
నశ్యంత్యేవహిదుష్టఖేతకతితారిష్టం తధాశామ్యతి ।
రాహుర్వాక్రియగోకులీరహరికీటగ్రాహరాశిస్థితః ।
సర్వానిష్టనివారణం ప్రకురుతే జాతశ్చిరాయుర్భవేత్ ॥

-బృహత్పరాశరహోరాయాం

శనిలగ్నాధిపతియైనను, అష్టమాధిపతియైనను, శుభునితో గలసినయెడల దీర్ఘాయువునిచ్చును. శని అష్టమముననున్న దీర్ఘాయువే. అష్టమాధిపతి లగ్నమున నున్న యెడల నల్పాయువే.

శ్లో॥ శనిర్లగ్నాధిపోవాపి అష్టమేశోపివాయది ।
సేవ శుభసంయుక్తఃపూర్ణాయుః కధితం నృణాం ।
అష్టమస్థే శన బాలో దీర్ఘాయుర్యోగమాప్నుయాత్ ।
అష్టమేశే లగ్నగేతు అల్పాయుష్యం వినిర్దిశేత్ ॥ -జాతకానుభవసారే.

సమస్తగ్రహములు బేసిరాసులయందుండి చంద్రుడు పూర్ణుడై, యుండునపుడు బేసిరాశియందు జన్మించెనేని, అట్టివాడు దీర్ఘాయువుకలవాడగుటయేగాక భాగ్య సంపన్నుడగును.

శ్లో॥ ఓజరాశిగతాస్సర్వే పూర్ణచంద్రసమన్వితాః ।
ఓజే లగ్నే పరంభాగ్యం దీర్ఘమాయురుపైతిసః ॥ -సర్వార్థదీపికాయాం

గమనిక : ఇక సంవత్సరములక్రమము ననుసరించి యోగములు వ్రాయబడును. ఈ యోగముల కన్నింటికిని బాలారిష్టాల్పాయుర్యోగాదులు లేక యుండిననే ప్రయోజనకరములగునని తెలియునది.

## ఎట్టివాడు డెబ్బదియొకసంవత్సరములు జీవించును

ఆరూఢజన్మలగ్నములు పాపగ్రహవీక్షితములై సప్తమ కేంద్రమున నంగారకుండు యున్నట్టి యోగమునబుట్టిన మానవుఁడు డెబ్బదియొకటవ సంవత్సరమున మృతినొందును.

శ్లో॥ పాపేక్షితం యదాలగ్నం కుజస్సప్తమగోయది ।
అత్రయోగే సముత్పన్న ఏకసప్తతిమృత్యుదః ॥

## ఎట్టివాడు డెబ్బదిరెండు సంవత్సరములు జీవించును

కేతువు లగ్నకేంద్రమందుండి శనైశ్చరాంశను బొందియున్నయెడల నాజాతకుడు అస్థిఘాతమువలన డెబ్బదిరెండవ సంవత్సరమున మరణించును.

శ్లో॥ సౌరాంవేకేతవో యస్య కేతుర్లగ్నేచ సంస్థితః ।
అస్థి ఘాతాద్భవే న్మృత్యుః ద్విసప్తత్యానసంశయః ॥ -యోగాయుర్దాయే

## ఎట్టివాడు డెబ్బదిమూడుసంవత్సరములు జీవించును

బుధుడు శత్రుక్షేత్రమును బొంది, చంద్రుఁడు క్రూరగ్రహులతో జేరి యున్నయెడల మహిషీఖడ్గయోగ మందురు. ఈ యోగమున జన్మించినవాడు డెబ్బదిమూడవ వర్షమున మరణించును.

శ్లో॥ శత్రుక్షేత్రేగతే సౌమ్యే పాపయుక్తశ్చ చంద్రమాః ।
మహిషీఖడ్గయోగోయం త్రిసప్తతి మృతిప్రదః ॥

## ఎట్టివాడు డెబ్బదినాల్గువర్షములు జీవించును?

జన్మలగ్నమునకు, 8, 12, స్థానములలో నుండు రాహువును, చంద్రుడు చూచుచుండి, క్రూగ్రహములు శత్రుక్షేత్ర నీచాంశలబొంది యున్నయెడల నాజాతకుడు డెబ్బదినాల్గు సంవత్సరములు జీవించును.

శ్లో॥ ఛిద్రరిః ఫగతంరాహుంచంద్రమాయదిపశ్యతి ।
శత్రునిమ్నాంశకః క్రూరః చతుస్సప్తతిమృత్యుదః ॥

## ఎట్టివాడు డెబ్బదియైదు సంవత్సరములు జీవించును

పూర్ణచంద్రుడు లగ్నకేంద్రమందుండి సర్వశుభగ్రహులచే జూఁడబడుచున్న యెడల నృపచంద్రయోగమని పేరు. ఈయోగములన జన్మించినవాడు మహాసాత్వికుడై యుండి, డెబ్బదియైదవ సంవత్సరమున మరణమునొందును.

శ్లో॥ పుష్టచంద్రోభవేల్లగ్నే సౌమ్యగ్రహనిరీక్షితః ।
నృపచంద్రోభవేద్యోగః పంచసప్తతిమృత్యుదః ॥

## ఎట్టివాడు డెబ్బదియారు సంవత్సరములు జీవించును

జన్మలగ్నాధిపతి జన్మలగ్నమునగాని, 4, 7, 10, స్థానములలోగాని ఉండి, లగ్నమును పూర్ణచంద్రుడు చూచుచున్నట్లైనచో నామానవుడు డెబ్బదియారు సంవత్సరములు జీవించును.

శ్లో॥ లగ్నాధిపోయదాలగ్నే కేంద్రస్థానగతోపివా ।
లగ్నంవాపశ్యతిహ్యత్రీషట్సప్తమ్యాంమృతిప్రదః ॥

## ఎట్టివాడు డెబ్బదియేడు సంవత్సరములు జీవించును

ఆరూఢజన్మలగ్నములకు నవమ పంచమ స్థానములలో నొకచోట శుక్రుడును; సప్తమకేంద్రమున గురువును; చతుర్థ దశమ స్థానములలో నొకచోట బుధుడును; ఉన్నయెడల నాజాతకుడు డెబ్బదియేడు సంవత్సరములు జీవించును.

శ్లో॥ నవమే పంచమే శుక్రః గురుస్సప్తమగోయది ।
చతుర్థే దశమేసౌమ్యః సజీవేత్సప్తసప్తతీం ॥

## ఎట్టివాడు డెబ్బది యెనిమది వర్షములు జీవించును

ఏవని జాతకమున రాశి చక్రమున స్థిర రాసులయందుండు గ్రహములు అన్నియు నంశచక్రమున ద్విస్వభావరాసులయందుండునో ఆథవావ్యుత్క్రమముగగాని యుండునో, అట్టివాడు హీనకులజాతుడైనను నుత్తమపదవి నొందియుండుటయే గాక డెబ్బదెనిమిది సంవత్సరములు జీవించి యుండును.

శ్లో॥ స్థిరరాశౌగతః ఖేటః ద్విస్వభావేయదాస్థితః ।
హీనవంశేఽపిశ్రేష్ఠస్యాదష్టసప్తతిమృత్యుదః ॥ -యోగాయుర్దాయే

## ఎట్టివాడు డెబ్బది తొమ్మిదిసంవత్సరములు జీవించును

నాల్గుగ్రహములు నాల్గు కేంద్రములయందు వరుసగాగాని, వ్యుత్క్రమముగాగాని, ఉచ్ఛస్థానగతములై యున్నయెడల నాజాతకుడు మహాదైశ్వర్య సంపన్నుడును, ద్రవ్యముతో నిండిన బొక్కసముగలవాడును నయియుండి డెబ్బదితొమ్మిదవ సంవత్సరమున మరణము నొందును.

శ్లో॥ చతుర్గ్రహోయదాస్వోచ్చే కేంద్రస్థానేస్థితాయదా ।
ధనవాన్పూర్ణకోశచ్చ ఏకోనాశీతిజీవనం ॥

## ఎట్టివాడెనుబది సంవత్సరములు జీవించును

ఎవనిజాతకమున సకలగ్రహములు మేషమున, దశాభాగమునందుండి, అచటనే బలవంతుడగు చంద్రుడును నుండునో ఆనరుఁడు యెనుబది వర్షములు జీవించును.

మరియు లగ్న కేంద్రమున బృహస్పతియు, సప్తమకేంద్రమున శుక్రుడును; లాభస్థానమున శనియును నున్న నరుడు ఎనుబది వర్షములు జీవించును.

శ్లో॥ యదాసర్వేగ్రహామేషేదశాభాగేవ్యవస్థితాః ।
బలవాన్ చంద్రమామేషేరరోశీతించజీవతి ।
గురౌలగ్నే చసంప్రాప్తే సప్తమేయది భార్గవః ।
శనౌఏకాదశేలగ్నాన్నరోశితించజీవతి ॥

మరియు నారూఢజన్మలగ్నములకు చతుర్థస్థానమున గురు చంద్రులుండి, లగ్నాధిపతి లాభమున బలవంతుడై యుండి, బుధుడు దశమ కేంద్రమున నున్న యెడల నెనుబది సంవత్సరములు జీవించును.

శుభగ్రహములన్నియు దమతమ మూలత్రికోణరాసులలోనుండి, లగ్నాధిపతి యగు గురువు ఉచ్చస్తానమందుండి; బలసమేతుడై యున్నయెడల నెనుబది సంవత్సరములు జీవించును.

శ్లో॥ హిబుకస్థొగురుశ్చంద్రః లాభస్థోలగ్నపోబలీ ।
సౌమ్యేచదశమేయాత్ఽ శీతివర్షాణిజీవతి ।
శుభామూల త్రికోణస్థాః గురుస్స్వోచ్చేచలగ్నపః ।
బలీతత్రనరోజీవేదశీత్యబ్దంచజీవతి ॥

## ఎట్టివాడెనుబదియైదుసంవత్సరములు జీవించును

ఎవనిజాతకమున రవిచంద్రాంగారకులు, 1, 4, 7, 10, స్థానములలోనుండి, గుర్వంశమునుబొంది, లగ్నమున బృహస్పతియుండి, అష్టమమున నేగ్రహము లేకయుండునో అట్టివాడు ఎనుబదియైదు సంవత్సరములు జీవించును.

శ్లో॥ జీవాంశకస్థారవిచంద్రభౌమాః । కేంద్రాశ్రితాలగ్నసురేజ్యసంస్థాః ।
రంధ్రంహిత్వాయత్రతత్రావశేషే । పంచాశీతింజీవతేతత్రజాతః ॥

## ఎట్టివాడు తొంబదివర్షములు జీవించును

జాతకచక్రమున ధనూరాశి ద్వాదశాంశమున సర్వశుభగ్రహములున్నయెడల, వరాహమిహిరసమ్మతమై నవతివర్షయోగమనబడును. ఈయోగమున జన్మించినవాడు తొంబది సంవత్సరములు జీవించును.

శ్లో॥ ధనూరాశౌయదాఖేటాద్వాదశాంశేగ్రహాఃస్థితాః ।
నవతీవర్ష యోగోయంవరాహమిహిరోదితః ॥

## ఎట్టివాడొక నూరుసంవత్సరములు జీవించును

ఎవని జాతకచక్రమున, 1, 4, 7, 8, 9, 10, స్థానములు పాపగ్రహశూన్యములై; లగ్నాధిపతియు, బృహస్పతియు, చతుర్థకేంద్రమందుండి యుందురో ఆమనుష్యుడు సర్వసౌఖ్యములననుభవించువాడును; పుణ్యకార్యములుజేయువాడును, ఏవిధమగు రోగములేక సదారోగ్యముగలవాడును నైయుండి నూరుసంవత్సరములు జీవించును.

శ్లో॥ కేంద్రత్రికోణ నిధనేషునయస్యపాపాః ।
లగ్నాధిపస్సురగురుశ్చ చతుష్టయస్థౌ ।
భుంక్తేసుఖానివివిధానిచపుణ్యకర్మా ।
జీవేచ్చవత్సరశతంసవిముక్తరోగః ॥ -జగన్మోహనే.

మరియు నారూఢజన్మలగ్నములలో బృహస్పతిఉండి కేంద్రస్థానములలో శుక్రుడుండి, ఉన్న యెడల నూరుసంవత్సరములా మానవుండు జీవించునని మునులు చెప్పుచున్నారు.

మరియు గురుశుక్రులు, 1, 4, 7, 10, స్థానములలో నున్నయెడలను నూరుసంవత్సరములాయుస్సని చెప్పుదురు.

శ్లో॥ వర్షలగ్నేగురుర్జాతః కేంద్రగేభృగుజెనరః ।
శతంవర్షాణిసంజీవేత్భాషితంమునిభిఃపురా ।
గురుశ్శుక్రోయదా కేంద్రేశతం తస్యసమాదిశేత్ ॥ -జాతకభూషణే

మరియు మీనము లగ్నమై అందుశుక్రుండుండి; అష్టమమున శుభగ్రహదృష్టిని బొందిన చంద్రుడుండి బృహస్పతి కేంద్రస్థానములను బొందియున్నయెడల నూరుసంవత్సరములాయుస్సు.

మరియు లగ్నాధిపతి అష్టమమునను, చంద్రుడు దశమమునను ఇతర గ్రహములు నవమస్థానమునను, ఉండి బృహస్పతి బలసహితుడై యున్నయెడల నాజాతకుడు నూరుసంత్సరములు బ్రతుకును.

శ్లో॥ మీనేలగ్నేయదాశుక్రఃశుభదృష్టోష్టమేశశీ ।
కేంద్రగేచగురౌజాతః శతంవర్షాణిజీవతి ।
లగ్నస్వామీయదాయంధ్రేదశమేచంద్రమాభవేత్ ।
అన్యేచనవమేయత్రసంభవంతియదాతదా ।
గురౌబలయుతేజాతఃశతంవర్షాణిజీవతి ॥ -యోగాయుర్దాయే

మరియు కర్కాటకము లగ్నమై అందుచంద్రుడును, బృహస్పతియు, శుక్రుడును, బుధుడును నున్నయెడలను అథవా పైనాల్గుగ్రహములు 3, 6, 11, 1, 4, 7, 10, స్థానములలో నొకచోటగాని కలిసినయెడలను, నామనుష్యుడు నూరు సంవత్సరములు జీవించును.

మరియు శుభగ్రహములన్నియు, ధనూరాశియొక్క అంతిమభాగమునందుగాని, లగ్నమందుగాని, లేకలగ్నాదిభాగమునందుగాని; కేంద్రములయందుగాని ఉన్నయెడల నానరుడు నూరుసంవత్సరములు సుఖజీవనముతో బ్రతుకును.

"శ్లో॥ కర్కలగ్నే చంద్రజీవౌక విజ్ఞాచయదాపునః।
త్రిషష్ఠైకాదశే కేంద్రేశతంవర్షాణీజీవతి।

ధనూరాశ్యంతిమే భాగేలగ్న గేచపునశ్శుభాః।
తదాద్యభాగే కేంద్రస్థాః శతంవర్షాణి జీవతి॥

మరియు జన్మలగ్నమునకు పంచమనవమముల యందైనను, నష్టమమందైనను, కేంద్రస్థాన మందైనను ఈస్థానములలో మూడుగ్రహములైనను, కేంద్రముల యందయిదు గ్రహములైనను, ఉండెనేని అట్టిజాతకుడు మహదైశ్వర్యమును బొంది, జితేంద్రియుండైనూరుసంవత్సరములు సంపూర్ణముగాజీవించును.

శ్లో॥ లగ్నా త్త్రికోణే నిధనేచకేంద్రే । గ్రహాస్త్రయః పంచచతుష్టయేవా ।
జాతశ్శ్రియంప్రాప్య జితేంద్రియస్తు । జీవేచ్ఛతాద్వత్సరతః పరంతు ॥

మరియు బృహస్పతి లగ్నాధిపతియుండురాశికి కేంద్రవర్తియైనపుడు పాపగ్రహములు కేంద్రకోణాది స్థానవ్యతిరిక్తములనుండెనేని, అట్టిజాతకుడు సర్వసౌఖ్యములంబొంది నూరుసంవత్సరములుజీవించును.

శ్లో॥ జీవేలగ్నేశ్వరా త్కేంద్రేకేంద్రకోణాది వర్జితా ।
పాపస్సుఖాని సంప్రాప్య జీవేద్వర్ష శతంనరః ।

మరియు బృహస్పతి కేంద్రమందుండి, కుజయుక్తుడగు సూర్యుండు లగ్నముననో అష్టమముననో ఉండి యున్నయెడల నట్టిజాతకుడు ఐశ్వర్యవంతుడై గణాధికారియై నూరుసంవత్సరములు జీవించును.

శ్లో॥ కేంద్రేగురౌ లగ్నగతేదినేశే ।
భూసూనుయు క్త యదివామృతిస్థే ।
జాతశ్శ్రియం ప్రాప్యగణాధికారీ ।
శతంతుజీవేచ్ఛరదాం విశేషాత్ ॥ -సర్వార్థ దీపికాయాం

## ఎట్టివాడు నూటయెనిమిది సంవత్సరములు జీవించును?

జన్మలగ్నమున కష్టమమున గ్రహములేకుండి లగ్నమందు పాపగ్రహములేకుండి, కేంద్రస్థానములలో నొకచోట గురుదుండెనేనని నూటయెనిమిది సంవత్సరములు జీవించును.

శ్లో॥ ననైధనేగ్రహః కశ్చిత్ పాపోహోరాగ తోధవా ।
కేంద్రేవాన్యతమే జీవోజీవత్యష్టోత్తరం శతం ॥ -సారావళ్యాం

మరియు కేంద్రములయందుగాని కోణములయందుగాని అష్టమమందుగాని పాపగ్రహములులేకుండి, గురుశుక్రులు కేంద్రములయందుండిరేని, అట్టిజాతకుడు నూటయెనిమిది సంవత్సరములు జీవించును.

శ్లో॥ నకేంద్రే కశ్చిదాగ్నేయోస త్రికోణెననైధనే ।
గురుశుక్రౌచ కేంద్రస్థౌజీవత్యష్టోత్తరంశతం ॥ -సారావళ్యాం

మరియు మీనాంత్యము జన్మలగ్నమైనపుడు నాల్గుగ్రహములు కేంద్రముల యందుండిరేని, అట్టిజాతకుడు నూటయెనిమిదిసంవత్సరములు జీవించును. మరియు జన్మలగ్నము సింహమైనపుడు పంచమ నవమములయందు నాల్గు గ్రహములుండెనేని అట్టిజాతకుడు గూడ యెనిమిదిసంవత్సరములు జీవించును.

శ్లో॥ మీనాంత్యలగ్నే ఖచరైశ్చతుర్భిః । కేంద్రస్థితైర్నాగ శతం సజీవేత్ ।
సింహేవిలగ్నే ఖచరైశ్చతుర్భిః । త్రికోణగైర్జీవతితాన దేవ ॥
-సర్వార్థచింతామణౌ

మరియు మూడుగ్రహములు స్వోచ్చస్థాన స్థితములగుచుండగా వృషభము జన్మలగ్నమైనపుడు కర్కాటకము గురుయుక్తమైనయెడల నట్టిమానవుడు నూటయెనిమిదిసంవత్సరములు జీవించును. మరియు, మకరమున నంగారకుడును, కర్కాటకమున బృహస్పతియు, కేంద్రములయందు తక్కిన గ్రహములు నున్న యెడల నట్టిజాతకుఁడుగూడ నూటయెనిమిది సంవత్సరములు జీవించును.

శ్లో॥ త్రిభిర్గ్రహైస్వోచ్చయుతైర్విలగ్నే । వృషేకులీరేసగురౌతదైవ ।
మృగేకుజేకర్కిణి దేవపూజ్యే । కేంద్రేషుశేషాః పరమాయురత్ర ॥
-చింతామణౌ

## ఎట్టివాడు నూటయిరువది వర్షములు జీవించును?

ఆరూఢజన్మలగ్నములలో నొకచోట శుక్రుడును, ఇతరకేంద్రములయందు బృహస్పతియు, నుండి అష్టమస్థానము పాపగ్రహములేకుండెనేని అట్టిజాతకుఁడు నూటయిరువది సంవత్సరములు జీవించును.

శ్లో॥ యదిహోరాగతశ్శుక్రః కేంద్రవాన్యతమేగురుః ।
నైధనేనచ పాపస్స్యాత్ సవింశం జీవతే శతం ॥

-సారావళ్యాం

## ఎట్టివాడు వెయ్యిసంవత్సరములు జీవించును

జన్మలగ్నము సింహమైఅందుగురువుండి, శుక్రుడుకర్కాటకమందును, బుధుడు కన్యయందును, ఉండి పాపగ్రహములన్నియు, 3, 6, 10, 11 స్థానములయం దుండిరేని అట్టి జాతకుఁడు వేయిసంవత్సరములు జీవించువాడగును.

శ్లో॥ సింహేవిలగ్నేసగురౌ భృగౌతు । కుళీరగే సోమసుతే ధనస్థే ।
పాపగ్రహైష్షట్త్రిదశాయగైశ్చ । సహస్రవర్షంసముపైతిజాతః ।
-చింతామణౌ

మరియు జన్మలగ్నము కుంభమైనపుడు బృహస్పతి ద్వితీయమందైనను, ద్వాదశమందైనను నుండి లగ్నము సూర్యయుక్తమైయుండెనేని అట్టిజాతకుడు రసాయనాదుల చేత మంత్రి సిద్ధిచేతను వేయిసంవత్సరములు జీవించువా డగుటయేగాక పరబ్రహ్మ ప్రాప్తినొందువాడగును.

శ్లో॥ లగ్నేఘటే దేవగురౌర్ఘుషస్థే । వ్యయేగురౌవాసరవౌ విలగ్నే ।
జాతః పరబ్రహ్మపదం ప్రయాతి । రసాయనాద్యైః దశవర్ధితంతత్ ॥
-చంద్రికాయాం

## ఎట్టివాడు రెండువేల సంవత్సరములు జీవించును

జన్మలగ్నమునందు శనియుండి, సూర్యాంగారకులు చతుర్థకేంద్రమందుండి, వ్యయస్థానమున రాహువుండి, ఇతర గ్రహములన్నియు ద్వితీయ స్థానమందున్నయెడల అట్టి జాతకుండు రెండువేలసంవత్సరములు జీవించు వాడగును.

శ్లో॥ దినేశభౌమౌహిబుకేవిలగ్నే । మందాన్వితే భోగిపతౌవ్యయస్థే ।
శేషైర్థహైశ్చార్థ గృహంప్రసన్నైః । సహస్రవర్షద్వయ మత్రజాతః ॥
-సర్వార్థ దీపికాయాం

మరియు జన్మలగ్నము మేషమై అందు సూర్యుడును, నితరశుభగ్రహములును, నుండి, దశమస్థానమున బృహస్పతియు సప్తమమున నంగారకుండును, ద్వాదశమున పూర్ణచంద్రుడునునుండగా జన్మించిన జాతకుండు రసాయనాదుల చేత రెండువేల సంవత్సరములు జీవించును.

శ్లో॥ అజేవిలగ్నే సరవౌసుఖేటే । మానేగురౌ భూమిసుతే కళత్రే ।
రిఃఫేశశాంకే పరిపూర్ణయుక్తే । రసాయనాద్యైః ద్విసహస్రజీవీ ॥
-సర్వార్థ చింతామణౌ

మరియు, వృషభము జన్మలగ్నమై, అందంగారకుడుండి బుధగురులు, కోణాస్థాన గతులైయుండగా చంద్రుడు గోపురాంశయందుండెనేని, అట్టిజాతకుడు రెండువేల సంవత్సరములు జీవించును.

శ్లో॥ త్రికోణాగౌజీవబుధౌవిశేషాత్ । లగ్నేవృషే తత్రయుతే ధరాజే ।
నిశాకరేగోపుర భాగయుక్తే । జాతస్సహస్రద్వయ వర్షమేతి ॥

## ఎట్టివాడు పదివేల సంవత్సరములు జీవించును

శుక్లపక్షమందు పగటికాలమున జన్మమై బృహస్పతి కేంద్రమందున్నను, లేక, అట్టిసమయముననే జన్మలగ్నము కర్కాటకమై, సప్తమమున కుజుడును,

చతుర్థమందుశనియును, నున్నయెడలను నట్టిజాతకుఁడు పదివేల సంవత్సరములు జీవించువాడగును.

శ్లో॥ పక్షేసితే జన్మయదాహ్ని కాలే । కేంద్రే గురౌవాశశిభేవిలగ్నే ॥
దారేకుజేభానుసుతేసుఖస్థే । జాతస్తు జీవేదయుతం హివర్షం ॥
-జాతక చింతామణౌ

మరియు జన్మకాలమునందు, గురుశని కుజశుక్రుల కన్యోన్యకేంద్రస్థితి సంభవించినను, లేక కోణస్థితి సంభవించినను అట్టి జాతకుఁడు పదివేలసంవత్సరములు జీవించును.

శ్లో॥ జీవమందారశుక్రాణాం అన్యోన్యం కేంద్రసంభవే ।
త్రికోణేవాయదాజాతో జీవేదయుతవత్సరం ॥ -సర్వార్థచింతామణౌ

## ఎట్టివాడరువదివేలసంవత్సరములు జీవించును

జన్మలగ్నము సింహమై, 1, 4, 7, 10, స్థానములు శుభగ్రహములతోనొప్పి, పాపగ్రహములు, 2, 3, 6, స్థానములయందున్న యెడల నట్టి పాతకుడరువదివేల సంవత్సరములు జీవించును.

శ్లో॥ శుభైర్యుక్తేచతుష్కేంద్రేపాపైష్త్రిధనాన్వితైః ।
సింహలగ్నేయదాజాతో జీవేత్ షష్ట్యయుతానిపః ॥ -చింతామణౌ

## ఎట్టివాడు కలల్పాంతముజీవించును?

ఎవని జాతకమున మకరము జన్మలగ్నమై, అదిమొదలు కుజాదిరవి పర్యంత గ్రహంబులుండి. అందుగురువుతో చంద్రుడుకలిసియుండి, పగటియందు జన్మమయినట్లుండునో, అట్టిజాతకుఁడు కల్పాంతమువరకు జీవించువాడగును.

శ్లో॥ ఆకల్పంజీవతినరో మృగోలగ్నే కుజాదితః ।
రవ్యంతాఃఖేచరాస్సర్వేసేం దౌజీవేహ్నిజన్మని ॥

గమనిక : ఇందుఁజెప్పబడిన అమితాయుర్యోగములన్నియు రసాయనాదుల చేతను, తపోయోగ మంత్రసిద్ధులచేతను జీవించువారి కన్వయించు నవిగా దెలియవలెను.

ఇంతటితో నీపూర్ణాయుర్దాయ ప్రకరణము ముగిసెను.
విద్వాన్ తొగర్చేటి భాస్కరశాస్త్రి విరచిత
ఆయుర్దాయనిర్ణయమందు
పూర్ణాయుర్దాయ ప్రకరణము సమాప్తము
ఇతి శుభంభూయాత్ ॥

శ్రీః

# ఆయుర్దాయ నిర్ణయం

## సంకీర్ణప్రకరణ ప్రారంభము

ఈ ప్రకరణమునందు ఆయుర్దాయ నరచక్రవిధియు, భృగుమహర్షి ప్రతిపాదిత చంద్రలగ్నఫలాదులును, మొదలగునవవి చెప్పఁబడును.


### ఆయుర్దాయ నరచక్రవిధి

మనుష్యాకారముగా నొక విగ్రహమునువ్రాసి, అందు శిరస్సుమొదలుకొని; సూర్యస్థిత నక్షత్రాదిగ నిరువదియేడునక్షత్రములను వ్రాయవలెను. ఎట్లనగా? జనన కాలమునకు సూర్యుదేనక్షత్రమునందుండునో, ఆనక్షత్ర మొకటవనక్షత్రముగాను, రెండవది రెండవనక్షత్రముగాను, భావించి క్రమముగ నిరువదేడునక్షత్రములను ఈక్రిందివిధముగ నంగములయందు వ్రాయవలెను.

శిరస్సునందు మాడునక్షత్రములును, ముఖమునందు మూడునక్షత్రములును కంఠమునందు రెండునక్షత్రములును, భుజములయందు రెండునక్షత్రములును, రెండు చేతులయందు రెండు నక్షత్రములును, హృదయమునందయిదునక్షత్రము లును, నాభియందొక నక్షత్రమును, గుహ్యప్రదేశమందొకనక్షత్రమును రెండుమోకా లులయందు ఆరునక్షత్రములును, రెండుపాదములయందు రెండునక్షత్రములును, వ్రాసి పిమ్మట ఫలమును నిశ్చయింపవలయును.

శ్లో॥ నరచక్రం నిలిఖ్యాస్య భాను భాన్మూర్ధ్నివిన్యసేత్ ।
త్రీణ్యాస్యే చత్రిబుక్షంచద్వయం కంఠే భుజేద్వయం ।
ఏకైకం హస్తయుగళే హృదయే బుక్షపంచకం ।
ఏకంనా భౌతధాగుహ్యే జానుయుగ్మేత్రయం త్రయం ।
ఏకైకం పాదయుగళేతతో నిశ్చినుయాత్ఫలమ్ ॥ -సర్వార్థ చింతామణి

## ఆయుర్దాయ నరచక్రము




*గమనిక:* ఈ యాయుర్దాయనరచక్రములో విగ్రహము యొక్క అంగములయందుండు అంకెలు నక్షత్రములుగాను, అంకెలకు సరిగ ప్రక్కనుండు అంకెలు సంవత్సరములగాను తెలిసికొనవలయును.

జాతకుని జన్మనక్షత్రము పూర్వోక్త మనుష్యాకార చక్రముయొక్క అవయవములలో పాదములయందుండెనేని అల్పాయుస్సు గలవాడగును. మోకాళ్ళయందుడెనే సదాయుద్ధయుడగును. అనగా కలహప్రియుడగును. గుహస్థానమందుండెనేని పరస్త్రీసక్తుడగును. నాభియందుండెనేని అల్పధనముగలవాడును, హృదయమందుండెనేని మహాధనవంతుడును, హస్తములయందుండెనేని జారుడును, భుజములయందుండెనేని దుఃఖముగలవాఁడును, కంఠమందుండెనేని భోగాసక్తుడును. ముఖమందుండెనేని ధర్మాసక్త ధనికుండును, శిరస్సునందుండెనేని రాజ్యవైభవముగలవాఁడును, అగును.

శ్లో॥ అల్పాయుః పాదనక్షత్రే జానుధ్యాభౌపుమాన్వదేత్ ।
సదాయుద్ధేచనిరతో గుహ్యేస్యాత్పారదారికః
జాయతేఽల్పధనోనాభౌ హృదయేతుమహాధనః ।
కరయోశ్చభవేజ్జారోభుజయోర్దుఃఖభాగ్భవేత్ ।

స్కంధయోర్భోగ నిరతోముఖేధర్మరతోధనీ ।
రాజ్యంశిరసిజాతస్య ఫలమే తన్నిరూపయేత్ ॥ -సర్వార్ధచింతామణౌ

మరియు పూర్వోక్త మనుష్యాకారచక్రమందుండు అవయవములలో శిరస్సునందుండు నక్షత్రములో జాతకుండు జన్మించిన యెడల నూరు సంవత్సరములు జీవించుననియు, ముఖమందుండు నక్షత్రమందు జన్మించిన యెడల నెనుబది సంవత్సరములును, కంఠమందుండు నక్షత్రమున జన్మించిన డెబ్బది సంవత్సరములును, భుజనక్షత్రముల జన్మించిన నరువది సంవత్సరములును, హస్తముల నక్షత్రములందు జన్మించిన ముప్పది సంవత్సరములును, హృదయ నక్షత్రముల జన్మించిన తొంబదిసంవత్సరములును, నాభినక్షత్రమున జన్మించిన నేబదిసంవత్సరములును, నాభినక్షత్రమున జన్మించిన నేబదిసంవత్సరములును, గుహ్యస్థాన నక్షత్రమున జన్మించిన నలువదియైదు సంవత్సరములును, జీవించుననియు, మోకాళ్ళయందుండు నక్షత్రములలో బుట్టిన యెడల నిరువదిసంవత్సరములును జీవించుననియు, పాదనక్షత్రములలో జన్మించిన పదిసంవత్సరములుగాని పదిమాసములుగాని జీవించుననియు దెలియవలెను.

శ్లో॥ శతవర్షాణి జీవేత్తుశిరో ధిష్ణ్యోద్భవశ్శిశుః ।
అశీతిర్వదనే జాతస్స్కంథే సప్తతిరుచ్యతే ।
బాహోర్వేశ్చ షష్టీవర్షాణి త్రింశద్వర్షాణి హస్తయోః ।
హృదయేనవతిర్వర్షం నాభౌ పంచాశదుచ్యతే ।
గుహ్యేచ పంచ చత్వారి వింశద్వర్షాణి జానుని ।
పాదయోర్దశ వర్షాణి దశమాసాహ్యధాపివా ॥ -చింతామణౌ

## భృగుసంహితోక్త చంద్రఫలము

భృగుమహర్షి తనభృగుసంహితలో జెప్పిన చంద్రలగ్నఫలముల నీక్రింద వ్రాయబడును. జాతకములయందు, చంద్రుండు శుభుండై బలిష్టుడైయుండెనేని యీక్రిందవ్రాయు ఫలములలో గొన్నియశుభఫలములు తొలగిపోవును. చంద్రుడు క్షీణుడై దుర్బలుడై యుండెనేని కొన్ని శుభఫలములు తప్పిపోవును. చంద్రుని బలాబలములననుసరించి యీక్రింది ఫలములనన్వయించుకొనందగును.

## మేషచంద్రఫలము

జాతకచక్రమునందు మేషరాశియందు చంద్రుడుండగా బుట్టినవాండు. ధనవంతుడగును. పుత్రులుగల్గుదురు. ఎప్పుడును పరులకార్యములు జేయువాడగును. మంచిస్వభావముగల్గియుండును గాని యొకప్పుడుగ్రుండైయుండును.

దైవబ్రాహ్మణ విశ్వాసముగల్గి కృతజ్ఞుఁడై గుణగ్రాహియైయుండును. అగ్నికార్యములు తెలిసియుండును. అల్పాహారము గలవాడును, నెఱ్ఱనైన కన్నులుగలవాడును, దుర్బలశరీరుడును, నౌకరీచేయువాడును, ఇద్దఱుభార్యలుగలవాడును, మిక్కిలి చపలుడును, శిరస్సునందు వ్రణము గలవాడును, అతికాముకుడును, అయియుండును. మొదటిసంవత్సరమునను నేడవసంవత్సరమునను, చైత్రమాసత్రయోదశినాడు జ్వరపీడగల్గును. పదునారుపదునేడు సంవత్సరములలో విషూచీబాధ సంభవించును. మూడవసంవత్సరమునను జలగండము తటస్థించును. ఇరువదైవ సంవత్సరమున సంతాన ప్రాప్తికల్గును. రాత్రియందల్పదృష్టి గలవాడగును. ముప్పదిరెండవ సంవత్సరమున శస్త్రఘాతమునొందును. విదేశగమనమునందు ప్రీతిగల్గియుండును. వాతశరీరము గల్గినవాడై యుండును. కార్తీకశుక్ల నవమీబుధవాసరమున రాత్రియందు, శిరోరోగముతటస్థించి, పరదేశమున దేహత్యాగమొనరించును. మొత్తమునకు తొంబది సంవత్సరము లాయుస్సు కల్గియుండును అని భృగుమహర్షి చెప్పియున్నాడు.

## వృషభచంద్రఫలము

వృషభరాశియందు చంద్రుడుండగాబుట్టినవాడు తేజోహీనుడై, సత్కర్మవర్జితుడై యుండును. కృషికర్మ చక్కగ దెలిసినవాఁడగును. స్త్రీలమాటల ననుసరించి నడుచుకనువాడును, నగును. మరియు, పొడువగు కొంచెము వెంట్రుకలు గలవాడును, పరకార్యనిపుణుఁడును, పెద్దలయందు భక్తిగలవాడును, రాజతుల్యు డును, సభయందు వాక్చాతుర్యముజూపువాఁడును పర్వులకు నిష్టుఁడును నయియుండును. మొదటి సంవత్సరములో రోగముగలుగును. మూడవసంవత్సరమున భయము పదియవసంవత్సరము శరీరరోగము. పండ్రెండవసంవత్సరమున చెట్టునుండిపడుట, పదునారవ సంవత్సరము సర్పభీతియు, పందొమిదవసంవత్సరము దుఃఖప్రాప్తియు, ఇరువదైవసంవత్సరమున జలగండమును, ముప్పదవ సంవత్సరమున సంగరోగమును, ముప్పదిరెండవసంవత్సరమున వాతరోగమును, సంభవించుచుండును. శ్లేష్మప్రకృతిగలవాఁడై యుండును. మాఘశుక్ల నవమీ శుక్రవారమున రోహిణీనక్షత్రములో పరదేశమునందు దేహత్యాగమొనరించును. మొత్తమునకు తొంబదారు సంవత్సరములాయుస్సుగలవాఁడై యుండును.

## మిథునచంద్రఫలము

జన్మకాలమున మిథునరాశియందు చంద్రుడుండగా బుట్టినవాడు, స్వగ్రామమున చాతుర్యము జూపువాడును, అందరితోను కలిసి స్నేహభావము నునుండువాడును, మృష్టాన్నభోజనముగలవాడును; సత్యభావముగలవాఁడును చంచలనేత్రుడును, కామియు, కుతూహలము గలవాఁడును, కుటుంబప్రీతిగలవాడును,

అయియుండును. పూర్వవయస్సున సుఖాధిక్యము కల్గియుండును. మధ్యమవయస్సున నల్పసుఖముగల్గును. అవసానకాలమున దుఃఖప్రాప్తిగలుగును. రెండు వివాహములు తటస్థించును. పదునారవ సంవత్సరమున చెట్టునుండి పడుట తటస్థించును. పదునారవ సంవత్సరమున శత్రువులవలన భయము సంభవించును. పదునెనిమిదవ సంవత్సరమున కర్ణరోగమువచ్చును. ఇరువది వర్షములకు ఆపత్తులు కలుగును. ఇరువదెనిమిదవ సంవత్సరమున మృత్యుతుల్యరోగబాధనొందును. మరయు భోగశాలియు విషయాసక్తుడును, సత్యధర్మపరాయణుడును, దీనుల సంరక్షించువాడును, నృత్యగీతాదిప్రియుడును, కోమలవాణిగలవాడును, అయియుండును. వైశాఖకృష్ణద్వాదశీ బుధవారము హస్తనక్షత్రమందు పగలు మధ్యాహ్న కాలమున దేహత్యాగ మొనరించును. మొత్తమునకు, నెనుబదియైదు సంవత్సరములే ఆయువని బృగుమహర్షి చెప్పియున్నాఁడు.

## కర్మాటకచంద్రఫలము

జన్మకాలమునకు కర్మాటకమున చంద్రుడుండగా జన్మించినవాడు పరోపకారధురీణుడును, సర్వవస్తుసంగ్రహము జేయువాఁడును, భక్తిగలవాడును, సాధుసద్గుణములుగలవాడును, పుత్రసంతానముగలవాడును. స్త్రీలకు స్వాధీనుడై యుండువాడును అయియుండును. పూర్వవయస్సున, నల్పసుఖము, మధ్యమవయస్సున విశేషసుఖము, అంత్యకాలమున దానధర్మ పరాయణుఁడై తీర్థ యాత్రాభిలాషగల్గి యుండును. లలాటమున శుభరేఖలుగలవాడును, శిరోరోగము గల్గువాడును, బహుబంధువమిత్రులు గలవాడును, అనేక స్త్రీలుగలవాడును, గృహకృత్యధర్మముల నెఱింగినవాడును, అనేక స్త్రీలుగలవాఁడును, గృహకృత్య ధర్మముల నెఱింగినవాడును, ప్రియంవదుడునునయి మొదటిసంవత్సరమున రోగభీతియు, మూడవసంవత్సరమున లింగరోగపీడనము, ముప్పదొకటవ సంవత్సరమున సర్పగండమును, ముప్పదిరెండవసంవత్సరమున నంగరోగమును, కల్గియుండును. మాఘశుక్లనవమీ శుక్రవారము రోహిణీనక్షత్రము నందు దేహమును విడుచును. మొత్తమునకు నెనుబదియైదు సంవత్సరము లాయుస్సు. అని భృగువాక్యము ప్రమాణము.

## సింహచంద్రఫలము

జన్మకాలమున సింహరాశియందు చంద్రుడుండగాఁబుట్టినవాఁడు శరీరవవ్యాయామప్రియుండును, ధనధాన్యసంవత్సమనింతుండును, నెప్పుడును విదేశగమన ప్రీతిగలవాఁడును, అల్పతాపముగలవాఁడును, గొప్పనేత్రములుగలవా డును, కోపమునుయు, శత్రువులజయించువాడును, శిరోరోగముగలవాఁడును, నిష్ఠురవాక్యములు బలుకువాడును నగును. మొదటిసంవత్సరమున ప్రేతబాధయు, నయిదవసంవత్సరమున నగ్నిభయమును, నేడవవర్షమున జ్వరపీడయు, పదియవ

సంవత్సరమున విషూచికాబాధయు, నిరువదవ సంవత్సరమున సర్పగండమును, నిరువదొకటవసంవత్సరమున నంగరోగమును, నిరువదెనిమిదవ సంవత్సరమున నిందాపవాదభీతులును, నిరువదిరెండవ సంవత్సరమున వాతరోగమును, సంభవించును. ఉదరమున వామభాగమునందు వాతగుల్మరోగసంభవము గలుగును. మరియు కృపణుడును, సత్వభావయుతుడును, సత్యవాక్యవిశారదుడును, చాతుర్యవంతుడును నగును. ఆచంద్రుడు శుభగ్రహయుతుడైనచో నూరుసంవత్సరము లాయువు నిచ్చును. లేని యెడల గొంతతగ్గును. ఫాల్గుణకృష్ణ పంచమీ మంగళవారమున మధ్యాహ్నమునందు జలగండముతో మృత్యువాసన్న మయి దేహత్యాగమొనరించును.

## కన్యాచంద్రఫలము

జన్మకాలమునందు కన్యారాశిని చంద్రుడుండుగా జన్మించినవాడుబంధువులకు సంతోషమొనగూర్చువాడును, నేక సేవకులచే సేవింపఁబడువాడును, గురుదేవతాభక్తియుక్తుండును, ప్రవాసియునయి యుండును. మరియు ప్రియవాక్యములు బలుకువాడును, మాతాపితృభక్తిసమన్వితుడును, పెద్దల సేవయందభిలాషగలవాడును, ఎప్పుడు బ్రాహ్మణసేవ జేయువాఁడును, సత్యధర్మపరాయణుఁడును నగును. అల్పస్త్రీసంతానముగలిగి, అధికపుత్రసంతానము గలిగియుండును. మూడవసంవత్సరముననగ్నిబాధయు, నయిదవసంవత్సరమున నేత్రవికారమును, తొమ్మిదవసంవత్సరముసను, పదమూడవ సంవత్సరమునను, రోగప్రేతబాధలును గలుగును. పదునైదవ సంవత్సరమున సర్పభయము తటస్థించును. ఇరువదొకటవ సంవత్సరమున వృక్షమునుండి పడుట సంభవించును. ఇరువదిమూడవ సంవత్సరమున మార్గారామమున నిర్జనప్రదేశమున శస్త్రఘాతమునొందును. జన్మకాలమునకు చంద్రుడు బలిష్ఠుడై యుండినయెడల నెనుబది సంవత్సరము లాయుస్సు. చైత్రశుద్ధత్రయోదశీ భానువారమునకు నాయువు పరిపూర్తియయి లోకాంతరగతుండగును.

## తులాచంద్ర ఫలము

జన్మకాలమున తులారాశియందు చంద్రుడుండగా బుట్టినవాఁడు సర్వజనమాన్యుడును; సకలవస్తు సంగ్రహముజేయువాడును; అనేక భృత్యులుగలవాడును, పరమధార్మికుడును; శ్రీమంతుడును, బుద్ధిచాతుర్యము గలవాడును, శాస్త్రజ్ఞానముగలవాడును; రాజప్రియుడును, వాపీకూపతటాకాది నిర్మాణ కారకుడును; మృష్టాన్నభోజన ప్రియుడును; ఇద్దఱు భార్యలుగలవాడును, పితృసేవాపాతత్పరుడును; స్వల్ప సంఖ్యాకులగు భ్రాతలు, పుత్రులు గలవాడును; కృతికర్మ నిపుణుఁడును; దేవబ్రాహ్మణ విశ్వాసముగలవాడును; వ్యాపార మూలకముగా ధనార్జనముఁ జేయువాడు; స్త్రీలమాటలననుసరించిపోవువాడును;

నయియుండును. మరియు నేడవసంవత్సరమున నగ్ని భయమును; నెనిమిదవ సంవత్సరమున జ్వరపీడయు, పండ్రెండవ సంవత్సరమున జలభీతియు; నిరువదవ సంవత్సరమున గుఱ్ఱము మీదినుండి క్రిందికి బడుట, సర్పభీతియును; నిరువదొకటవ సంవత్సరమున చెట్టునుండి పడుటయును; సంభవించును. జనన సమయమునకు చంద్రుడు శుభుఁడై యుండునెడల నెనుబదియైదు సంవత్సరము లాయుస్సు వైశాఖ కృష్ణ అష్టమీ శుక్రవారము పగలు రెండుయామముల వేళకు నిర్యాణము సంభవించును. అనగా దేహమును విడుచునని తాత్పర్యము.

## వృశ్చికచంద్ర ఫలము

జన్మకాలమున వృశ్చికరాశియందు చంద్రుఁడుండగా బుట్టినవాడు జన్మాది పరస్థలమున నుండువాడును, కలహప్రియుడును; కోపచిత్తుడును; విశ్వాసఘాతకు డును; ద్రోహము చేయువాడును; సత్కార్యములకు విఘ్నమొనర్చువాడును; అసంతుష్టస్వభావముగలవాడును; రాజగౌరవముగలవాడును; పరాక్రమశాలియు శుభలక్షణములుగలవాడునునయి యుండినను, రహస్యముగ పాపముల నాచరించువాఁడును, నయియుండును. మొదటి సంవత్సరమున జ్వరబాధయు, మూడవ సంవత్సరమున క్షయరోగములేక అగ్ని భయమును, అయిదవ సంవత్సరమునను పదునైదవ సంవత్సరమునను పితృపీడయు, నిరువదియైదవసంవత్సరమున మిక్కిలి కష్టమును, సంభవించును. జననకాలమునకు చంద్రుడు శుభగ్రహదృష్టి బొందియుండినయెడల తొంబది సంవత్సరములాయుస్సు, జ్యేష్ఠమాస శుక్లదశిమీ బుధవారమున హస్తనక్షత్రమునందు అర్ధరాత్రమున దేహత్యాగమొనరించును.

## ధనుశ్చంద్ర ఫలము

ధనూరాశియందు చంద్రుడుండఁగా బుట్టినవాడు ధర్మాత్ముడును; జ్ఞానశీలు డును; సత్పుత్రులు గల్గినవాడును; రాజమాన్యుడును; సర్వజనప్రియుడును; దేవబ్రాహ్మణ భక్తిగలవాడును : అర్జనపరుడును; సభామధ్యమునందు వాక్చాతుర్యము గల్గువాఁడును; పరిశుద్ధమైన మనస్సుగల్గినవాఁడును; దీర్ఘదంతుడును; పొడువైన కంఠముగలవాడును; విచక్షణుఁడును; కవియు; నైయుండును. మరియు, మొదటినుండి ధనవంతుఁడును; సత్కుల ప్రసూతుడును; అతిమైత్ర స్వభావుడును; వినయాన్వితుడును; పరాక్రమవంతుడును; అల్పాహారుడును; కర్మిష్ఠుఁడును; క్షణకోపశాంథచిత్తుఁడును; అల్పసంతానముఁ గలవాఁడును; అల్పధనము గలవా డును; అయియుండును. మొదటిసంవత్సరమున నంగరోగముఁ గల్గును. పదుమూడవ సంవత్సరమున మహాదుఃఖమును; అరువదెనిమిదవ సంవత్సరమునను; డెబ్బది యైదవ సంవత్సరమునను; మిక్కిలి అవస్థ సంభవించును.

పూర్ణశుభచంద్రుఁడైనచో నూరుసంవత్సరములాయుస్సు; ఆషాఢ శుక్లపంచమీ భార్గవవారమున హస్తనక్షత్రమునందు రాత్రి కాలములో మరణము సంభవించును.

## మకరచంద్రఫలము

మకరరాశియందు చంద్రుడుండగా బుట్టినవాడు నరక్లేశకారుడును, ధైర్యవంతుడును, రాజసేవజేయువాఁడును; మంచినడవడి గల్గిన కొమరులు గల్గినవాడును; దయావంతుడును; నిర్మలచిత్తుడును, శుభకార్యములుజేయు నభిలాషగలవాఁడును; సత్యవ్రతము గలవాడును; నల్లనిదవడలు గలవాఁడును; దీర్ఘమగుకటి భాగము గలవాఁడును; సర్వలక్షణ సంపన్నుఁడును నయి యుండును. అయిదవ సంవత్సరమున వ్రణబాధగల్గును, ఏడవ సంవత్సరమున జలభీతి తటస్థించును. పదియవ సంవత్సరమున పతనబాధనొందును. పండ్రెండవ సంవత్సరమున శస్త్రవేధనొందును. ఇరువదవ సంవత్సరమునను, నిరువదియైదవ సంవత్సరమునకు, జ్వరపీడ సంభవించును. ముప్పదియైదవ సంవత్సరమున నల్పసుఖమును; భ్రాతృపీడయు, నగ్నిబాధయు తటస్థించును. మొత్తమునకు తొంబది సంవత్సరములాయువు. శ్రావణశుక్ల దశిమీ మంగళవారమున జ్యేష్ఠా నక్షత్రమునందు మరణము సంభవించును.

## కుంభచంద్రఫలము

కుంభరాశియందు చంద్రుడుండగా బుట్టినవాడు మృష్టాన్నభోజన ప్రియుడును; దానశీలుఁడును; ధర్మకార్యతత్పరుడును; సుందరముఖుడును; అల్పసంతానముగలిగినవాఁడును, ఇద్దరు స్త్రీలుగలవాడును, కాముకుడును; స్త్రీల స్వాధీనములో ధనమునిచ్చి యుండువాడును నయి యుండును, మరియు ప్రథమ సంవత్సరమున నంగపీడయు, నయిదవ సంవత్సరమున నగ్నిభాదయు; విద్యారంభమును; పండ్రెండవ సంవత్సరమున మరల నగ్నిబాధయును; నిరువదెనిమిదవ సంవత్సరమున సర్పభయముగాని, జలభీతిగాని; చోరభయముగాని; తటస్థించును. తొంబది సంవత్సరములలాయువుగల్గును. భాద్రపదకృష్ణచతుర్దశీ శనివారమున భరణీనక్షత్రమునందు ప్రాణపరిత్యాగ మొనరించును.

## మీనచంద్రఫలము

మీనరాశియందు చంద్రుడుండగా బుట్టినవాఁడు వినయశీలుడును; శాంతస్వభావుడును; ఇంద్రియ నిగ్రహముగలవాడును; సంతుష్టచిత్తుడును, ధనవంతుడును; దేవద్విజగురు పితృసేవాభిలాషియు; సౌందర్యదేహుడును; గంధపుష్పాలంకారశోభితుఁడును; గాంభీర్యముగలవాడును నయియుండును. మరియు, నయిదవ సంవత్సరమున జలగండమును; నెనిమిదవ సంవత్సరమున

జ్వరబాధయు; విద్యారంభమును; ఇరువదిరెండవ సంవత్సరమున మిక్కిలి కష్టప్రాప్తియు; ఇరువదినాల్గవ సంవత్సరమున సంతానలాభమును; పూర్వయాత్రాసంచారమును; తటస్థించును. తొంబది సంవత్సరములాయువుగల్గును. అశ్వయుజ కృష్ణద్వితీయా గురువారమున కృత్తికానక్షత్రమునందు, సాయంకాలమున మరణము సంభవించునని భృగుమహర్షి చెప్పియున్నాఁడు.

ఇతి శుభం భూయాత్

## నిధనహేతుమార్గ ప్రదర్శనము

ప్రపంచమున జాతకులకు దేనిమూలకముగా మరణ సంభవించునో తెలిసికొనుటకై సంగ్రహముగ నించు నాయోగములు వ్రాయఁబడును.

శ్లో॥ శిఖిజలశస్త్ర జ్వరస్త్వామయ తృట్క్షుత్కృతోభవేన్మృత్యుః ।
సూర్యాది భిర్నిధనగైః పరదేశపథి స్వకేచరాద్యైశ్చ ॥

తా॥ జన్మలగ్నమున కష్టమస్థానమందు రవియుండెనేని అగ్నివల్లను, చంద్రుడుండెనేని ఉదకమువల్లను, కుజుఁడుండెనేని ఆయుధవల్లను, బుఁదుండెనేని జ్వరమువల్లను, గురుడుండెనేని దీర్ఘరోగమువల్లను, శుక్రుఁడుండెనేని దప్పివల్లను, శనియుండెనేని ఆకలివల్లను, మరణముకల్గును. అష్టమరాశి చరరాశి అయ్యెనేని పరదేశమందును, ద్విస్వభావరాశియయ్యెనేని మార్గప్రదేశమందును, స్థిరరాశియయ్యెనేని స్వదేశమందును మరణముగల్గును.

శ్లో॥ సూర్యాంగారకయోఃఖబంధుగతయోశ్శైలాగ్రపాతోద్భవో
మృత్యుర్భ్రాతనయేందు భాను తనయైఃకూపేఖసప్తాంబుగైః ।
పాపాలోకితయోర్హిమోష్ణకరయోః కన్యాస్థయోర్బంధతో
లగ్నేసూర్యశశాంక యోస్తినియుగేతోయే యదామజ్జతి ॥

తా॥ ఏకకాలమున రవికుజులు దశమమందు గాని చతుర్థమందుగాని యుండగా బుట్టినవవానికి పర్వతాగ్రమున రాతిదెబ్బలు తగులుగచేత మరణముగల్గును. కుజచంద్రశనులుక్రమముగ దశమసప్తమ చతుర్థములయందుండగా బుట్టినవాడు బావియందుబడి చచ్చును. పాపగ్రహములచే జూడబడుచున్న సూర్యచంద్రులు కన్యారాశియందుండగా బుట్టినవాడు తనబంధువులవలన చంపఁబడును. మినాములగ్నమై రవిచంద్రులందుండగా బుట్టినవాడు ఉదకమందు మునిగిపోవును.

శ్లో॥ కర్కిణిమందే మకరే చంద్రే మృత్యుర్జలోదర కృతస్స్యాత్
పాపాంతస్థే చంద్రేకుజభవనేశస్త్రవహ్నిభవః ॥

తా॥ కర్కటమున శనియు, మకరమున చంద్రుడుండగా బుట్టినవాడు జలోదరమనెడు వ్యాధిచే మృతినొందును. కొందరు జలమధ్యమున మరణము

గలుగుననియు జెప్పుదురు. చంద్రుడు కుజక్షేత్రమందు పాపగ్రహమధ్యస్థుడై యుండ గా బుట్టినవానికి శస్త్రములవలనను, అగ్నివలనను, మరణముగల్గును.

శ్లో॥ కన్యాయాం పద్మినీశత్రుః పాపమధ్యగతస్తథా ।
రక్తోత్థదోషజం మృత్యుంకరోతి ధృవమేవహి ॥

తా॥ చంద్రుడు కన్యయందు పాపమధ్యగతుడై యుండగా బుట్టినవానికి దుష్టరక్తముచేతనైనను, క్షయవ్యాధిచేతనైనను మరణము గల్గును.

శ్లో॥ సౌరర్క్షే శుభయోర్మధ్యే శశీజ్ఞ్యగ్నిపాతజం ।
కుర్యాన్మృత్యుం న సందేహశ్చాణక్యవచనంతథా ॥

తా॥ చంద్రుడు శనిక్షేత్రమందు శుభమధ్యస్థుండై యుండగా బుట్టినవానికి పగ్గముచేతగాని, అగ్నిచేతగాని, పడుటచేతగాని మరణము గల్గునని చాణక్య వచనము.

శ్లో॥ మీనోదయే దినకరే చంద్రే పాపాన్వితేఽస్తగేమేషే ।
స్త్రీహేతుకంతుమరణం స్వమందిరేస్యా ద్వదంత్యేకే ॥

తా॥ మీనములగ్నమై సప్తమమగు కన్యయందు పాపగ్రహయుక్తుండైన చంద్రు డుండుగా మేషమున రవియుండెనేని స్వమందిరము స్త్రీమూలకముగ మరణము గల్గును.

శ్లో॥ రుధిరేసుఖేఽథవార్కే పిహితియమేక్షిణచంద్రసంయుక్తైః ।
పాపైస్త్రికోణలగ్నేశూలప్రోతస్యనిర్దిశేన్మరణం ॥

తా॥ చతుర్థమున కుజుడైనను రవియైనను, ఉండగాను, బుట్టినవాడు శూలముచేత జీల్పబడినవాడై మృతినొందును. క్షీణచంద్రసహితములైన పాపగ్రహములన్నియు నేకకాలమందు, 1, 5, 9, స్థానములలో నుండెనేనియు బల్లెముచేత బొడువబడినవాడై చచ్చును.

శ్లో॥ హిబుకేఽర్కేవియతికుజేక్షీణేందుయుతేఽర్కజేనసందృష్టే ।
కాష్ఠేనాభిమతస్సన్మ్రియతే జాతోనసంతేహః ॥

తా॥ చతుర్థమున రవియు దశమమున కుజుడును, ఉండి, వీరిలో నొకడు క్షీణచంద్రయుక్తుడగు శనిచే జూడబడగా బుట్టినవాడు కట్టెదెబ్బలుతిని మృతినొందును.

శ్లో॥ హిబుకాస్తకర్మసహితైః కుజభానుశనైశ్చరైర్భవతిమృత్యుః ।
ఆయుధహుతభుగ్నృపతి కోపప్రభవస్సదాపుంసామ్ ॥

తా॥ చతుర్థమమునకుజుడు, సప్తమమునరవి, దశమమునశని, ఇట్లుండగా బుట్టినవానికి, ఖడ్గాద్యాయుధములవల్లగాని, అగ్నివలనగాని, రాజకోపమువలనగాని మరణము సంభవించును.

శ్లో॥ కర్మాంబువిత్తనంసంస్థైఃకుజేందుమందైఃక్షత్రక్రిమికృతోఽంతః ।
ఖసేఽర్కేసుఖసంస్థే భౌమే యాన ప్రపాతాచ్చ ॥

తా॥ దశమమున కుజుడు, చతుర్థమున చంద్రుడు, ద్వితీయమున శని, ఇట్లుండగాఁ బుట్టినవానికి వ్రణములఁబుట్టిన పురుగులచే మరణము గలుగును. దశమమున రవియు, చతుర్థమునఁ కుజుఁడును, నుండెనేని బండ్లు మొదలగు వాహనముల మీదనుండిపడి మృతినొందును.

శ్లో॥ సప్తమభవనే భౌమే క్షీణేందుదివాకరార్కిభిర్లగ్నే ।
మరణం జాతస్య వదేద్యంత్రోత్పీడన భవమవశ్యం ॥

తా॥ సప్తమమున కుజుఁడును, లగ్నమున క్షీణచంద్రరవిశనులును, నుండు జాతకుఁడు యంత్రముల మూలకముగా మరణము నొందును.

శ్లో॥ లగ్నచ్ఛిద్రత్రికోణేషు రవ్యార్క్యారనిశాకరైః ।
మృత్యుస్స్యాచ్ఛైలపాతేన శస్త్రకుడ్యాదిపాశజః ॥

తా॥ లగ్నమున రవియు, పంచమమున కుజుఁడును, అష్టమమున శనియు, నవమమున చంద్రుఁడును, నుండు జాతకునకు పర్వతశిఖరమునుండి పడుటచేఁ గాని, శస్త్రములచేఁగాని, గోడపడుటచేగాని, బంధనమువలనగాని మరణము తటస్థించును.

ఇంతటితో నీసంకీర్ణప్రకరణము ముగిసెను.
బ్రహ్మశ్రీ॥ పద్రజకరూరు, కాశీభట్ల, సిద్ధాంతి సదాశివ
శాస్త్రులవారి శిష్యుఁడును, పాణ్యెం గ్రామము తొగ
ర్చేటి రామచంద్రార్య పుత్రుఁడును, అగు
'కావ్యభూషణ, ఆంధ్రవిద్యావాచస్పతి,'
సిద్ధాంతి, విద్వాన్ తొగర్చేటి భాస్కర
శాస్త్రిచే విరచితంబైన ఆయుర్దాయ
యోగమునందు

సంకీర్ణప్రకరణము సమాప్తము
ఇతి శివం భూయాత్
స్వస్త్యస్తు జగతాం.
శ్రీ